TV3 CHANNEL

www.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

శుక్రవారం 4- 4 - 2025 | సంపుటి : 21 | సంచిక : 197 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

సుప్రీం తీర్పు
**ప్రభుత్వానికి చెంపపెట్టు**
విద్యార్థులకు అండగా ఉంటామన్న రఘునందన్
2



పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

## తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం

ముగిసిన ఇరుపక్షాల వాదనలు

న్యూఢిల్లీ, (నినాదం): తెలంగాణలో పార్టీ మారిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై విచారణ పూర్తయ్యింది. సుప్రీం తీర్పును రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై గురువారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇదే అంశంపై బుధవారం కూడా సుదీర్ఘవిచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. స్పీకర్ తరఫున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. గురువారం స్పీకర్ కార్యదర్శి తరఫున సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ కార్యదర్శి తరఫున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవని సింఘ్వి తెలిపారు.

- 2వ పేజీలో..

గచ్చీబౌలి భూములపై

# ప్రభుత్వానికి షాక్

చెట్ల నరికివేతపై ధర్మాసనం సీరియస్



## చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటారు?

ఎలాంటి పనులు చేపట్టవద్దన్న సుప్రీం ధర్మాసనం

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరియస్ అంశంగా పరిగణించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది.

- శేరిలింగంపల్లి ప్రతినిధి, (నినాదం)

పోలీసుల వలయంలో

### విశ్వవిద్యాలయం

యూనివర్సిటీలో పోలీసుల రాజ్యం

హెచ్.సీ.యూలో పర్యటించిన హైకోర్టు రిజిస్ట్రార్

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హెచ్‌సీయూలో హైకోర్టు రిజిస్ట్రార్ గురువారం పర్యటించారు. దాదాపుగా ఐదు కిలోమీటర్లు కాలినడకన పర్యటించి మొత్తం వివరాలు సేకరించారు.



అంతకు ముందు బారీగా బారికేడ్లతో విద్యార్థులను ఈస్ట్ క్యాంపస్ వెళ్ల కుండా అడ్డుకున్న పోలీసులు రిజిస్ట్రార్ రాకతో వాటిని తొలగించారు. జేసీబీలు సైతం మాయమయ్యాయి. రిజిస్ట్రార్ ను కలిసి విద్యార్థి సంఘాల నాయకులు, ప్రొఫెసర్లు కలిసి మొత్తం ప్రభుత్వం ధ్వంసం చేసిన ప్రదేశాన్ని చూపించారు. రిజిస్టర్ సైతం ఓపికగా అన్ని విషయాలను నోట్ చేసుకున్నారు. రిజిస్ట్రార్ వెళ్లగానే పోలీసులు తిరిగి ప్రదేశాన్ని చుట్టుముట్టి ఎవరిని వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇవాళ హైకోర్టు 7వ తేదీ వరకు స్టే పొడిగించిన విషయం తెలిసిందే.



400 ఎకరాల్లో

### చెట్ల నరికివేతపై స్టే



సుప్రీం తీర్పు కనువిప్పు కావాలి
మాజీమంత్రి హరీష్ రావు

హెచ్‌సీయూ భూములపై

### మొండి వైఖరి వీడాలి



హైకోర్టు చీవాట్లు పెడుతున్నా..
**రేవంత్ బుద్ధి మారటం లేదు**
మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం

విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు-తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి

2

హెచ్‌సియూ భూములపై

### దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది



నాడు కేసీఆర్ అసెంబ్లీలో చెప్పిందేమిటి? -నేడు కేటీఆర్ మాట్లాడుతుందేమిటి ?
లక్షలాది ఎకరాల్లో చెట్లను నరికిన చరిత్ర బీఆర్ఎస్‌ది కాదా?
ఫేక్ ఫొటోలు, వీడియోలతో విద్యార్థులను రెచ్చగొట్టే చర్యలు మానుకోండి: మంత్రి శ్రీధర్ బాబు

3

## థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటన

బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, (నినాదం): ప్రధాని మోడీ బ్యాంకాక్ చేరుకున్నారు. అక్కడ ఘనస్వాగతం లభించింది. రెండు దేశాల పర్యటన కోసం గురువారం బయల్దేరి వెళ్లారు. గురువారం నుంచి థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ ఎయిర్‌పోర్టులో దిగగానే మోడీకి ఘనస్వాగతం లభించింది. థాయ్‌లాండ్ అధికారులతో పాటు భారతీయులు భారీ స్వాగతం పలికారు.

తొలుత రెండు రోజుల పాటు థాయ్‌లాండ్‌లో మోడీ పర్యటించనున్నారు. థాయ్‌లాండ్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో మోడి పాల్గొనన్నారు. పర్యటనలో భాగంగా థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో కూడా భేటీ అయి ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ఇక సాయంత్రం బిమ్‌స్టెక్ సదస్సులో మోడీ పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తోపాటు థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. ఇక ఈ సదస్సులో సాంకేతిక, ఆర్థిక సహకారంపై చర్చించనున్నారు.



కెసిఆర్‌కు
**హైకోర్టులో ఊరట**
02 రైల్‌రోకో కేసు కొట్టివేత



పీపీఎఫ్ ఖాతాదారులకు

### ప్రభుత్వం శుభవార్త

ఇక ఉచితంగా నామినీ చేర్పులు.. మార్పులు

న్యూఢిల్లీ, (నినాదం): ప్రావిడెంట్ ఫండ్ పీపీఎఫ్ ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పీపీఎఫ్ ఖాతాలో నామినీ పేరును అప్ డేట్ చేయడానికి లేదా జోడించడానికి ఇకపై ఎటువంటి ఫీజు ఉండదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పీపీఎఫ్ లో నామినీ మార్చుకునేందుకు ఇకపై ఛార్జీలుండవు అని దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ను కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. 02

ఫేక్ వీడియోలు
**ప్రచారం..**
ఆ పార్టీ నేతలపై కేసు నమోదు..

హైదరాబాద్,(నినాదం): కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదైంది. నకిలీ వీడియోలు ప్రచారం చేస్తున్నారంటూ గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో 400 ఎకరాలకు సంబంధించి వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం భూములను తీసుకోవద్దని, అక్కడున్న చెట్లను తొలగించవద్దని హెచ్‌సీయూ విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఈ నిరసనలు కాస్త పెద్దఎత్తున ఘర్షణలకు దారి తీశాయి.

2

రాజ్యసభకు చేరిన

## వక్ఫ్ సవరణ బిల్లు

సభలో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్

బిల్లు రాజ్యాంగంపై దాడి అన్న సోనియా





న్యూఢిల్లీ, (నినాదం): సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి.

2

వైకాపా కుటిల రాజకీయాలపై

## అప్రమత్తంగా ఉండాలి

పాస్టర్ ప్రవీణ్ మరణంపై దమారమే ఇందుకు నిదర్శనం

పల్లె నిద్రతో ప్రజాసమస్యలు గుర్తించండి

కేబినెట్ భేటీ తరవాత మంత్రులతో సిఎం చంద్రబాబు

అమరావతి, (నినాదం): రాజకీయ లబ్ధి కోసం బట్టకాల్చి మీద వేసే చర్యలకు వైకాపా దిగుతోందని, ఇలాంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులను సిఎం చంద్రబాబు హెచ్చరించారు. అలాగే పల్లె నిద్రతో ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. ఇకపోతే పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని వైసీపీ చూస్తోం దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయిన సీఎం.. పలు రాజకీయ అంశాలను ప్రస్తావించారు.



ప్రవీణ్ మరణానికి సంబంధించి సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందన్నారు. ప్రవీణ్ డెత్ మిస్టరీ ఛేదనలో సీసీ కెమెరాలది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. మనం అప్రమత్తంగా లేకుంటే.. బాబాయ్ గొడ్డలి, కోడికత్తి, గులకరాయి తరహాలో అన్నీ మనపైనే వేస్తారని అన్నారు.

05

చార్మినార్ నుంచి

### ఊడిపడ్డ పెచ్చులు..

పరుగులు తీసిన పర్యాటకులు

హైదరాబాద్,(నినాదం): రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో గురువారం మధ్యాహ్నం వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. వర్షం కురుస్తున్న సమయంలోనే చార్మినార్ నుంచి పెచ్చులు ఊడిపడ్డాయి. భాగ్యలక్ష్మి ఆలయం వైపు ఉన్న మినార్ నుంచి పెచ్చులు ఒక్కసారిగా కిందపడ్డాయి. దీంతో తీవ్ర భయాందోళనకు గురైన పర్యాటకులు అక్కడ్నుంచి పరుగులు పెట్టారు. గతంలో రిపేర్ చేసిన మినార్ నుంచి పెచ్చులు ఊడిపడినట్లు నిర్ధారణ అయింది. సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.



2


పలు జిల్లాకు
**ఆరెంజ్ అలర్ట్**



2

02

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ మెయిల్‌కు
**బాంబు బెదిరింపు..**
అధికారులు అలర్ట్





### నెరవేరబోతున్న దశాబ్దాల కల

అడవుల జిల్లాల్లో ఎయిర్‌పోర్టు
పౌరవిమానాశ్రయానికి వాయుసేన గ్రీన్‌సిగ్నల్
బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ నగేష్ కేంద్రానికి ప్రత్యేక కృతజ్ఞతలు

హైదరాబాద్,(నినాదం): ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రోజు రానే వచ్చింది. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న విమానాశ్రయ కల నెరవేరబోతోంది. అడవుల జిల్లా ఆదిలాబాద్‌లో త్వరలోనే విమానం ఎగరబోతోంది. ఆదిలాబాద్ పౌరవిమానాశ్రయానికి వాయుసేన గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో అటు ప్రజలు ఇటు పార్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఆరు నెలల వ్యవధిలోనే రెండు ఎయిర్‌పోర్టులకు అనుమతులు సాధించడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి దక్కిన ఫలితమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హర్షం వ్యక్తం చేయగా, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ నగేష్ కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

2లో.

## మంగళగిరిని అద్భుతంగా అభివృద్ధి చేస్తా

ఉండవల్లిలో మన ఇల్లు -మన లోకేష్ కార్యక్రమం

దంపతులకు తొలిగా శాశ్వత నివాస పట్టా అందచేత

క్రమంగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిచేస్తామని లోకేశ్ హామీ

Mana Illu - Mana Lokesh

గుంటూరు, (నినాదం): యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి మండలం ఉండవల్లిలో సీతామహాలక్ష్మికి మంత్రి నారా లోకేష్ ఇంటి పట్టా అందించారు. గురువారం మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రాజమండ్రి గోవిందు, సీతామహాలక్ష్మి దంపతులకు ఉండవల్లిలో తొలి శాశ్వత ఇంటి పట్టాను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుప్పం, హిందూపూర్ లాగా మంగళగిరిని టిడిపి కంచుకోటగా నిర్మిస్తానని అన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వంలో పేదలందరికీ ఉచితంగా ఇంటి పట్టాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న చోటే పట్టాలు ఇవ్వాలని కోరారు..

05





బిసి రిజర్వేషన్ల కోసం

### పోరాడుతాం

రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు రాహుల్ హామీ

న్యూఢిల్లీ, (నినాదం): బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో కొట్లాడుతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. గురువారం పార్లమెంట్‌లో అగ్రనేతలు సోనియా,రాహుల్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల బృందం కలిసింది. బుధవారం జంతర్ మంతర్ లో బీసీ రిజర్వేషన్ల ధర్నా వివరాలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ అగ్రనేతలకు వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వెన్నంటే ఉన్నారని అన్నారు. మేలు చేస్తే మరచిపోరని చెప్పారు. రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాల్లో జీవితాల్లో మార్పులు తెస్తాయని అన్నారు. మరింత కష్టపడి అందరికీ సంక్షేమ ఫలాలను పంచాలని సూచించారు. ఈ సందర్భంగా తనను కలిసి రాష్ట్ర నాయకులను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించారు.

# బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

**అయినా కాంగ్రెస్ అగ్రనేత మద్దతు ఉంది**
**డిల్లీ బిసి గర్జాన సభపై పిసిసి చీఫ్**



**హైదరాబాద్,(నినాదం):** తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన బీసీ రిజర్వేషన్లపై టీపీసీసీ నేత మహేష్ గౌడ్ స్పందించారు. రాహుల్‌గాంధీ బీసీ గర్జనకు హాజరవుతారని కాంగ్రెస్ ఎప్పుడు ప్రకటించ లేదని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుతో సంబంధం ఉన్న అంశాల కారణంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాదులోని సెంట్రల్ వర్సిటీ భూములపై ఇటీవల జరుగుతున్న చర్చ పై కూడా ఆయన స్పందించారు. ఐఈఖ భూములు ప్రభుత్వానికి చెందిన వేనని, ఇది కోర్టు పరిధిలో ఉన్న అంశమని ఆయన తెలిపారు. విద్యా సంస్థల అవసరాల కోసమే ఈ భూములను వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో జరిగిన భూ అక్రమాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవి నిరూపించగలమని మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురైన వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా తీసుకువచ్చామని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ అడ్డుపడుతున్నాయని మహేష్ గౌడ్ విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటు-న్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ రెండు పార్టీలే ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ భూముల నుంచే మై హోమ్‌కు వంద అడుగుల రోడ్డు అనుమతి ఎలా ఇచ్చారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే ఎలా జరిగిందో తమకు అనుమానం ఉందని, దానిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. మూడేళ్లలో మేము అధికారంలోకి వస్తామని కేటీ-ఆర్ పగటి కలలు కంటు-న్నాడు అంటూ మహేష్ గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు తిరిగి అవకాశం కల్పిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం జరగాల్సిన మంత్రివర్గ విస్తరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## కెసిఆర్‌కు హైకోర్టులో ఊరట
## రైల్‌రోకో కేసు కొట్టివేత

**హైదరాబాద్,(నినాదం):** బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. 2011లో నమోదైన రైల్‌రోకో కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో 2011 ఆగస్టు 15న సికింద్రాబాద్‌లో రైల్‌రోకో నిర్వహించారు. ఈ క్రమంలో పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా కేసీఆర్‌ను 13వ నిందితుడిగా రైల్వే పోలీసులు చేర్చారు. ఈ మేరకు ప్రజాప్రతినిధుల కోర్టులో పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో.. కేసును కొట్టివేయాలంటూ కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. రైల్‌రోకో జరిగిన సమయంలో కేసీఆర్ సంఘటన స్థలంలో లేరని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. కేసీఆర్ పిలుపుతోనే రైల్‌రోకో నిర్వహించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. కేసీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

## హెచ్‌సీయూ భూములపై మొండి వైఖరి వీడాలి



**హైదరాబాద్,(నినాదం):** హెచ్‌సీయూ భూముల వేలంపై సీఎం రేవంత్‌రెడ్డి మొండివైఖరిని వీడనాడాలని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ హైకోర్టు చీవాట్లు పెడుతున్నా రేవంత్ ప్రభుత్వం తీరుమారదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సీఎం అంటే బాస్‌కాదు ప్రజా సేవ కుడని అన్నారు. అర్ధరాత్రి బుల్డో జర్లతో హెచ్‌సీయూ యూనివ ర్సిటీలోకి ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని చెప్పారు. భూముల వివాదంలో విద్యార్థులను మంత్రులు చులకనగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఫ్యూచర్ సిటీకి 14 వేల ఎకరాలు ఉండగా హైదరాబాద్‌లో ఉన్న భూమిని ఎందుకు తీసుకుంటున్నారని నిలదీశారు. హెచ్‌సీయూలో వన్యప్రాణులు లేవని ఎలా చెబుతారని కేటీఆర్ ప్రశ్నించారు. దయచేసి కంచె గచ్చిబౌలి 400 ఎకరాలను ఎవరు కొనవద్దని అన్నారు. ఇప్పుడు కంచె గచ్చి బౌలి భూములను ఎవరు కొన్న ఇబ్బందులు పడాల్సివస్తుందని కేటీఆర్ చెప్పారు. మూడేళ్లలో వచ్చేది తమ ప్రభుత్వమేనని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాలపై ఇదే తమ కమిట్మెంట్ అని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక అతిపెద్ద ఎకో పార్క్ ఏర్పాటు చేస్తామని ప్రకటిం చారు. ఎవ రైనా ఆ భూములు కొంటే మళ్లీ వెనక్కు తీసుకుంటామని తేల్చిచెప్పారు. అద్భుతమైన పార్క్‌గా మార్చి హెచ్‌సీయూకు కానుకగా ఇస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది రియల్ ఎస్టేట్ ఆలోచన అని విమర్శించారు. హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే తాము ఉద్యమం చేస్తామని హెచ్చరిం చారు.ప్రభుత్వ భూములంటే ప్రజలవి.. సీఎం ధర్మకర్త మాత్రమేనని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిందిపోయి..ప్రభుత్వ పెద్దలు ఇష్టమొచ్చినట్లుగా చేస్తామంటే కుదరదని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ ధీరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటానికి దొడ్డి కొమురయ్య స్ఫూర్తి అని కేటీఆర్ తెలిపారు. నిరంకుశత్వానికి ఎదురొడ్డి పోరాడి అమరత్వం పొందిన కొమురయ్య తెలంగాణ సమాజంలోని పోరాటతత్వానికి నిదర్శనమని ఉద్ఘాటించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం తన ప్రాణాలను పణంగా పెట్టారని కేటీఆర్ అన్నారు.

## పీపీఎఫ్ ఖాతాదారులకు
# ప్రభుత్వం శుభవార్త

ఖాతాలలో నామినీ వివరాలను సవరించడం కోసం ఆర్థిక సంస్థలు ఛార్జీలు విధిస్తున్నాయని ఇటీవల తమ దృష్టికి వచ్చిందని ఆర్థిక మంత్రి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ పొదుపు ప్రమోషన్ జనరల్ రూల్స్, 2018లో ఏప్రిల్ 2, 2025 నాటి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అవసరమైన మార్పులు చేయబడ్డాయి, ఖాతాలకు నామినీల మార్పుపై ఛార్జీని తొలగించడం జరిగింది. గెజిట్ నోటిఫికేషన్ ద్వారా.. చిన్న పొదుపు పథకాలకు నామినేషన్ రద్దు లేదా మార్పు కోసం రూ. 50 రుసుము రద్దు చేయబడిందని నిర్మలా సీతారామన్ అన్నారు. పార్లమెంటులో ఆమోదించబడిన బ్యాంకింగ్ సవరణ బిల్లు 2025 నిబంధనల ప్రకారం, ఇప్పుడు బ్యాంకు ఖాతాదారుల డబ్బు, లాకర్ల చెల్లింపు కోసం నలుగురు వ్యక్తులను నామినీ లుగా చేర్చుకోవడానికి అనుమతిస్తుందని ఆర్థిక మంత్రి అన్నారు.

## గచ్చీబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్



ఉంటుందని తెలిపింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా.. చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన పనులపై స్టే విధించింది ఉన్నత న్యాయస్థానం. అయితే సుప్రీంకోర్టు తీర్పుపై హెచ్‌సీయూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గో బ్యాక్ పోలీస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. భారీ వర్షంలోనూ నిరసనలు తెలుపుతున్నారు. విద్యార్థుల నినాదాలతో యూనివర్సిటీ ప్రాంగణం దద్దరిల్లుతోంది.

## సుప్రీం తీర్పుప్రభుత్వానికి చెంపపెట్టు

**విద్యార్థులకు అండగా ఉంటామన్న రఘునందన్**



**హైదరాబాద్,(నినాదం):** హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని బిజెపి ఎంపి రఘునందన్ రావు అన్నారు. ఓవైపు విద్యార్థులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తు న్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టింద న్నారు. విద్యార్థులకు భాజపా అండగా ఉంటుందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ తీరుపై హెచ్‌సీయూ విద్యార్థుల పోరాట ఫలితంగానే కోర్టు తీర్పు వచ్చిందన్నారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం మేం కూడా పోరాడతాం. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నడుచుకోవాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు- కొట్టవద్దని వాల్టా చట్టం చెబుతోంది. ఒక్క చెట్టు- కొట్టడానికే అనుమతి అవసరమైతే.. వందల చెట్లు ఎలా కొట్టారు? మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని అనుకున్న ప్రభుత్వానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ వంటిదని రఘునందన్ పేర్కొన్నారు.

## జూనియర్ కాలేజీలకు
# 226 పనిదినాలు..
## అకాడమిక్ క్యాలెండర్ విడుదల

**హైదరాబాద్,(నినాదం)::** రాష్ట్రంలోని జూనియర్ కాలేజీలకు సంబంధించి 2025-26 అకాడమిక్ క్యాలెండర్ విడుదలైంది. అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం.. వచ్చే విద్యా సంవత్సరం 226 పనిదినాలు ఉండనున్నట్లు ఇంటర్ బోర్డు వెల్లడించింది. వేసవి సెలవుల తర్వాత జూన్ 2న ఇంటర్ కాలేజీలు పునఃప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 5వరకు దసరా సెలువులు, జనవరి 11, 2026 నుంచి 18వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. మార్చి మొదటి వారంలో ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తారు. 2026 మార్చి 31 చివరి పనిదినంగా నిర్ణయించారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైనదని, ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని అన్నారు. అలాగే రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమై నదని, ప్రస్తుత ఆ అంశానికి సరిపోదని సింఘ్వి కోర్టుకు తెలిపారు. దీంతో రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుని అనర్హత విధించిందని జస్టిస్ గవాయ్ తెలిపారు. మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటి అని సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతోందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఇటీవల సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది మరోసారి ప్రస్తావించారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావని, స్పీకర్ తరపున కూడా చెపుతున్నా అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచి అయినా రక్షణ ఉంటుందని వ్యాఖ్యానించారని న్యాయవాది అన్నారు. దీంతో ముఖ్యమంత్రి కనీసం స్వీయ నియంత్రణ పాటించలేరా అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, ఆ తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా అని జస్టిస్ గవాయ్ అన్నారు. దీంతో అభిషేక్ మను సింఘ్వి మాట్లాడుతూ ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతం అని ధర్మాసనం పక్కన పెట్టింది. సీఎం మాటలు కోర్టు ధిక్కారం కింద తీసుకోవాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ అన్నారు. మేము సంయమనం పాటిస్తున్నామని, మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన తర్వాత కోర్టులో కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూసారని సింఘ్వి అన్నారు. సింగిల్ జడ్జి ఇచ్చిన సూచనలను సానుకూలంగా తీసుకుని ఉంటే కేసు ఇక్కడివరకు వచ్చేది కాదని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి విచారణకు వచ్చిన తర్వాతే నోటీసులు ఇచ్చారని గవాయ్ అన్నారు. ఈ క్రమంలో మణిపూర్ వ్యవహారం, రాణా కేసుతో పాటు మరికొన్ని అంశాలను అభిషేక్ సింఘ్వి కోర్టుకు వివరిస్తూ వాదనలు ముగించారు. అభిషేక్ మను సింఘ్వి వాదనలు ముగియడంతో.. పిటీషనర్ల తరపున కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది ఆర్యామ సుందరం మరోసారి చివరి వాదనలు వినిపించారు. మహారాష్ట్ర వ్యవహారం సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ నిర్ణయంపై సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చిందన్నారు. స్పీకర్‌కు తగిన ఆదేశాలు ఇవ్వడానికి సుప్రీంకోర్టుకు అన్ని అధికారాలు ఉన్నాయన్నారు. సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ తప్పక తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని రాజ్యాంగ ధర్మాసనం తీర్పులో పేర్కొందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. జనవరిలో సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించాక స్పీకర్ నోటీసులు ఇచ్చారని, మూడు వారాలు సమయం ఇచ్చారని, ఆ మూడు వారాల సమయం కూడా పూర్తి అయిందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. నోటీసులు పంపిన సమాచారం కూడా ప్రతిపక్ష నేతకు ఇవ్వలేదని న్యాయవాది పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు మరోసారి ప్రస్తావించారు. దీనిపై న్యాయవాది ముకుల్ రోహత్గీ అభ్యంతరం చెప్పారు. ధర్మాసనం కూడా తాము ఆ విషయంలోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ సుప్రీంకోర్టులో ముగిసింది. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. అయితే 8 వారాల్లోగా తీర్పు ఇవ్వాలని సుప్రీం కోర్టును న్యాయవాది ఆర్యమ సుందరం కోరారు.

# ఫేక్ వీడియోలు ప్రచారం.. ఆ పార్టీ నేతలపై కేసు నమోదు..

నిరసన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీ ఛార్జ్ సైతం చేశారు. ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా పెద్దఎత్తున చర్చకు దారి తీసింది. మరోవైపు విద్యార్థుల నిరసనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్?గా మారాయి. అయితే యూనివర్సిటీలో విద్యార్థుల నిరసనలకు సంబంధించి నకిలీ వీడియోలు వ్యాప్తి చేస్తున్నారంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ దిలీప్, క్రిశాంక్‌పై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఉద్దేశపూర్వకంగా కొంతమంది ఎడిట్ చేసిన వీడియోలు వైరల్ చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అందిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు చర్యలు చేపట్టారు.

ఈ మేరకు దర్యాప్తు చేపట్టి గులాబీ పార్టీ నేతలపై కేసు బుక్ చేశారు. దిలీప్, క్రిశాంక్ ఇద్దరూ హెచ్‌సీయూ అధికారులను సంప్రదించకుండా వీడియోలు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వ్యాప్తి చేసినట్లు పోలీసులు విచారణలో గుర్తించారు. ప్రజల్లో అశాంతిని కలించేలా, ప్రజలను రెచ్చగొట్టేలా భూముల వివాదంపై ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్‌లో పోస్టులు పెట్టారని తెలిపారు. వీరిపై 353 1(%ఎ), 353 1(ఎ),353(2), 192, 196(1), 61 (1)(ఖ%) బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## దొంగహామీలో
# ప్రజలను మోసం చేశారు

## దొంగహామీలో ప్రజలను మోసం చేశారు
**గిరిజనులకు మంత్రి పదవి లేకుండా చేశారు**
**మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్,(నినాదం):** "దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. తులం బంగారం, 2 లక్షల రుణమాఫీ, యువతులకు స్కూటీలు ఏమయ్యాయని మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హామీలు సగం.. సగం.. ఆగం ఆగం.. అయ్యాయి.. దేవుళ్ళను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేయడం పెద్ద విషయం కాదని అన్నారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. సేవాలాల్ జయంతి కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అధికారికంగా ప్రకటించారు.. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బిఆర్ఎస్ పార్టీది.. బంజారా భవన్ ఏర్పాటు- చేశారు, తండాలను గ్రామపంచాతీలుగా ఏర్పాటు-, మంచినీటి సరఫరా ఏర్పాటు, పాలమూరు బిడ్డ, నల్లమల బిడ్డ అనే రేవంత్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు పూర్తి స్థాయిలో రుణమాఫీ ఎందుకు చేయలేదు.. రైతు బంధు వర్ష కాలంలో 8 వేల కోట్లు-, యాసంగిలో 4 వేల కోట్లను ప్రజలకు ఎగ్గొట్టిన ఘనుడు రేవంత్ రెడ్డి.. కరోనా సమయంలో కేసీఆర్ రైతు బంధు ఇచ్చిండు.. రేవంత్ రెడ్డి కుటు-ంబ ఆదాయమే ముఖ్యం.. అయితే లూటీ- లేకుంటే లాఠీ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫోర్త్ సిటీ- పేరున వేల ఎకరాల భూమిని లాక్కుంటు-న్నారు.. 16 నెలల అవుతున్న పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదు.. కేసీఆర్ కిట్టు-, రమజాన్ టోఫా, రైతు బంధు, ఫీజు రీయింబర్స్ మెంట్ లు బంద్ చేశారని మండిపడ్డారు. గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వని రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ప్రభుత్వ భూములు అమ్ముకోవడమే రేవంత్ రెడ్డి పని.. 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆశ చూపిన రేవంత్ రెడ్డి.. 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ మోసం చేశారు.. దమ్ముంటే గన్మెన్లు, పోలీసులు లేకుండా బోయిన్ గుట్ట తండాకురా...రుణమాఫీ అయిందా లేదా చెబుతారు అని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు.

## తెలంగాణలో
## పలు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్

**హైదరాబాద్,(నినాదం):**తెలంగాణలో పలు జిల్లాలో వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆయా జిల్లాల్లో వడగండ్ల వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది ఇదిలావుంటే మధ్యాహ్నం భారీ వర్షంతో తడిసి ముద్దయిన నగరంలో సాయంత్రం 5.30 గంటలకు వర్షంమళ్లీ మొదలైంది. రెండు గంటల సమయంలో అరగంట పాటు పడి విధ్వంసం సృష్టించింది. అకాల వర్షాలు జనాన్ని అతలాకుతలం చేసింది. కొద్దిసేపు ఆగిన వర్షం మళ్లీ మొదలైంది. అప్పటికే హైదరాబాద్ రహదారులన్నీ జలమయమయ్యాయి. వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అనేక చోట్ల ట్రాఫిక్ స్థంభించిపోయింది. అత్యవసరమైతేనే తప్ప బయటకు రావద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. వాతావరణ శాఖ హెచ్చరించినట్లుగానే హైదరాబాద్ లోని అనేక ప్రాంతాల్లో వర్షం కురిసింది. అరగంట నుంచి కుండ పోత వర్షం పడి.. ఖైరతాబాద్ వద్ద ఓ భారీ వృక్షం కూలింది. ఛాదర్‌ఘాట్ వద్ద ట్రాఫిక్ నరకాన్ని చూపిస్తుంది. నగర వ్యాప్తంగా లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. అనేక చోట్ల డ్రైనేజీ నీరు ఉప్పొంగి రహదారులపై పొంగి పొరలుతూ దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరించారు. మ్యాన్‌హోల్స్ మూతలను ఎవరూ తొందరపడి తెరవద్దంటూ అధికారులు ఆదేశించారు. పోలీసులు కూడా రోడ్లపైనే ఉండి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తున్నారు. రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్, మాదాపూర్, కొండాపూర్, కూకట్‌పల్లి, సరూర్ నగర్, దిల్‌సుఖ్ నగర్, ఎల్బి నగర్.,. ఇతర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు హెచ్చరిక జారీ చేశారు.

## శోభాయాత్రను
## శాంతియుతంగా జరుపుకోవాలి
**హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్**

**హైదరాబాద్,(నినాదం):** శ్రీరామనవమి సందర్భంగా 6వ తేదీన నిర్వహించే శోభాయాత్రను శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం శ్రీరామ శోభాయాత్ర కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేషన్ కమిటీకి సీపీ సీవీ ఆనంద్ కీలక సూచనలు జారీ చేశారు. తారాం భాగ్ నుంచి శ్రీరామనవమి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు శోభాయాత్ర ప్రారంభం అయ్యేలా నిర్వహకులు చూడాలని సూచించారు. శోభాయాత్రలో పెద్దపెద్ద డీజే శబ్దాలు లేకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శోభాయాత్రలో పాటలు వేరే వర్గాలను కించ పరిచేలా ఉండకూడదని సీపీ సీవీ ఆనంద్ చెప్పారు. శోభాయాత్రలో ఇబ్బంది లేకుండా రోడ్డుకు ఇరువైపులా వేదికలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జాయింట్ కంట్రోల్ రూమ్ ఐసీసీసీలో ఏర్పాటు చేసి శోభాయాత్ర తీరును పర్యవేక్షిస్తామని చెప్పారు. శోభాయాత్ర దారులు చిన్నగా ఉంటాయని.. భారీ టస్కర్ వాహనాలు వెళ్లే అవకాశం ఉండదని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. అందుకే టస్కర్ వాహనంతో ముందు ట్రయల్స్ నిర్వహించాలని సూచించారు. విగ్రహాల ఎత్తు కూడా చిన్నగా ఉండేలా చూసుకోవాలని సలహా ఇచ్చారు. డ్రోన్స్ ఎగుర వేయాలి అంటే ముందుగా తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. డీజే సౌండ్‌తో అనర్థాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. శోభాయాత్రలో డీజే సౌండ్స్ తక్కువగా ఉండేలా చూడాలని అన్నారు. 24 గంటలు కరెంట్, బ్యాక్ అప్ కోసం జనరేటర్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆర్టీసీ నుంచి డ్రైవర్లు, కండక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రసాదాల వితరణ కేంద్రాలను శోభాయాత్రకు అడ్డు లేకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతం చేయడానికి అన్ని ప్రభుత్వ విభాగాలు చర్యలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు.

## 400 ఎకరాల్లో చెట్ల నరికివేతపై స్టే
**సుప్రీం తీర్పు కనువిప్పు కావాలి**
**మాజీమంత్రి హరీష్ రావు**

**హైదరాబాద్,(నినాదం):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలకు ఇది చెంపపెట్టు లాంటిది అని తెలిపారు. నిన్న పార్టీ ఫిరాయింపుల విషయంలో మొట్టికాయలు, నేడు హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం అక్షింతలు వేసిందన్నారు. అధికారం ఉంది కదా అని ఏది పడితే అది చేస్తామంటే, చట్టం చూస్తూ ఊరుకోదు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పర్యావరణాన్ని కాపాడడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందినపుడు న్యాయస్థానం మార్గదర్శకంగా ఉండడం శుభ పరిణామం. ఇది విద్యార్థుల విజయం, పర్యావరణ ప్రేమికుల విజయం, సామాజిక వేత్తల విజయం. హెచ్‌సీయూ భూములు కాపాడుకునేందుకు ఎంతగానో పోరాటం చేసిన విద్యార్థులకు, తెలంగాణ సమాజానికి హరీశ్‌రావు అభినందనలు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టుకు పంపింది. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా కోర్టు చేర్చింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని కోర్టు ఆదేశించింది. ఇది చాలా తీవ్రమైన అంశం అని జస్టిస్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నెల 16న తదుపరి విచారణ చేపట్టనుంది.

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ మెయిల్‌కు**
## బాంబు బెదిరింపు..

నాగర్ కర్నూల్,ఏప్రిల్3(నినాదం) జిల్లా కలెక్టరేట్ కి బాంబు బెదిరింపు కలకలం రేపింది. కలెక్టర్ మెయిల్ కి బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో అధికారులు అలర్ట్ అయ్యారు. మధ్యాహ్నం 03:30 గంటలకు కలెక్టరేట్‌ని పేలుస్తామని బెదిరింపు మెయిల్ వచ్చినట్లు- అధికారులు గుర్తించారు. సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఊడిపోయిన పెచ్చులను తీసి వేసి అక్కడ క్లీన్ చేశారు. పేచ్చులూడిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు. మినార్‌కు మరోమారు మరమ్మతులు చేస్తామని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ లో ఇవాళ అకాల వర్షం బీభత్సం సృష్టించింది. మధ్యాహ్నం నుంచి ఉరుములతో, మెరుపులతో భారీగా వర్షం కురిసింది. దీంతో రోడ్లపై నీరు ఏరులై పారుతోంది. హైదరాబాద్లో భారీ వర్షం కారణంగా రోడ్లు నీట మునిగాయి. పంజాగుట్ట- ఖైరతాబాద్ ప్రధాన రహదారిపై మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. మెర్క్యూరీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలిపోయింది. అయితే ఈ ప్రమాదం నుంచి ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు.

## పిడుగుపాటుకు ఇద్దరు
# మహిళా కూలీలు మృతి..
## ఒకరి పరిస్థితి విషమం



**అమ్రబాద్, (నినాదం):** రాష్ట్రంలోని పలు జిల్లాలో పిడుగులు, మెరుపులతో అకాల వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపడి ఇద్దరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. అమ్రాబాద్ ఉమ్మడి మండలంలోని పదర కోడోనిపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం పిడుగుపడింది. కండ్లగుంట గ్రామ సమీపంలో వేరుశనగ పంట పొలాల్లో కూలి పనులు చేస్తుండగా పిడుగుపడి సుంకరి సైదమ్మ, వీరమ్మ అనే కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా సుంకరి లక్ష్మమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొని ఉన్నాయి.

# నెరవేరబోతున్న దశాబ్దాల కల

**హైదరాబాద్,(నినాదం):** ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఓకే చెప్పింది. విమానాశ్రయంతో పాటు వాయుసేన శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు లేఖలో తెలిపింది. ఈ శుభవార్తతో ఆదిలాబాద్ ప్రజానీకం మురిసిపోతోంది. పార్టీలకు అతీతంగా ఆదిలాబాద్ విమానశ్రయ ఏర్పాటు అంశంపై హర్షం వ్యక్తమవుతోంది. మామునూరు ఏర్పాటు తరహాలోనే ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ అనుమతుల ఘనత మాదంటే మాదంటున్నాయి అధికార, ప్రతిపక్షాలు. ఏది ఏమైనా దశాబ్దాల కల నెరవేరబోతుండటంతో ఇన్నాళ్లకైనా అడవుల జిల్లాకు మంచి రోజులు రాబోతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తోంది జిల్లా ప్రజానికం. ఆదిలాబాద్ విమానశ్రయ కల ఇప్పటి కాదు.. స్వాతంత్ర్యానికి ముందే ఇక్కడ విమానాలు ఎగిరిన ఘన చరిత్ర జిల్లా సొంతం. నిజాం కాలంలో యుద్ధవిమానాలకు ఊపిరిపోసిన చరిత్ర ఆదిలాబాద్‌కు ఉంది. 1930లోనే యుద్ధభూమికి వెళ్లే యుద్ధ విమానాలకు ఇంధనం నింపడానికి ఏకంగా 369 ఎకరాల భూమిలో ఏరోడ్రోమ్‌ను స్థాపించారు అప్పటి నిజాం రాజులు. 1947లో స్వాతంత్ర్యానంతరం ఈ ఏరోడ్రమ్ భారత వైమానిక దళం నియంత్రణలోకి వెళ్లాయి. 1970 చివరి వరకు పైలట్లకు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగించే హెలికాప్టర్లకు ఇంధనం నింపే కేంద్రంగా ఉపయోగించారు. 2014లో ఏరోడ్రోమ్‌ను పూర్తి స్థాయి వైమానిక దళ స్టేషన్‌గా మార్చాలని %ఞూఖీ% ప్రతిపాదించింది. అదిగో అప్పటినుండి ఇప్పటి దాకా ఆ ఏరోడ్రమ్ లో ఎప్పుడెప్పుడు విమానం ఎగురుతుందా.. మా జిల్లా తలరాత ఎప్పుడు మారుతుందా అని ఎదురు చూడటం తప్ప, కల సాకారమయ్యే ఆశ కనిపించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చింది జిల్లా ప్రజానీకం. ఎట్టకేలకు వాయి సేన గ్రీన్ సిగ్నల్ తో ఆకాశమంతా ఆశలను మోసుకొచ్చినట్టైంది. 2017లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఏరోడ్రోమ్‌ను ఆనుకుని ఉన్న కచ్కంటి, ఖానాపూర్, తంతోలి, అనుకుంట గ్రామాల పరిధిలో 1,592 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు గుర్తించడంతో విమానశ్రయ ఆశలకు ఊపిరిపోసినట్టైంది. 2018లో ఇదే హామీని ఎన్నికల్లో తెర మీదకి తెచ్చిన బీజేపీ, ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో 2019లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో విమానాశ్రయం ఏర్పాటుకు ఉన్న పరిస్థితులపై ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ అమిత్ కుమార్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నీరజ్ గుప్తాలతో కూడిన బృందం సర్వే చేసి ఓ రిపోర్ట్ ను కేంద్రానికి పంపింది. తాజాగా 2023 లోను బీజేపీ ఎన్నికల హామీలోకి చేరిన విమానశ్రయ ఏర్పాటు తాజాగా ఎయిర్ క్రాఫ్ట్ కు కేంద్రం, వాయిసేన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆదిలాబాద్ జిల్లా వాసుల కల నెరవేరే సమయం ఆసన్నమైంది. విమానాశ్రయం ఏర్పాటుకోసం ఇప్పటికే ఆదిలాబాద్ శివారులో 369 ఎకరాలు విమానాశ్రయ భూములు ఉన్నాయి. వీటితో పాటు ఎయిర్ స్ట్రిప్ నిర్మాణానికి ఆదిలాబాద్ శివారులోని ఖానాపూర్‌లో 481.16 ఎకరాల పట్టా భూములు, 50 ఎకరాల అసైన్డ్ భూములు, అనుకుంటలో 535.38 ఎకరాల పట్టా భూములు, 34.04 ఎకరాల అసైన్డ్ భూములు, తంతోలిలో 261.27 ఎకరాల పట్టా భూములు, 5.02 ఎకరాల అసైన్డ్ భూములు కేటాయించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. మొత్తంగా 1590 ఎకరాల్లో విమానశ్రయాన్ని నిర్మాణం చేయాలని అధికారులు 2019 లోనే కేంద్రానికి రిపోర్ట్ పంపించారు. విద్యుత్, నీరు, రోడ్లు, భవనాల కోసం 40 కోట్ల నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. 2019కి ముందు నుండే ఈ ప్రాంతంలో బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి అనుమతులు నిలిపేశారు. ఎయిర్‌ఫోర్స్ విభాగం అధికారులు కూడా ఇప్పటికే 12 సార్లు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో విమానాశ్రయం నెలకొల్పితే ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని.. అంతర్జాతీయ స్థాయిలో ఈ మూడు జిల్లాలకు గుర్తింపు వస్తుందని.. ఉత్తర భారతంతో తెలంగాణకు రాకపోకలు పెరిగి వ్యాపారంతో పాటు ఉన్నతాధికారులు, జాతీయ నాయకుల తాకిడి పెరుగుతుందని అంతా కోరుకుంటున్నారు. ఇటీవల ఎంపీ నగేశ్ ఇటీవల పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని కలిసి వినతి పత్రం అందించడం.. అటు రాష్ట్ర ప్రభుత్వం తరుపున సీఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని పలు మార్లు ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ కు అనుమతులు ఇవ్వాలంటూ కోరడం.. శాసన సభలో ఆదిలాబాద్ విమానశ్రయ అంశాన్ని లేవనెత్తడం జరిగాయి. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సైతం ఆదిలాబాద్ అభివృద్ధికి, విమానాశ్రయ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కలిసిరావాలని కోరడం.. అందరూ ఆశించినట్టుగానే కేంద్రం నుండి ఆదిలాబాద్ విమానాశ్రయ ఏర్పాటుపై సానుకూల ప్రకటన రావడంతో అన్నీ అనుకున్నవి అనుకున్నట్టుగా జరిగితే త్వరలోనే ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ ఆశలు నెరవేరినట్టే.

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ సభలోకి వెళ్లే ముందు సోనియాగాంధీ మీడియాతో మాట్లాడారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ఆమోదించినట్లుగా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోడీ నిర్ణయాలు కారణంగా దేశం అగాథంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే ఉంటుంది.. అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంఎంలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు- అధికార-ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు- వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు-చర్చ జరగనుంది. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లుప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVL JUDGE COURT, CITY CIVIL COURTS COMPLEX, AT SECUNDERABAD.

O.S. NO. 417 OF 2024.

Between:
Union Bank of India
Secunderabad. ...Plaintiff
And
M/s. Om Shiva Pharma Industries
And three others. ...Defendants
To:
Mrs. N. Anuradha,
W/o Late Laxmaiah alia
N. Laxminarayana, Aged 52, years,
Occ: House Wife,
R/o H.No. 3-5-506/A, Vittalvadi,
Narayanaguda, Himayathnagar,
Hyerabad - 500029.
...Defendant No.4

Whereas the above O.S. No. 417 of 2024. is posted to **23rd April 2025 (Wednesday)** for your appearance and reply if any.
You are hereby advised to appear on the said date i.e **23rd April 2025 (Wednesday)** at 10.30 AM before the said Hon'ble Court, and in the event of failure of your appearance on the said day, the matter will be dealt with and decided in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)

K. SRILATHA,
Advocate,
H.No.12-13-528/52, Flat No. 204,
Sri Sai Nivasam, Street No. 14,
Nagarjuna Nagar, Colony,
Tarnaka, HYDERABAD-500 040.
Cell 9849733396
Place: Hyderabad,
Date: 03rd April 2025

IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD.

E.P. No. 61 OF 2024
in
O.S. NO. 580 OF 2013

Between:
CANARA BANK
(erstwhile Syndicate Bank),
AOC Centre Secunderabad
BRANCH,
...Plaintiff/ Decree Holder
AND
K. Raghuram Reddy And Another
...Defendant/Judgment Debtors
To,
1) Mr. K. Raghuram Reddy,
S/o. K. Damodar Reddy
Aged about 60 years, R/o. Flat No. 405, Sterling Eleganza,
H. No. 10-2-258/259, Road No.6,
Street No. 5, West Marredpally,
Secunderabad-500 026.
2) Smt. K. Lakshmi,
W/o. K. Raghuram Reddy
Aged about 59 years, R/o. Flat No. 405, Sterling Eleganza,
H. No. 10-2-258/259, Road No.6,
Street No. 5, West Marredpally,
Secunderabad-500 026.

Whereas the above E.P. No. 61 of 2024 in O.S. No. 580 of 2013 is posted to **02-05-2025** for your appearance and reply if any.
You are hereby advised to appear on the said date i.e. 02-05-2025 at 10.30 A.M. before the said Hon'ble Court, and in the event of failure of your appearance on the said day, the matter will be dealt with and decided in your absence.

"BY ORDER OF THE HON'BLE COURT"

P.NAGA DURGA PRASAD
Advocate

# చదువుతో పాటు సంస్కారం నేర్చుకోవాలి

## ప్రతి పేదవాడు సన్నబియ్యంతోనే ఆకలి తీర్చుకోవాలి - రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**ములుగు ప్రతినిధి, (నినాదం):** విద్యార్థులు చదువుతో పాటు సంస్కారం నేర్చుకోవాలని, జిల్లాలో నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించడం జరుగుతుందని రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం తాడ్వాయి మండలం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను ఆమె సందర్శించారు. అలాగే జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా , గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్‌లతో కలిసి కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామంలో ప్రజాపంపిణీ ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యా బోధన చేస్తున్నవిద్యార్థులు తమ హాస్టల్ లను ఇల్లు లాగా చూసుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కష్టపడే ప్రతి వ్యక్తికి ఎలాంటి వ్యాధులు సోకవని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేస్తూ ధరుడ్యాం పెంపొందించుకోవాలని సూచించారు. గత కొద్ది నెలల క్రితం పలు కంపెనీల సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్యా బోధన చేయడానికి అవకాశాలను మెరుగుపరచడం జరిగిందని, రానున్న రోజులలో ఆశ్రమ పాఠశాలలో సైతం కంప్యూటర్ ద్వారా నూతన పరిజ్ఞానంతో



విద్యా బోధన చేయడం జరుగుతుందని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులకు త్వరగా ఇంగ్లీష్ రావడానికి కంప్యూటర్లు ఎంతగానో దోహదపడుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సైతం సులభతరంగా ఇంగ్లీష్ నేర్చుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ములుగు మండలం జగ్గన్నపేట, తాడ్వాయి మండలంలోని ఆశ్రమ కళాశాలలకు అధికారికంగా అనుమతి వచ్చిందని, చిన్నతనం నుండే కంప్యూటర్ ధ్యానం నేర్చుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ఎంత జ్ఞానం ఉన్న ఇంగ్లీష్, కంప్యూటర్ జ్ఞానం లేని పక్షంలో అంత వృధా అవుతుందని, రానున్న రోజులలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్‌లను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండాలని, పదిమందికి సహాయం చేసేలా, మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు, ఇతరులు గౌరవించే విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలకు చేరుకున్న మంత్రికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం 15 కంప్యూటర్లు కలిగి ఉన్న ల్యాబ్ ను ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. అనంతరం కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామంలో సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుహాసిని, డిఎండిసిఎస్ఓ రాంపతి, ఎంపీడీవో అనిత, తాహసిల్దార్ ఎం.వేణుగోపాల్ , మండల్ స్పెషల్ అధికారి వెంకటనారాయణ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా
HYDERABAD - RAM NAGAR
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
**02.07.2025** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Ground Floor, H No:-1-9-20,
RAM Nagar, Nearby SBI Bank,
Hyderabad District,
Telangana State, Pin – 500020.
Phone No - 04027606020, 09188903635, 09567974169.
Email id - mgram1478@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

केनरा बैंक కెనరా బ్యాంక్
భారత ప్రభుత్వ రంగ సంస్థ
सिंडिकेट Syndicate

మేడ్చల్ బ్రాంచ్, 13-92, ఎసిఎస్ ఎస్టేట్స్, మేడ్చల్ పోలీస్ స్టేషన్ ప్రక్కన, ఎన్.హెచ్-44, మెయిన్ రోడ్, మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా, తెలంగాణ- 501401, మొబైల్ నెం. 8332968388, ఇ-మెయిల్: cb4175@canarabank.com

**వాహనము ఆఫ్‌లైన్ వేలం అమ్మకపు ప్రకటన**
**కెనరా బ్యాంక్, మేడ్చల్ బ్రాంచ్, తెలంగాణ-501401 వారిచే వేలం వేయబడుతున్న దిగువ తెలిపిన వాహనము కొనుగోలు కొరకు ప్రజల నుండి ఆఫర్లు కోరబడుతున్నవి.**

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు)కు మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు/తనఖా పెట్టిన దిగువ తెలిపిన చరాస్తి/లను మేడ్చల్ బ్రాంచ్ వారి అధీకృత అధికారిచే నిర్మాణాత్మకముగా/భౌతికముగా స్వాధీనము చేసుకొని శ్రీమతి అంగోత్ పద్మజ నుండి కెనరా బ్యాంక్ యొక్క మేడ్చల్ బ్రాంచ్ వారికి రావలసిన బకాయి మొత్తం **రూ.10,42,064.70 (28.03.2025** నాటికి ఒప్పంద బకాయిలు)లను వసూలు చేసుకొనుటకు **23.04.2025**న "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే" "అక్కడ ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడును.

| క్ర.సం. | వివరాలు | Qty | రిజర్వు ధర (రూ.లలో) | బయానా మొత్తం |
|---|---|---|---|---|
| 1 | Vehicle – MARUTI VITARA BREZZA VXI 1.5L 5MT BSIV<br>Chasis No: :MA3NYFJ1SMK839510<br>Engine Number: : K15BN4188575<br>Registration No:TS08 UJ2030 | 1 | రూ.4,50,000/- | రూ.45,000/- |

1. పైన తెలిపిన ధరావత్తును **22.04.2025**న సా. **04.00** గం.లకు లేదా ఆలోగా డిపాజిట్ చేయవలెను. ధరావత్తు మొత్తమును ఖాతా నం. 209272434, IFSC కోడ్: CNRB0004175, కెనరా బ్యాంక్, మేడ్చల్ బ్రాంచ్ వారికి చెల్లించవలెను. 2. వాహనం యొక్క ఆఫ్‌లైన్ వేలం **23.04.2025**న ఉ. **11.30** గం.ల నుండి మ. **12.30** గం.ల మధ్య మేడ్చల్ బ్రాంచ్, 501401, కెనరా బ్యాంక్ వద్ద నిర్వహించబడును. 3. ఆసక్తి గల బిడ్డర్లు బిడ్డు దాఖలుకు ముందు వాహనాల గురించి తనిఖీ చేసుకొని తమంతట తాము సంతృప్తి చెందవలసిందిగా వారి బాధ్యత. 4. కాగోరు బిడ్డరు బిడ్డు దరఖాస్తుతో పాటు కెవైసి డాక్యుమెంట్లను దాఖలు చేయవలెను. 5. వేలం పైన తెలిపిన విధంగా రిజర్వు ధర వద్ద ప్రారంభమగును. బిడ్డర్లు వారి ఆఫర్లను **రూ.5,000/-** గుణాంకాలలో మెరుగుపరుచుకోవచ్చును. ఆఫ్‌లైన్ వేలం ఆఖరున అత్యధిక బిడ్డు (రిజర్వు ధర కంటే ఎక్కువగా) దాఖలు చేసిన బిడ్డరు గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడతారు. అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే నిర్ధారణకు లోబడి, గెలుపొందిన బిడ్డరు పేరున ఖరారు చేయబడుతుంది. 6. విజేత బిడ్డరు ఆఫ్‌లైన్ వేలం తేదీ నుండి 2 రోజులలోగా మిగిలిన మొత్తాన్ని చెల్లించవలెను, లేనిచో ధరావత్తు మొత్తం జప్తు చేసుకోబడుతుంది మరియు ఎటువంటి పరిస్థితులలోను వాపసు రాదు. 7. ఎటువంటి కారణము తెలియజేయకుండా ఆఫ్‌లైన్ వేలం యొక్క నియమనిబంధనలను వాయిదా వేయు/రద్దు చేయు లేదా మార్చు హక్కు అధీకృత అధికారికి కలదు. 8. తదుపరి వివరాల కొరకు అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, మేడ్చల్ బ్రాంచ్, శ్రీ వరుణ వివిస్, నం. 8332968388పై సంప్రదించగలరు.

తేది: 03.04.2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# రేషన్ కార్డులో నో యాడింగ్

- పిల్లల పేర్లు యాడ్ కాకపోవడంతో ఇబ్బందులు...
- గత ఐదేళ్ల క్రితం దరఖాస్తు చేసుకున్నవి డీఎస్ఓలో పెండింగ్
- పెండింగ్ ఉండడంతో ప్రస్తుతం దరఖాస్తుకు లేని అవకాశం
- ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో తల్లిదండ్రులకు ఇదే సమస్య
- జిల్లా అధికారులు సైతం సమాధానంచెప్పలేని పరిస్థితి
- రేషన్‌కు దూరమవుతున్న పిల్లలు... భవిష్యత్తులో చదువుకు కూడా ఇబ్బందే




**కోదాడ,(నినాదం):**
తెలంగాణ మొత్తం కొత్త రేషన్ కార్డుల సందడే నడుస్తోంది. నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు భారీగా వచ్చాయి. కొత్తగా పెళ్లయిన వారు అనేకమంది తమ తల్లిదండ్రుల రేషన్ కార్డులో ఉన్నటువంటి పేరుని తొలగించుకుని నూతన కార్డుల కోసం దరఖాస్తు చేశారు. కానీ నేటికీ నూతన రేషన్ కార్డును మంజూరు కాలేదు. దీంతో అనేకమంది రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అన్ని రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నడంతో నూతన రేషన్ కార్డుల కోసం అనేకమంది ఎదురుచూస్తున్నారు. తమకు కొత్తగా కార్డులు వస్తే తమకు కూడా సన్నబియ్యం వస్తాయి కదా అనే ఆతృతగా ఎదురుచూస్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం నూతన రేషన్ కార్డులను ఇంకా మంజూరు చేయలేదు. ఐదేళ్ల క్రితం తమ పిల్లల పేర్లను రేషన్ కార్డులో యాడింగ్ కోసం జిల్లా వ్యాప్తంగా చాలామంది దరఖాస్తు చేసుకున్నారు. అప్పటినుంచి ఆ దరఖాస్తులు పెండింగ్లోనే ఉన్నాయి. మళ్లీ దరఖాస్తు చేసుకునేందుకు మీ సేవ కేంద్రం వద్దకు వెళ్తే ఆల్రెడీ అప్లై చేశారు కాబట్టి మీ దరఖాస్తు పెండింగ్ లో ఉన్నది అనే ఆన్లైన్లో చూపిస్తుంది. దీంతో మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం లేదు గతంలో దరఖాస్తు చేసుకున్నది అప్రూవల్ చేయటము లేదు.

**గతంలో పిల్లల పేర్లు యాడ్ చేసిన వారి పరిస్థితి...**
ఐదేళ్ల క్రితం టీఆర్ఎస్ ప్రభుత్వంలో చాలామంది తమ పిల్లలను రేషన్ కార్డులో చేర్చేందుకు మీసేవ కేంద్రాల ద్వారా యాడింగ్ దరఖాస్తు చేసుకున్నారు. అయినప్పటికీ అప్పుడు యాడింగ్ అవ్వలేదు. పరిశీలన చేయాలి పరిశీలన చేసిన తర్వాత యాడింగ్ అవుతుందని అధికారులు చెబుతూ వచ్చారు.. దీంతో వారు కూడా వేచి చూశారు. ఇప్పటికీ కూడా వేచి చూస్తూనే ఉన్నారు. అధికారులను అడిగితే సమాధానం చెప్పడం లేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో మరల దరఖాస్తు చేసుకోవాలని చెప్పడంతో మీసేవ కేంద్రాలకు వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకుంటుంటే ఆల్రెడీ గతంలో అప్లై చేశారు కదా ఇప్పుడు అప్లై చేసుకోవాల్సిన పరిస్థితి లేదని మీసేవ నిర్వాహకులు చెబుతున్నారు. కుమారుడు పేరుగాని కూతురు పేరు యాడ్ చేద్దామని సదరు రేషన్ కార్డు నెంబర్ కొట్టగానే జిల్లా కేంద్రంలో పెండింగ్లో ఉంది అక్కడ అప్రూవల్ కానీ రిజెక్టెడ్ కానీ చేయాలని చెబుతున్నారు. ఇలా జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో అప్లై చేసుకున్న వారు ఉన్నారు. మొన్నటికీ మొన్న ప్రజాపాలనలో యాడింగ్ కోసం నూతనంగా దరఖాస్తు చేసుకున్న వారి పిల్లల పేర్లు మాత్రం వెంటనే ఆడ్ అయ్యాయి. కానీ టిఆర్ఎస్ ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న వారి మాత్రం ప్రస్తుతం కూడా పెండింగ్ అనే చూపిస్తుంది. దీనికి జిల్లా అధికారులు కూడా సమాధానం చెప్పలేని పరిస్థితి. మరి ఎవరిని అడగాలి ఎక్కడ దరఖాస్తు చేయాలో అర్థం కాక అనేకమంది తలలు పట్టుకుంటున్నారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కొలిచలం ప్రసన్న తన పెద్ద బాబు మణి చరణ్ కు 5 సంవత్సరాల వయసులో రేషన్ కార్డులో యాడింగ్ కొరకు దరఖాస్తు చేసుకుంది. కానీ అప్పుడు అది జిల్లా అధికారులు అప్రూవల్ చేయలేదు. పరిశీలనలో పెట్టారు. అప్పటినుంచి అలాగే పెండింగ్ వస్తుండడంతో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా అప్లై చేసుకుందామని మీ సేవ కేంద్రాన్ని సంప్రదించగా గతంలో మీరు అప్లై చేసి ఉన్నారు కాబట్టి అది రిజెక్టెడ్ కానీ అప్రూవల్ కానీ చేస్తేనే తీసుకుంటుందని మీసేవ వాళ్ళు చెప్పడంతో ఆమె ఏమీ చేయలేదు పరిస్థితి. ప్రస్తుతం బాబుకి 10 సంవత్సరాలు పూర్తయి 11 వ సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నారు. అయినప్పటికీ రేషన్ కార్డులో పేరు మాత్రం యాడింగ్ కాలేదు. రేపు భవిష్యత్తులో చదువుకు ఇబ్బంది అవుతుందేమోనని అంతేకాకుండా అర్హత ఉన్న బాబు పేరు మీద రేషన్ కూడా తీసుకోలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఒక ఖానాపురం గ్రామంలోనే కాదు జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో ఇదే పరిస్థితి ... ప్రభుత్వం ఏమో రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోమని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం దానికి విరుద్ధంగా కనిపిస్తుంది. మండల అధికారులు కూడా పూర్తి సమాచారం అందించలేని పరిస్థితుల్లో ఉన్నారు..

**జిల్లా వ్యాప్తంగా 14 వేల మంది దరఖాస్తులు...**
సూర్యాపేట 2017 తర్వాత నూతన కార్డుల కోసం 14వేల మంది వరకు పేదలు దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను తహసీల్దార్లు విచారించి అర్హుల జాబితాను సిద్ధంచేశారు. వీరికి నేటికీ కొత్త కార్డులు మంజూరు కాలేదు. కాగా, ఎనిమిది నెలల క్రితం 2017లోపు దరఖాస్తు చేసుకున్న సుమారు 20వేల మందికి మాత్రం నూతన కార్డులు పంపిణీ చేశారు. ఐదేళ్ల క్రితం అప్లై చేసుకుని వారి పరిస్థితి పెండింగ్ అని చూపిస్తుంటే... గత రెండు నెలల క్రితం ప్రజా పాలనలో నూతనంగా రేషన్ కార్డు తో పాటు, తమ పిల్లల పేర్లను యాడింగ్ కోసం దరఖాస్తు చాలామంది చేశారు. గతంలో ఉన్న వాటిని పెండింగ్లో ఉంచిన అధికారులు ప్రస్తుతం నూతనంగా అప్లై చేసుకున్న వారివి వెరిఫై చేశారు. కానీ సాంకేతిక కారణాలతో చాలామంది మహిళలు వాళ్ళ పిల్లల్ల పేర్లు ,మహిళ అమ్మ వాళ్ళ రేషన్ కార్డులో యాడ్ అవుతున్నాయి. కోదాడ పట్టణానికి చెందిన ఓ వ్యక్తి గురువారం ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి నూతనంగా దరఖాస్తు చేశాను కదా అప్డేట్ చూడండి అని కోరిన సందర్భంలో. తన భార్య పిల్లల పేర్లు తన అత్తగారింటి కార్డులో యాడ్ అయ్యాయి. దీంతో ఒక్కసారిగా షాక్ అవ్వాల్సిన పరిస్థితి. ఇలా ఒకచోట కాదు గరిడేపల్లి మండలం తో పాటు జిల్లా వ్యాప్తంగా అనేక మండలాలలో ఇదే పరిస్థితి సాంకేతిక కారణంతో తప్పులు బయటపడుతున్నాయి. ఇలా అధికారులు చేస్తున్న తప్పిదాల వల్ల పేదవాడికి రేషన్ కార్డు అందరి ద్రాక్షగానే మిగులుతుంది.

### దరఖాస్తు చేసి ఐదేళ్ల అవుతుంది

**– కొలిచలం ప్రసన్న, ఖానాపురం గ్రామం. అనంతగిరి మండలం, సూర్యాపేట జిల్లా.**



ఐదేళ్ల క్రితం గత ప్రభుత్వంలో రేషన్ కార్డులో పెద్దబాబు పేరు యాడింగ్ కొరకు దరఖాస్తు చేశాను. అప్పటినుంచి నేటి వరకు రేషన్ కార్డులో బాబు పేరు యాడ్ కాలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలనలో కూడా దరఖాస్తు చేసిన పరిశీల నకు రాలేదు. మీసేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకుం దామని వెళ్లి మా యొక్క రేషన్ కార్డు నెంబర్ కొడితే ఆల్రెడీ అప్లై చేశారు కాబట్టి జిల్లా డిఎస్ఓ లాగిన్ లో అప్రూవల్ కానీ రిజెక్టెడ్ కావాలి అంటున్నారు.

## హెచ్‌సియూ భూములపై బీఆర్ఎస్ వ్యవహారం

# దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది

- నాడు కేసీఆర్ అసెంబ్లీలో చెప్పిందేమిటి?
- నేడు కేటీఆర్ మాట్లాడుతుందేమిటి ?
- పారిశ్రామిక ప్రగతికి సహకరించండి
- సీఎం గారిని వ్యక్తిగతంగా దూషించడం సరికాదు
- ఐ.టి., పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :**
అధికారంలోకి వస్తే హెచ్‌సియూ భూములను కాపాడతామంటూ బీఆర్ఎస్ పార్టీ నాయ కులు చేస్తున్న ప్రకటనలు హాస్యాస్పదమని ఐ.టి., పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ డి.శ్రీధర్ బాబు అన్నారు. ఈ ప్రభుత్వం హెచ్‌సియూ భూముల జోలికి వెళ్లడం లేదని, హెచ్‌సియూకు చెందిన అంగుళం భూమిని కూడా ఈ ప్రభుత్వం తీసుకోవడం లేదని గురువారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలలో స్పష్టం చేశారు. హెచ్‌సియూ సంబంధం లేని భూముల విషయంలో విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. విద్యార్ధులను పావులుగా వాడుకుంటున్నారు. ఫేక్ ఫోటోలు, వీడియోలతో సోషల్ మీడియా ద్వారా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ విద్యార్ధులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రెచ్చగొట్టే చర్యలను మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు హితవు పలికారు. పారిశ్రామిక అభివృద్ధి చేసి, ఉపాధి అవకాశాలను పెంచాలన్న తపనతో, లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తుండగా ఆయనపై కేటిఆర్ గారు వ్యక్తిగతం దూషణలకు దిగడం సరైన చర్య కాదు. ముఖ్యమంత్రి గారి వ్యాఖ్యలను వెనకకు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఫేక్ ప్రచారాలతో పారిశ్రామిక అభివృద్దిని అడ్డుకోవడం ద్వారా రాష్ట్ర యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రాకుండా చేసే కుటిల కుట్రలను మానుకోవాలన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలకు, హెచ్ సి యూకు ఎలాంటి సంబంధం లేదు. ఆ 400 ఎకరాల భూమి పై సర్వహక్కులూ ఈ ప్రభుత్వానివే. ఈమేరకు హైకోర్టు, సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేశాయి. కంచె గచ్చిబౌలి భూములను ఆనాటి టీడీపీ ప్రభుత్వం ఒక ప్రైవేటు కంపెనీకి ధారదత్తం చేస్తే దానిని రద్దు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఎందుకు పట్టించుకోలేదు. మూడు సంవత్సరాల తర్వాత అధికారంలోకి వస్తామని మేక పోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రాజెక్టుల పేరుతో అటవీ భూములను సర్వ నాశనం చేసిన బీఆర్ఎస్ ప్రబుద్ధులు ఈ రోజు పర్యావరణ పరిరక్షణ గురించి మాట్లాడుతున్నారు.

# దొడ్డి కొమురయ్య సేవలు చిరస్మరణీయం

## చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య



**చేవెళ్ల ఏప్రిల్ 03( నినాదం న్యూస్):**
తెలంగాణ సాయుధ రైతాంగఉద్యమంలో దొడ్డి కొము రయ్య విరోచిత పోరాటం చేశారని ఆయన సేవలు చిరస్మరణీయమని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. గురువారం దొడ్డి కొమురయ్య జయంతిని పిరష్కరించుకొని చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొము రయ్య జయంతి కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి కొమురయ్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమంలో దొడ్డి కొమురయ్య కీలకపాత్ర పోషించారని ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పి ఏ సిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మార్పల్లి కృష్ణ రెడ్డి,ఆగిరెడ్డి,జనార్దన్ రెడ్డి పిఏసి ఎస్ చెర్మెన్ గొనె ప్రతాప్ రెడ్డి మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి వ్యవసాయ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ పెద్దోళ్ల ప్రభాకర్ కసిరె వెంకటేష్ దండు సత్యం మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ మల్లేష్ యాదవ్ మహేందర్ కుమార్ ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో నందనవనం పార్కు

- అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు పార్కులోకి ప్రవేశం
- ఆట వస్తువులను కట్ చేసి బీభత్సం సృష్టించిన అగంతకులు
- ప్రభుత్వంపై మండిపడుతున్న జవహర్ నగర్ ప్రజలు



**జవహర్ నగర్ ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):**
కబ్జా కోరల్లో నందనవనం పార్కు ఖతమైపోతుందని కబ్జాదారులపై చర్యలు తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తాత్సారం చేయడం విడ్డూరంగా ఉంది అని జవహర్ నగర్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ లోని నందనవనం పార్కులో బుధవారం



అర్ధరాత్రి పార్కులోకి గుర్తు తెలియని దుండగులు చొరబడ్డారు. పిల్లలు ఆడుకునే వస్తువులను మిషన్లతో కత్తిరించి గోడలకు సున్నం వేసి యదేచ్చగా కబ్జా చేద్దామని అగంతకులు పన్నాగం పన్నారని ప్రజలు మండిపడ్డారు. నందనవనం పార్కు బిఆర్ఎస్ ప్రభుత్వం కాపాడి సుందర సుందరంగా తీర్చిదిద్దితే కాంగ్రెస్ ప్రభుత్వం కబ్జాదారులకు వత్తాసు పలుకుతుండడం ఏమిటని మండిపడుతున్నారు. పార్కు స్థలాలు చెరువుల కబ్జాలు బఫర్ జోన్లు వంటి భూములను కాపాడడానికి ప్రత్యేకంగా కేటాయించిన హైడ్రాకు జవహర్ నగర్ లోని నందనవనం పార్కు కబ్జాకు గురవుతుంటే కనిపిస్తలేదా అంటూ ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పార్కు స్థలాన్ని కాపాడి ప్రజలకు అందించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. కబ్జాదారుల పై కమిషనర్, పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకొని కబ్జాకు లోను కాకుండా కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్లను ఆవిష్కరించిన డిప్యూటీ మేయర్



**హైదరాబాద్, (నినాదం న్యూస్):**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరగనున్న తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ సమావేశానికి ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారులు ఏకమై ఏప్రిల్ 21 న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని సీతాఫల్మండి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ లో నిర్వహించబడుతుంది, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారులు గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి హాజరుకావాలని వినతిపత్రం ఇస్తూ అలాగే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్లను డిప్యూటీ మేయర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అలాగే తెలంగాణ ఉద్యమకారుల హామీలు 250 గజాల ఇంటి స్థలం, 25000 పింఛన్లను అమలు చేయాలని, అలాగే కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డు కలగజేయాలని విన్నవించుకున్నారు, ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ గారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం తప్పనిసరిగా గుర్తిస్తుందని అలాగే వారి విషయాలను తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుండు దయానంద్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు, పి సురేందర్ రెడ్డి జనరల్ సెక్రటరీ, చీమ శ్రీనివాస్ చైర్మన్, ఏ శివకుమార్ నేత కన్వీనర్, డాక్టర్ సి శ్రీనివాస్ చైర్మన్, ఆర్కే భూపాల్, హైదరాబాద్ వైస్ చైర్మన్, కొండ స్వామి జర్నలిస్ట్, జగన్ యాదవ్ గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్, జానకి రెడ్డి వైస్ ప్రెసిడెంట్, జంపాల లక్ష్మణ్ ముదిరాజ్ గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్, తోట భాస్కరరావు కో కన్వీనర్, మామ జాంగిర్ జనరల్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి అమృతం- విటమిన్ సి

**జాతీయ విటమిన్ సి దినోత్సవం)**

జాతీయ విటమిన్ సి దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 4న జరుపు కుంటారు. ఈ రోజు, విటమిన్ సి మన శరీరానికి, ఆరోగ్యానికి మంచిదని తెలియజేసే రోజు. విటమిన్ సి అనేది శరీరం సహజ రక్షణను బలోపేతం చేసే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఈ యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచే అణువులు .విటమిన్ సి ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తంలోని యాంటీఆక్సిడెంట్ స్థాయిలు 30% వరకు పెరుగుతా యని అధ్యయనాలు చెబుతున్నాయి.విటమిన్ సి లోపం వలన జుట్టు పొడిబారడం, చీలిపోవడం, చిగుళ్ల వాపు, చిగుళ్లలో రక్తస్రావం,గరుకుగా, పొడిగా, పొలుసులుగా ఉండే చర్మం, గాయం మానే రేటు తగ్గడం, సులభంగా గాయాలు కావడం,ముక్కు నుండి రక్తం కారడం, ఇన్ఫెక్షన్లను నివారించే సామర్థ్యం తగ్గడం వంటివి ఉంటాయి.

విటమిన్ సి లోపం యొక్క తీవ్రమైన రూపాన్ని స్కర్వీ అంటారు.ఆరోగ్యంగా పనిచేసే శరీరానికి విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకో వడం చాలా అవసరమని పరిశోధనలు సూచిస్తు న్నాయి. పురుషులకు రోజుకు 90 మిల్లీగ్రా ములు, మహిళలకు 75 మిల్లీగ్రాములు విటమిన్ సి అవసరం అవుతుంది.

ఉసిరికాయలో అత్యధికంగా విటమిన్ సి ఎక్కువగా ఉం టుంది. అందుకే విటమిన్ సి లభించే ఆహార పదార్థాల్లో మన భారతీయ ఉసిరికాయ మొదట స్థానంలో ఉంది. రోజుకి ఒకటి లేదా రెండు ఉసిరికాయలు తింటే మనకు ఒక రోజుకు సరిపడా విటమిన్ సి పుష్కలంగా సరిపోతుంది. విటమిన్ సి ఎక్కువగా నారింజ, పచ్చి మిరపకా



యలు, పుచ్చకాయ, బొప్పాయి, ద్రాక్షపండు, సీతాఫలం, స్ట్రాబెర్రీలు, కివి, మామిడి, బ్రోకలీ, టమోటాలు, బ్రస్సెల్స్ మొలకలు, కాలీఫ్లవర్, క్యాబేజీ, సిట్రస్ రసాలు,పచ్చి మరియు ఉడికిం చిన ఆకుకూరలు, ఎరుపు మరియు ఆకుపచ్చ మిరియాలు, తాజా టమోటాలు, బంగాళాదుం పలు, పైనాపిల్ వంటి పండ్లు కూరగాయలలో లభిస్తాయి. విటమిన్ సి కాంతి, గాలి వేడికి సున్నితంగా ఉంటుంది. కాబట్టి పండ్లు కూరగాయలను పచ్చిగా లేదా తేలికగా ఉడికించి తింటే అత్యధిక విటమిన్ సి లభిస్తుంది.

విటమిన్ సి ఎక్కువగా తీసుకోవడం వలన జీర్ణవ్యవస్థపై ప్రభావం పడుతుంది. వికారం సమస్య మొదలవుతుంది. విటమిన్ సి మోతాదుకు మించి తీసుకోవడం వలన శరీరంలో ఐరన్ పేరుకుపోయే ప్రమాదం ఉంది. దీనివలన హిమోక్రోమాటీస్ వస్తుంది. విటమిన్ సి ఎక్కువగా తీసుకోవడం వలన కిడ్నీలో రాళ్లు వచ్చే అవకాశం కూడా ఉంది.



**పిన్నింటి బాలాజీ రావు**
**హనుమకొండ**
**9866776286**

# వెట్టి చాకిరిలో ప్రైవేట్ టీచర్లు

## సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

**హైదరాబాద్:** ప్రైవేట్ రంగంలో విద్యారంగ పటిష్టతకు పాటుపడుతూ సామాజిక సేవ చేస్తున్న ప్రైవేట్ టీచర్లను కార్మికులుగా గుర్తించి వారికి పెన్షన్,పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని, వారిని కార్మికులగా గుర్తించాలని ప్రైవేట్ పాఠశాలల టీచర్లు కోరుతున్నారు. ఇప్పటు ప్రైవేట్ టీచర్లు అనేక వృత్తిగతమైన ఇబ్బందులు ఎదుర్కొటున్నారు. ఈ క్రమంలో మళ్లీ విద్యావ్యాపారం మొదల య్యింది. పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే పెద్ద బాధ్యతను మోస్తున్న ప్రైవేట్ టీచర్లు అంతకుమించిన సమస్యలనూ భరిస్తున్నారు. పనిగంటలు పెంచి, ఇతర పనులను కూడా విధుల్లో చేర్చి ప్రైవేట్ టీచర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా వేసవిసెలవుల్లోనూ విధులు నిర్వహించాలని యాజమాన్యాలు హుకూం జారీ చేస్తున్న తీరు తమను వెట్టి కార్మికులుగా చేస్తోందని అన్నారు. టీచర్లనే సేల్స్ మ్యాన్‌లను చేస్తూ ఇంటింటికి తిరిగి విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఒత్తిడి చేస్తున్నారు. ప్రైవేట్ టీచర్లకు నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన సెలవుల్లోనూ వివక్ష చూపుతున్నాయి వేసవి సెలవులను సైతం యాజమాన్యాలు సరిగా ఇవ్వకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. వేసవి సెలవుల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెంచే పనిని కూడా టీచర్లకే అప్పజెప్పడం దారుణం అన్నారు. వేసవిలో జీతాలుకూడా ఇవ్వడం లేదన్నారు. ధైర్యంచేసి ఏ టీచరైనా ప్రశ్నిస్తే ప్రైవేట్ అంటే ఇలానే ఉంటుందని, ఉంటే ఉండండి లేకుంటే వెళ్లిపోండని హుకూం జారీ చేస్తున్నాయని అంటున్నారు. ప్రైవేట్ టీచర్లు తెలంగాణ రాష్ట్రంలో 3 లక్షల మందికి పైగా ఉన్నారని దాదాపు తెలంగాణలోని 90 శాతం మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత వీరిపై ఉందన్నారు. ఉద్యోగం ఉండాలంటే ఇవన్నీ చేయాలని యాజమాన్యాలు ఆదేశాలు జారీ చేస్తున్నాయి. దీంతో తప్పని పరిస్థితిలో ప్రైవేట్ టీచర్లు అన్ని పనులు చేయాల్సి వస్తుందన్నారు. ప్రైవేట్ టీచర్ల ఉద్యోగ భద్రత గాలిలో దీపం లాంటిదని, ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఊడిగం చేస్తున్న ఉద్యోగభద్రత లేదన్నారు. దీంతో అభద్రతా భావంతో ప్రైవేట్ టీచర్ కొట్టుమిట్టాడుతున్నాడు. అసలే అర కొర జీతాలు ఇస్తూ, మరోవైపు అన్ని పనులు నెత్తిన వేస్తూ ఎదురు చెప్పితే ఉద్యోగాలు ఉండవని యాజమాన్యాలు బ్లాక్‌మేల్ చేస్తున్నాయని పలువురు ప్రైవేట్ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠాలు చెబుతూ, ఇతర రాత పను లు చేస్తూ క్లర్క్‌గా, విద్యార్థుల సంఖ్యను పెం చేందుకు క్యాన్వాసింగ్ కూడా చేస్తూ ప్రచా రకర్తలుగా పనులు నిర్వహిస్తున్నారు. దీంతో పనుల ఒత్తిడిలో అసలు పని బోధన చేయ లేక పోతున్నామని ప్రైవేట్ టీచర్లు వాపోతు న్నారు. వేలరూపాయలను విద్యార్థుల తల్లిదం డ్రుల నుంచి వివిధ ఫీజుల పేరుతో యాజ



మాన్యాలు వసూళ్లు చేస్తూ ఖజానా నింపు కుంటు న్నాయి. పాఠశాల ఆస్తులను పెంచు కుంటున్నాయి. కాని అటు విద్యార్థులకు, ఇటు ఉపాధ్యాయులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. తమ సమస్యలను గతంలో అనేకసందర్భాల్లో అధికారులకు, మంత్రులకు వివరించినా పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా మహిళా టీచర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల సాధారణ సమయాలతో పాటు ప్రత్యేక తరగతుల పేరుతో గంటల కొద్దీ క్లాసులు ఏర్పాటు చేయడంతో మహిళా ఉపాధ్యా యులు శారీరక సమస్యలకు గురవుతున్నారు. పి.ఎఫ్, వైద్య, ఇతర సదుపాయాల నిమిత్తం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తమ సమస్యలపై ఆయన సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చిన అమలు కావడం లేదని అన్నారు.

## వేసవి ఎండల్లో అగ్నిప్రమాదాలు

### అడవుల్లో మంటల నివారణకు చర్యలు



**హైదరాబాద్:** వేసవి ఎండలు తీవ్రం అవుతున్నందున అగ్నిప్రమా దాలు జరక్కుండా గ్రామాల్లో జాగ్రత్తలు పాటించాలని అధికారులు క్షేత్రస్థాయిలో అధికారులను ఆదేశించారు. అలాగే అడవుల్లో మంటలు చెలరేగకుండా అటవీ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అన్నారు. రైతులు వరి పొలాల్లో చెత్తను కాలబెట్టే సమయంలో సమీప అటవీ సంపదకు నష్టం కలగకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. వేసవి కాలంలో అటవీ సంపద అగ్నికి ఆహుతి అవుతుందని, దానిని కాపాడేందుకు స్థానిక వీఆర్వోలు చర్యలు తీసుకోవాలని గ్రామ సంరక్షణ కమిటీలు, వీఆర్వోలు గ్రామంలోని వారందరికీ అటవీసంపద కాపాడుకునే అంశాన్ని వివరించాలన్నారు. ఇకపోతే ఎండాకాలంలో విద్యుత్ వైర్లు ఒకదానికొకటి రాపిడి కావడంతో నిప్పురవ్వలు ఎగిసి పడి ఎండిన ఆకులపై పడి మంటలు వ్యాపించే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇలాంటి ఘటనలపై గతంలోనూ ముందస్తు హెచ్చరికలుచేశారు. గ్రామ పటాలు, రైతుల భూములు తదితర వివరాలు దగ్గర పెట్టుకుని ప్రమాదం జరిగిన వెంటనే వెళ్లేలా ప్లాన్ చేసుకో వాలన్నారు. ఎప్పటికప్పుడు తహసీల్దార్లకు తెలియజేయాలని సూచించారు. ఆ తర్వాత మండల నివేదికలను డీఆర్వోకు సమర్పించాలని ఆదేశించారు.

## హద్దుల్లో ఉంటూ..


# పాలన సాగించాలి!

**సంపాదకీయం**

ప్రజాసంక్షేమం, అభివృద్ధి గాలికి పోయింది. ఎవరు అధికారంలో ఉన్నా తమకు అనుకూలమైన పనులు నెరవేర్చుకోవడంలో బిజీగా ఉన్నారు. అన్నీ రాజకీయాల చుట్టే తిరుగుతున్నాయి. ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీం తీర్పు రిజర్వ్ చేసింది. ఏం తీర్పు రాబోతోందో అన్నది సర్వత్రా ఉత్కంఠగా ఉంది. గతంలో ఉన్నట్లుగానే చట్టాలు ఉన్నాయని, కొత్తగా ఉప ఎన్నికలు రావడానికి అవకాశం లేదని సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వ్యాఖ్యలు చేశారు. దీనిపైనా సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. సిఎంకు నియంత్రణ లేదా అని ప్రశ్నించింది. అంటే నేతలు ఏం మాట్లాడుతున్నారో వారికి అర్థం కావడం లేదు. ఇకపోతే బిసి రిజర్వేషన్లపై ఢిల్లీ వేదికగా మొత్తం ప్రభుత్వమే తరలి వెళ్లి ధర్నా చేసింది. సిఎం రేవంత్ సహా మంత్రులు, కాంగ్రెస్ పరివారం వెళ్లింది. నిజానికి ఇదంతా ఓ పద్దతి ప్రకారం జరగాల్సిన వ్యవహారం. రాజ్యాంగ విలువలు, నిబంధనలతో కూడుకున్న విషయం. దీనిపై తేల్చండి అంటూ..ఢిల్లీకి వెళ్లారు. ధర్మయుద్ధం అంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడారు. కాంగ్రెస్ తాను ఇచ్చిన,ఇస్తున్న హామీలకు కేంద్రాన్ని బాధ్యులుగా చేసి విమర్శలు చేయడం సరికాదు. ఇకపోతే హైదరాబాద్‌కు ధీటుగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రకటించారు. అక్కడ పరిశ్రమలు, ఐటి సంస్థలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. మరి కొత్తగా ఇప్పుడు వివాదంలోకి వచ్చిన 400 ఎకరాల్లో ఐటి పార్కులు అభివృద్ధి చేస్తామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చెప్పడం దారుణం కాక మరోటి కాదు. ఓ వైపు ఆందోళనలు జరుగు తున్నా, సుప్రీం విచారణ చేస్తున్నా ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించడంలో పాలకులు విఫలం అవుతున్నారు. నిజానికి ఈ 400 ఎకరాలను అర్జంటుగా అమ్మి డబ్బులు చేసుకోవాలన్న ఆత్రుత పాలకుల్లో ఉంది. ఇకపోతే బిఆర్ఎస్ నేతలు గత పాపాలను వదిలి కొత్తగా కాంగ్రెస్ మాత్రమే పాపాలు చేస్తున్నదన్న రీతిలో తెగ రెచ్చిపోయి మాట్లాడుతున్నారు. దీంతో తమ పాపాల తాలూకు వాసనలు రాకుండా చూసుకోవాలన్న పనిలో పడ్డారు. అందుకే విపక్ష బిఆర్ఎస్ తాను చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతోంది. గతంలో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడడంతో ఎదురుదాడి మంత్రం ప్రయోగిస్తోంది. తామంతా సుద్దపూసలం అన్నట్లుగా కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు పాడిందే పాటగా పాడుతున్నారు. ఓ వైపు దర్యాప్తు సంస్థలు ఒక్కో అవినీతి పుట్టను తవ్వి పెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్, ప్రాజెక్టుల కుంభకోణాలు,అవినీతి, ధరణి ఇలా ఒక్కటేమిటి అనేక రకాలుగా అవినీతి చెదను గుర్తించారు. వారి పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని విమర్శలు వచ్చాయి. గతంలో కరెంట్, మంచినీళ్లు, సాగునీటి ఆందోళనలను పత్రికల్లో రాకుండా, సోషల్ మీడియాలో రాకుండా మేనేజ్ చేసిన ఘనులు వీరు. ఏదైనా వార్త వస్తే విలేకర్లపై కేసులు పెట్టారు. ఈ క్రమంలో గతంలో, ఇప్పుడు అందరినీ కలుపుకుని అవినీతికి పాల్పడ్డ చెదపురుగులను ఏరిపారేయాల్సిందే. అలాగే రాజకీయంగా వారిని ఎండగట్టాల్సిందే. ప్రజలు నేరుగా బాధితులు కనుక ..ఈ విషయంలో ప్రజలే తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ.. ముందుకు సాగాలి. ప్రజాప్రభుత్వమన్న పేరు వచ్చేందుకు కృషి అసలుసిసలు కృషి చేయాలి. ఇంటాబయట విమర్శలను ఎదుర్కొంటున్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిజాయితీగా ముందుకు సాగాలి. కఠినంగా వ్యవహరించడం కూడా అలవర్చుకోవాలి. నిర్ణయాలు తీసుకోవడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్నికల హామీలను అమలు చేసేలా వ్యూహాలను అమలు చేసుకోవాలి. ఉచిత పథకాలకు పాతరేయాలి. సన్న బియ్యం ఇస్తున్నామని చంకలు గుద్దుకోకుండా..అర్హులకు అదీ ధరలు పెంచి ఇవ్వాలి. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు కూడా నిజాలు గుర్తించి మసలుకోవాలి. ఎందుకంటే కాంగ్రెస్ ఓ జాతీయ పార్టీ. జాతీయ పార్టీలో పెత్తనం రకరకాలుగా ఉంటుంది. కాంగ్రెస్‌లో స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వహించే అవకాశం ఉండదు. సీనియర్లు కావచ్చు..జూనియర్లు కావచ్చు...పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ట పెరేందుకు అవసరమైన మేరకు మాత్రమే నడుచుకుంటే తప్ప మున్ముందు కాంగ్రెస్ మరిన్ని విజయాలు సాధించలేదు. బీఆర్ఎస్ పాలనకు.. కాంగ్రెస్ పార్టీ పాలనకు తేడా అన్నది పనుల్లో చూపాలి.

ప్రాంతీయ పార్టీ కావడం వల్ల అక్కడ పార్టీ చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేకుండా నిరంకుశంగా పదేళ్లు పాలించారు. పదేళ్లలో ఏం చేశారో ఇప్పుడు చూస్తున్నాం. కరువు వచ్చిందంటే కాంగ్రెస్ తెచ్చిందని బుర్రలేని మాటలు మాట్లాడుతున్నారు. ఇది రైతులు కూడా అర్థం చేసుకోగలరు. సిఎం రేవంత్ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు, చేయాల్సిన పనులు లక్ష్యంగానే ముందుకు సాగాలి. వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు. మంత్రులు కావచ్చు.. లేదా ఎమ్మెల్యేలు కావచ్చు ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలి. బిఆర్ఎస్ అవినీతిని ఎండగట్టడమే పాలన కాదు. పనులు కూడా చేస్తూ పోవాలని గుర్తించాలి. ఎపిలో జరుగుతున్న అభివృద్ధి పనుల వేగాన్ని గుర్తించాలి. చంద్రబాబు ప్రజల సంక్షేమం కోరి ముందుకు అడుగేస్తున్నారు. పెండింగ్ పనుల్లో వేగం పెంచారు. ఇచ్చినహామీలను అమలు చేస్తూనే ఇవ్వని అనేకానేక పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే ప్రయత్నాలు చేపట్టారు. సాగు,తాగునీటి రంగాలను చక్కదిద్దే ప్రయత్నాలను ముమ్మరం చేశారు.వేగంగా సమస్యల పరిష్కారానికి చర్యలకు పూనుకుంటున్నారు. ఈ క్రమంలో వచ్చే వర్షాకాలం నాటికి నీటి నిల్వలు పెంచడం, సాగునీటి రంగాన్ని ఆధునీక రించడం వంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.

## అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం



ప్రతి సంవత్సరం ఏప్రిల్ 4వ తేదీన అంతర్జాతీయ గనుల అవగాహన దినో త్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. ఐక్యరాజ్య సమితి ఈ దినో త్సవాన్ని 2005లో ప్రారంభిం చింది. యుద్ధాలు, సాయుధ పోరాటాలు ముగి సిన తర్వాత కూడా భూమిలో మిగిలి పోయిన మందు పాతరలు, పేలుడు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాల గురిం చి ప్రజల్లో అవగాహన పెంచడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం. అంతే కాకుండా, వీటిని నిర్మూలించ డానికి జరుగుతున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం, బాధితులకు సహాయం అందించడం కూడా ఈ దినోత్సవం లక్ష్యాలలో ముఖ్యమైనవి.యుద్ధాలు ముగిసిన తరువాత కూడా మందుపాతరలు ఒక పెద్ద సమస్యగా మిగిలి పోతాయి. ఇవి పొలాలు, రహదారులు, నివాస ప్రాంతాలు ఇలా ఎక్కడైనా ఉండవచ్చు. వీటి గురించి తెలియని సామాన్య ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, రైతులు, పేదవారు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. మందు పాతర పేలినప్పుడు ప్రాణనష్టం జరగవచ్చు లేదా శాశ్వత వైకల్యం సంభవించవచ్చు. అంతే కాకుండా, ఇది దేశాల ఆర్థికాభివృద్ధికి కూడా ఆటంకం కలిగిస్తుంది. వ్యవసాయ భూములు నిరుపయోగంగా మారతాయి, రవాణా వ్యవస్థ స్తంభించి పోతుంది, ప్రజలు భయంతో జీవిం చాల్సిన పరిస్థితి ఏర్పడు తుంది. అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం ప్రధాన లక్ష్యాల లో... మందు పాతరల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం, మందు పాతరల నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ప్రాజెక్టులకు ఆర్థికంగా, ఇతర విధాలుగా మద్దతు అందించడం, మందు పాతరల బాధితులకు అవసరమైన వైద్య సహాయం, మానసిక మద్దతు, పునరావాస సౌకర్యాలు కల్పించడం, మందు పాతరల సమస్య యొక్క తీవ్రతను తెలియ జేయడం, దీని పరిష్కారానికి అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహిం చడం.ఈ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు, అంతర్జా తీయ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజ సంస్థలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తాయి. వీటిలో కొన్ని ముఖ్యమైనవి... మందు పాతరల ప్రమాదాల గురించి అవగాహన కల్పించే ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం. మందు పాతరల నిర్మూలనకు సంబంధించిన విషయాలపై చర్చాగోష్ఠులు సెమినార్లు ఏర్పాటు చేయడం. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. మందు పాతరల నిర్మూలనలో పాల్గొనే వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం. మందు పాతరల బాధితులకు మానసిక మరియు వైద్య సహాయం అందించడం, వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం. మందుపాతరల సమస్యపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి మీ డియా ప్రచారం నిర్వహించడం. మందు పాతరల గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది ప్రమాదాల బారిన పడుతున్నారు.మరోవైపు, గనుల తవ్వకం కూడా పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలిగిస్తుంది. గనుల నుండి వెలువడే వ్యర్థ పదార్థాలు నేల, నీరు, గాలిని కలుషితం చేస్తాయి. గనుల కోసం అడవులను నరకడం వల్ల వన్య ప్రాణులు వాటి ఆవాసాలను కోల్పో తాయి. జీవ వైవిధ్యానికి నష్టం వాటిల్లుతుంది. గనులలో పనిచేసే కార్మికులకు కూడా ఆరోగ్య సమస్యలు మరియు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కాబట్టి, గనుల తవ్వకం విషయంలో పర్యావరణ హిత విధానాలను అనుసరించడం, కార్మికుల భద్రతను నిర్ధారించడం చాలా ముఖ్యం. అంతర్జాతీయ గనుల అవగా హన దినోత్సవం కేవలం ఒక రోజుకు మాత్రమే పరిమితం కాకూడదు. మందు పాతరల సమస్య తీవ్రతను గుర్తించి, దీనిని నిర్మూలించ డానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి. బాధితులకు సహాయం అందించడానికి ముందుకు రావాలి. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి మందుపాతరల గురించి అవగాహన పెంచుకోవడం, ఈ సమస్యపై పోరాడటానికి కలిసి రావడం చాలా అవసరం.

**రామ కిష్టయ్య సంగన భట్ల ,**
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...9440595494

## మనిషి ప్రాణవాయువు ప్రకృతిపై యుద్ధమేలా ?

భారతదేశం అనేక జీవరాశులకు ప్రకృతి సంపదకు నిలయం, ప్రపంచంలో ఎక్కడా లభించని విభిన్నమైన ఔషధ మొక్కలు, జీవరాసులు భారతదేశంలో మాత్రమే లభిస్తాయి. ఆయుర్వేదానికి మరో రూపమే భారతదేశభువని, కానీ మనిషిలో పెరుగుతున్నా అత్యాశకు ప్రకృతి బలవుతుంది, రోజు రోజుకు క్లిష్టంగా మారుతున్న వాతారణం, ప్రజల అవసరాలకు భూమి ఎంత అవసరమో, ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా భూమి, భూమితోపాటు ప్రకృతి అంతే అవసరం, ప్రజలు భవిష్యత్తు తరాలకు కావలసిన వనరులను సంరక్షించాలి అనే ఆలోచనలు మానేసి స్వలాభంకోసమే ఎక్కడికక్కడ చెట్లను నరుకుతున్నారు, ఒక్క మనిషి జీవితకాలం వందేళ్లు అనేది ఒక్కపట్టి మాట, నేడు మనిషి చేస్తున్న ప్రకృతి విధ్వంసానికి మనిషి జీవనకాలం అరవైకి పడిపోయింది. ఈ ప్రకృతి విలయం ఇలానే కొనసాగిస్తే జీవించే ప్రతిఒక్కరు బ్రతకాలి అంటే ఆక్సిజన్ సిలిండర్లను మోసు కుంటూ తిరగాల్సి వస్తుంది. పెంచాల్సిన అడవులను తగ్గించేస్తునారు, తగ్గించాల్సిన కాలుష్యాన్ని పెంచేస్తూ మనిషి తన ఉనికిని తను కోల్పోయే స్థితిలోకి వస్తున్నాడు. అరుదైన వృక్షజాతులను, వన్యప్రాణులకు సైతం కోల్పోతున్నారు, మొక్క, మహావృక్షంగా మారడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. మహావృక్షాలుగా మారి వందల సంవత్సరాలు బ్రతికి, మనుషులకు కావలసిన ప్రాణ వాయువును అందిస్తున్నాయి, అలాంటి మహావృక్షాలను క్షణాలలో నెలకొరిగిస్తున్నారు. చెట్లనుంచి వచ్చే ఆక్సిజన్ గాలిలో తేమను సమతుల్యం చేస్తూ ఎండ, వర్షాలను నుంచి కాపాడుతూ వస్తున్నాయి. కానీ చెట్ల శాతం తగ్గడం వలన గాలిలో తేమ శాతం పడిపోయి ఎండలు విపరీతంగా వస్తున్నాయి, ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే ఎండాకాలమే కాదు ప్రతి కాలంలో ఎండాకాలమే అవుతుంది. చెట్లకు కొట్టేయడం, కొండలను తవ్వేయడం, నదులలో ఉండే ఉసుకను విచ్చలవిడిగా తీసేయడంవలన అంతర్గతంగా భూమిలో ఉండే పొరలలో అనేక మార్పులు సంభవించి భూకం పాలు ఉద్భవిస్తున్నాయి, సునామిలాంటి ఉపద్రవాలు దేశాలను, నగరాలను ముంచేస్తున్నాయి, భూమిలో ఉండే లావా బయటకు వచ్చి వందలాది ఎకరాల భూమిని ఎడారిగా మార్చేస్తుంది. సకాలంలో వర్షాలు పడకుండా పోతున్నాయి. మనిషి బ్రతకడానికి కావలసిన ఆహారం, పీల్చే గాలి మీద అనేక ప్రభావాలు పడుతూ, లభించే ఆహారంలో నాణ్యత లేకుండా పోయింది, పీల్చే గాలి సైతం కలుషితంగా మారింది. దేశానికి పెట్టుబడుల రూపంలో వస్తున్న కంపెనీలను క్షుణంగా పరిశీలన చేసిన తర్వాతనే అనుమతులు మంజూరు చేయాలి, భారతదేశానికి, ప్రజలకు నష్టం కలిగించే అంశాలు ఎలాంటివి ఉన్నా ప్రభుత్వాలు అనుమతులను ఇవ్వకుండా నిరోధించాలి, ఆ వ్యాపారసంస్థలు వస్తువులను కూడా నిషేధించాలి. ప్రతి ఒక్కరు బాధ్యతతో ఆలోచించి, బాధ్యతగా ప్రవర్తించినప్పుడే ప్రకృతిని కాపాడటానికి అవకాశం ఉంటుంది. ప్రతి ప్రభుత్వపాఠశాలలో ప్రతి విద్యార్థితో ప్రతి సంవత్సరం మొక్కలను నాటించేలా చేసి, సంరక్షించే బాధ్యతను వాళ్లలో పెంపొందిస్తే ప్రతి పౌరుడు బాధ్యతతో మెలుగుతాడు. బాధ్యతను విస్మరిస్తే వినాశనమే.

**-డాక్టర్. వై. సంజీవ కుమార్,**
**ఫౌండర్ , ప్రెసిడెంట్,**
**స్కై ఫౌండేషన్.9393613555**

# పర్యావరణ విధ్వంసం మానాలి



**న్యూఢిల్లీ:** పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం, ప్యారిస్ ఒప్పందానికి అనుగుణంగా నడ చుకోక పోవడం వంటి కారణాలతో దేశంలో ఏటేలా ఉష్ణోగ్రతలు పెరుగుతు న్నాయి. ప్లాస్టిక్ వాడకం కూడా ఓ కారణంగా చెప్పుకో వాలి. దీంతో కాలువలు, నదులు, సము ద్రాలు మురికి కూపాలుగా మారాయి. హిమానీనదాలు కరగి పోతున్నాయి. దీంతో ప్రతి కూల వాతావరణ పరిస్థితులు సాధారణం అయ్యాయి. దేశంలో ఎన్నడూ లేనంతగా రికా ర్డుస్థాయి ఉష్ణో గతలు ఏటేటా నమోద వుతు న్నా యి. దేశంలో భానుడు భగ్గు మం టున్నాడు. పచ్చదనానికి ప్రాధాన్యం లేకుండా పోయింది. ఏటా మే వచ్చిందంటే గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటుతుండటంతో ఇండ్ల నుంచి బయటికొచ్చేందుకు జనం జంకుతున్నారు. వేడిగాలుల తీవ్రత అధికంగా ఉంటోంది. ఏటేటా భారీ వర్షాలు కురిసినా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాక తప్పలేదు. సముద్రం పాలు కాకుండా నీటిని ఒడిసి పట్టి తరవాతి కాలంలో ఉపయోగించే ప్రణాళికలు ఇంకా రూపుదిద్దు కోవడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా ఆలో చనలు చేయక పోవడంతో ఏటా వరదల్లో ప్రజలు మునిగిపోతు న్నారు. నదులు ఉప్పొం గినప్పుడు వేలాదిగ్రామాలు వరదల్లో చిక్కు కుంటున్నాయి. వర్షాలు కురిసిన ప్రతి సారీ కృష్ణా,గోదావరి జలాలు మళ్లీ సముద్రం పాలు కాక తప్పడంలేదు. వరదల్లో ప్రజల కష్టాలువర్ణనాతీతంగా ఉన్నా పట్టించు కోలేదు. ఉత్తరాదిలో వరదలు ముంచెత్తుతు న్నాయి. బీహార్, గుజరాత్,అసోం,కేరళ తది తర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు, పట్టణాలు వరదనీటిలో మునిగిపోతున్నాయి. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోతోంది.నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరు వులను కుంటలను ఆక్ర మించు కున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నా యి. ప్రకృతి విధ్వంసం వల్ల వాతా వరణ విపరీత ధోరణులు కానవస్తు న్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపా ల్జేశాయి. దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాం తంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. దీనిని అధిగమించే ప్రణాళికలు చేయాలి. పర్యావరణంపై ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలి.

# మానవాళికి అమూల్య సేవలు అందిస్తున్న జిత్తులమారి ఎలుకలు

**( "ప్రపంచ ఎలుకల దినం" సందర్భంగా)**

మానవుడి జన్యు డిఎన్ఏతో దాదాపు 99 శాతం పోలి ఉన్న చురుకైన జంతువు ఎలుక. ప్లేగ్ లాంటి భయానక వ్యాధుల వ్యాప్తికి కారణమైన ఎలుకలు, పర్యావరణ హితవరులుగా ప్రధాన భూమికను నిర్వహిస్తున్నప్పటికీ మన నిత్యజీవితంలో ద్వేషాన్ని మాత్రమే చవి చూస్తున్నాయి. ఇంట్లోని కన్నాల్లో లేదా పై కప్పులు లేదా స్టోర్ రూమ్‌లను తమ ఆవాసాలుగా చేసుకొని దొంగ చాటున ఆహార పదార్థాలను/ధాన్యాలను తినడం, పలు వస్తువులను కొరికి రంధ్రాలు చేయడంతో కుటుంబ సభ్యుల కోపానికి కారణం కావడం, రొటెంటిసైడ్ మందు పెట్టి చంపే వరకు వెళ్లడం జరుగుతోంది. వినా యకుడి వాహనంగా పూజలు అందుకుంటున్న ప్పటికీ ఎలుకలు అంటే మనుషులు తమ ఆవేశాన్ని, ప్రతాపాన్ని వాటి పై చూపుతారు. ప్రత్యేక లక్షణాలు కలిగిన ఎలుకలు చాలా చురుకుగా కదులుతూ విలక్షణ గుణాలను ప్రదర్శిస్తాయి. పలు విధాలుగా మానవాళి సంక్షేమానికి కారణం అవుతున్న ఎలు కలను సాదు జంతువులుగా కూడా పెంచుకోవడం కొన్ని కుటుంబాల్లో జరుగుతుంది. ప్రత్యేక ప్రయోజనాలు కలిగిన ఎలుకల జాతి పట్ల ప్రేమ, సంరక్షణ, శ్రద్ధ లాంటివి చూపడం మన కర్తవ్యం అని తెలుసుకోవాలి.

ప్రపంచ ఎలుకల చరిత్ర:

పెద్ద తోకతో మధ్యస్థ ఆకారం కలిగిన ఎలుకలు జంతుశాస్త్ర పరంగా "మురాయిడే" అనే జాతికి చెందినవిగా వర్గీకరించబడింది. అద్భుత అలవాట్లు, చలాకీతనం కలిగిన ఎలుకలు 2 లక్షల ఏండ్ల క్రితంతో మొదలై డైనోసార్ల యుగం దాచుతూ నేటి వరకు మానవ ఆవాసాల్లో ఒక కుటుంబ సభ్యుడి వలె బతుకుతూ ఉన్నాయి.

ప్రపంచ ఎలుకల దినం:

అన్ని రకాలైన జంతువులు, వృక్ష జాతుల వలె ఎలుకలు కూడా పలు ప్రయోజనాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయి. అయినప్పటికీ ఎలుకల జాతి చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకొని ఎలుకలను కూడా సాదు కావడానికి ప్రయత్నాలు చేసే కుటుంబాలు కూడా ఉన్నాయి. ఈ విధంగా పలు ప్రయోజనాలు ఉన్న ఎలుకలను కాపాడు కోవడం, వాటికి తగు ఆహారం అందించడం లాం టి చర్యలను తీసుకోవలసిన అవసరాన్ని అవగాహన పర్చడానికి ప్రతి ఏట 04 ఏప్రిల్‌న "ప్రపంచ ఎలుకల దినం లేదా వరల్డ్ ర్యాట్ డే" పాటించుట 2002 నుంచి ఆనవాయితీగా మారింది.

ఎలుకల వల్ల వ్యాపించే వ్యాధులు:

ఆసియా ప్రాంతాల్లో కనిపించినా ఎలుకలు కాల క్రమంలో మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా ప్రాంతాలకు వ్యాపించాయి. మానవ పరిణామ క్రమానికి సాక్షులుగా నిలబడిన ఎలుకల వల్ల మానవాళికి ప్లేగ్, హంటావైరస్ పల్మొనరీ సిండ్రోమ్, హెప్టోస్పైరోసిస్, ర్యాట్-బైట్ ఫివర్, సాల్మనెల్లోసిస్, టైఫస్, ఎరినావారస్, తులరేమియా, లింఫోసైటిక్



క్లోరియోమెనింజైటిస్, లెస్సా ఫివర్ లాంటి వ్యాధులు వ్యాపిస్తాయి.

ఎలుకల ప్రధాన ప్రయోజనాలు:

మానవాళికి ఎలాంటి హానిని తలపెట్టని ఎలుకలు మనిషి కోపాన్ని మాత్రమే చూస్తూ వస్తున్న జంతువులు. సాదు ఎలుకల వల్ల ఎలాంటి హాని ఉండదు. వాచిని జాగ్రత్తగా పెంచుకునా వారికి ఎలాంటి వ్యాధులు వ్యాపించవు. పర్యావరణ, జీవ వైవిధ్యాలను కాపాడడంలో ఎలుకలు తమ బాధ్యతలను నిర్వహిస్తున్నాయి. క్రిమి కీటకాలు జనాభా నియంత్రించడం, ఇతర జంతువులకు ఆహారంగా ఉపయోగపడడం, ఆహార చక్రం అదుప చేయడం, విత్తనాలను వ్యాప్తి చేయడం, జీవ వైవిధ్యాలను పెంచి పోషించడం, మానవ సంబంధ ఔషధాల పని తీరును నిర్ధారించడానికి ఎలుకలపై ప్రయోగించే పరిశోధనలకు ఉపకరించడం, జీవ వ్యవస్థలపై ఔషధాల ప్రభావాలను తెలుసు కోవడం, జన్యుపరమైన/న్యూరోబయాలజీ సంబంధ పరిశోధనలకు వాడడం లాంటి పలు ప్రయోజనాలు ఉన్నాయి. కొంత అసౌకర్యాన్ని కల్పిస్తున్నప్పటికీ ఎలుకల జాతికి ఆహారాన్ని అందిస్తూ కాపాడుకోవడం మన సనీస అవసరం అని తెలుసుకుందాం. జిత్తులమారి ఎలుకలను సాదు జంతువులుగా పెంచుకుందాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9939700037**

# తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీ


• నేడు స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్న మున్సిపల్ అధికారులు




**తిరుపతి, ఏప్రిల్3(నినాదం న్యూస్):** తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీకి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ సిద్ధమైంది.. దీనికోసం శుక్రవారం మున్సిపల్ శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు .. మాస్టర్ ప్లాన్, రోడ్ల నిర్మాణంలో భాగంగా స్థలాలు కోల్పోయిన వారికి టీడీఆర్ బాండ్లను త్వరితగతిన జారీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఉదయం నుంచి తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ లో టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత పాల్గొననున్నారు.. టీడీఆర్ బాండ్ల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేయించడం, ఇతర సమస్యలు పరిష్కరించడం కోసం స్వయంగా డ్రైవ్ లో పాల్గొననున్నారు టౌన్ ప్లానింగ్ డైరెక్టర్.. టీ-డీఆర్ బాండ్లు పొందాల్సిన వారు స్పెషల్ డ్రైవ్ కు తగిన డాక్యుమెంట్లతో హాజరుకావాలని మున్సిపల్ శాఖ సమాచారం చేరవేసింది.. కాగా, టీడీఆర్ బాండ్ల జారీలో ఆలస్యం లేకుండా నిర్దిష్టమైన గడువు విధిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే.. టీడీఆర్ జారీలో మాన్యువల్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు.. ఇక నుంచి టీ-డీఆర్ బాండ్ల ధరఖాస్తులు, బాండ్ల జారీ కూడా ఆన్‌లైన్‌లో చేయాలని మున్సిపల్‌శాఖ నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.

# రూ.859 కోట్ల రూపాయల దుర్వినియోగం

• రెండోరోజూ విచారణకు విజయకుమార్ రెడ్డి



**గుంటూరు, ఏప్రిల్3(నినాదం న్యూస్):** ఏపీ సమాచార శాఖ మాజీ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి వరుసగా రెండో రోజు ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఏసీబీ ఇచ్చిన నోటీసుల మేరకు బుధవారం గుంటూరులోని ఏసీబీ రిజనల్ కార్యాలయానికి విచారణకు వచ్చారు. దాదాపు ఎనిమిది గంటల పాటు ఏసీబీ విచారణ కొనసాగింది. అయితే నిన్నటి విచారణకు విజయ్‌కు మార్ రెడ్డి సహకరించలేదని అధికారులు చెబుతున్నారు. దీంతో గురువారం మరోసారి విచారణకు పిలిచారు. ఉదయం 10:30 గంటల తర్వాత రెండో రోజు విచారణకు విజయ్ కుమార్ హాజరయ్యారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సమాచార శాఖ కమిషనర్‌గా పనిచేసి విజయ్ కుమార్ రెడ్డి.. మొత్తం రూ.859 కోట్ల రూపాయలను ప్రభుత్వ ప్రకటన రూపంలో ఖర్చు చేయగా.. వాటిలో 50 శాతం వరకు కేవలం సాక్షి పత్రిక, సాక్షి మీడియాకు మాత్రమే కేటాయించారు. అంతే కాకుండా మిగిలిన 50 శాతం కూడా అత్యధిక శాతం వైసీపీకి అనుకూలంగా పనిచేసే మీడియా సంస్థలకే కట్టబెట్టారు. ఈ కేసులోనే విజయ్‌కుమార్‌ను ఏసీబీ విచారిస్తోంది. 2019 - 24 మధ్యకాలంలో 859 కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేసినట్టు విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు.. అప్పటి ఐ అండ్ పీఆర్ సమాచార కమిషనర్ విజయ్ కుమార్ నోటీసులు ఇచ్చారు.ఎవరి ప్రోద్భలంతో చేశారు.. ఎందుకు చేశారు అనే దాన్ని ఏసీబీ కూపీ లాగుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి విజయ్ కుమార్‌ను కొన్ని ప్రశ్నలు అడుగగా.. ఆయన మౌనం దాల్చినట్లు తెలుస్తోంది. ఎలాంటి సమాధానం చెప్పకుండా ఉండటంతో గత ప్రభుత్వంలో సాక్షి మీడియాకు, వైసీపీ అనుకూల మీడియాకు ఇచ్చిన ప్రభుత్వ ప్రకటనల రికార్డులను కూడా ఆయన ముందు ఉంచి ప్రశ్నించారు. అయినప్పటికీ విజయ్ కుమార్ ఎలాంటి సమాధానాలు ఇవ్వనట్లు తెలుస్తోంది. దీంతో ఈరోజు మరోసారి విచారణకు రావాల్సిందిగా విజయ్ కుమార్‌కు ఏసీబీ అధికారులు చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఉదయం విచారణ నిమిత్తం ఏసీబీ ఆఫీసుకు వచ్చారు. ఎవరి ప్రోద్భలంతో, ఎవరు ఆదేశాల మేరకు ప్రభుత్వ ధనాన్ని దాదాదత్తం చేశారని విజయ్ కుమార్‌ను ప్రశ్నించి.. ఆయన నుంచి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేయనున్నారు. అయితే ఏసీబీ అడిగిన ప్రశ్నలకు విజయ్ కుమార్ ఎంత మేరకు సమాధానాలు ఇస్తారో వేచి చూడాలి.

# కాకాణికి హైకోర్టులో ఎదురుదెబ్బ

• చర్యలు తీసుకోకుండా అడ్డుకోలేమన్న కోర్టు



**అమరావతి, ఏప్రిల్3 (నినాదం న్యూస్):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డికి హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది.. కాకాణిపై తొందరపాటు చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేమని పేర్కొంది హైకోర్టు.. కాకాణి ముందస్తు బెయిల్, క్వాష్ పిటిషన్లు విచారించిన ఏపీ హైకోర్టు .. తెల్లారాయి అక్రమ రవాణాకి సహకరిచటంతో పాటు ఎస్సీ ఎస్టీ కేసును కాకాణిపై పొదలకూరు పోలీసులు నమోదు చేశారు.. అయితే, కాకాణి పిటిషన్‌కు విచారణ అర్హత లేదని వాదించారు అడ్వొకట్ జనరల్.. ఎస్సీ ఎస్టీ కేసులో మొదట స్పెషల్ కోర్టు కి వెళ్ళాలన్న ఏజీ.. కాకాణి నేరుగా హైకోర్టులో పిటిషన్ వేశారని.. ఆ పిటిషన్ కు విచారణ అర్హత లేదని వాదించారు.. మొదట స్పెషల్ కోర్టు రిజెక్ట్ లేదా రిటర్న్ చేస్తే మాత్రమే హైకోర్టులో పిటిషన్ వేయాలి అంటు-ంది ప్రభుత్వం.. గతంలో పలు కోర్టులు ఇచ్చిన జడ్జిమెంట్ లు ఈ సందర్భంగా ఏజీ ఉదాహరించారు..అయితే, స్పెషల్ కోర్టులకు వెళ్లకుండా నేరుగా హైకోర్టులో పిటిషన్ వేసే వెసులుబాటు- ఉందని కోర్టుకి తెలిపారు కాకాణి.. సెక్షన్ 18 కేసులో నమోదు చేశారని అది ఉంటే సెక్షన్ 14 అప్లికబుల్ కాదని కోర్టుకు తెలిపారు కాకాణి లాయర్.. ఈ కేసు విషయంలో స్పెషల్ కోర్టు పరిధి కంటే హై కోర్టుకి పరిధి, పవర్ ఎక్కువ ఉన్నాయన్న కాకాణి తరఫు లాయర్ వాధించారు.. కొన్ని కేసుల్లో సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులు కూడా ఇచ్చినట్టు- కోర్టు దృష్టికి తెచ్చారు.. పిటిషన్ విచారణ అర్హత తర్వాత మెరిట్స్ మీద విచారణ చేస్తామన్న కోర్టు.. తెల్లారాయి అక్రమ మైనింగ్ ప్రభుత్వానికి చెందిన 32 ఎకరాల్లో వేరే వ్యక్తులు చేస్తున్నారని, దానికి కాకాణికి సంబంధం లేదన్నారు.. 2016లో లీజు సమయం ముగిసిందని అప్పటి నుంచి ఇది జరుగుతున్నట్టు కోర్టు దృష్టికి తెచ్చిన లాయర్.. అయితే, అప్పటి నుంచి మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోలేదా? అని హైకోర్టు ప్రశ్నించింది.. స్థానికంగా నివసిస్తున్న వారిపై కులం పేరుతో తిట్టారనేది కేవలం ఆరోపణ మాత్రమే అని పేర్కొన్నారు.. ఇక, తదుపరి విచారణ రేపటికి వాయిదా వేసిన ఏపీ హైకోర్టు.. ఈలోపు తొందరపాటు చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కాకాణి లాయర్ కోరగా నిరాకరించింది.

# డ్రోన్ కార్పొరేషన్ స్వతంత్ర విభాగంగా ఏర్పాటు

• అనకాపల్లి జిల్లాలో క్యాపిటివ్‌పోర్టుకు అనుమతి
• ప్రీమియం హోటళ్ల బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపు
• మీడియా నూతన అక్రిడేషన్ల నిబంధనలకు ఆమోదం
• ఏపీ కేబినెట్‌లో పలు అంశాలపై చర్చ





**అమరావతి, ఏప్రిల్3(నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. డ్రోన్ కార్పొరేషన్ స్వతంత్ర విభాగంగా ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. అనకాపల్లి జిల్లాలో క్యాపిటివ్ పోర్టుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. విద్యుత్ శాఖలో రూ.710 కోట్ల రుణం కోసం హడ్కోకి ప్రభుత్వ గ్యారెంటీ ఇస్తూ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. సాగర్ ఎడమ కాలువ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీలో త్రీస్టార్ సహా ఇతర ప్రీమియం హోటళ్ల అభివృద్ధికి బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపు ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖల్లో వివిధ జీవోల రేటిఫికేషన్‌కు కూడా ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. మీడియా అక్రిడేషన్ల నూతన నిబంధనలకు ఆమోదం తెలిపింది. నాగార్జునసాగర్ ఎడమ కాలువపై చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భాగంగా వెంపాడులో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సుమారు రూ.45 కోట్ల నిధుల మంజూరుకు ఆమోదం తెలిపింది. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును జలహారతి కార్పొరేషన్ పేరిట ప్రత్యేక వాహక ప్రాజెక్టుగా పరిగణిస్తూ ఏపి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్‌ను (ఏపీడీసీ) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ (ఏపీఎస్ఎఫ్ఎల్) నుంచి విడదీసి స్వతంత్ర సంస్థగా ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో డ్రోన్ సంబంధిత అంశాలన్నింటికీ నోడల్ ఏజెన్సీగా ఏపీడీసీ వ్యవహరించనుంది. యువజన, పర్యాటక శాఖ జీవోల ర్యాటిఫికేషన్‌కు ఆమోదం తెలిపింది. జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ఆమోదం. జలహారతి కార్పొరేషన్ ద్వారా పోలవరం బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు రూపకల్పనకు ఆమోదం ఇచ్చింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, వివిధశాఖల మంత్రులు, ప్రభుత్వ ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## వైకాపా కుటిల రాజకీయాలపై..

# అప్రమత్తంగా ఉండాలి

• పాస్టర్ ప్రవీణ్ మరణంపై దుమారమే ఇందుకు నిదర్శనం
• పల్లెనిద్రతో ప్రజా సమస్యలు గుర్తించండి
• కేబినెట్ భేటీ తరువాత మంత్రులతో సీఎం చంద్రబాబు



**అమరావతి, ఏప్రిల్3(నినాదం న్యూస్):** రాజకీయ లబ్ది కోసం బట్టకాల్చి మీద వేసే చర్యలకు వైకాపా దిగుతోందని, ఇలాంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులను సిఎం చంద్రబాబు హెచ్చరించారు. అలాగే పల్లె నిద్రతో ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. ఇకపోతే పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైసీపీ చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయిన సీఎం.. పలు రాజకీయ అంశాలను ప్రస్తావించారు. ప్రవీణ్ మరణానికి సంబంధించి సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందన్నారు. ప్రవీణ్ డెత్ మిస్టరీ ఛేదనలో సీసీ కెమెరాలది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. మనం అప్రమత్తంగా లేకుంటే.. బాబాయ్ గొడ్డలి, కోడికత్తి, గులకరాయి తరహాలో అన్నీ మనపైనే వేస్తారని అన్నారు. చేసిన మంచి చెప్పుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే లేని నిందలు మనపై వేసే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో మంచి ఉద్దేశంతో పోస్టులు పెడుతుంటే వాటిని వక్రీకరించి చెడు సందేశాలను వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నింటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొడదామని మంత్రులకు సీఎం సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను ఆప్కాస్ ద్వారా దుర్వినియోగం చేసిందని విమర్శించారు. విచ్చలవిడి నియామకాలతో వ్యవస్థలను నాశనం చేశారన్నారు. ఒక టీటీడీలోనే 4వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు సరైన విధివిధానాలు అవసరమన్నారు. కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఔట్ సోర్సింగ్ నియామకాలను సక్రమ పద్ధతికి తీసుకొద్దామని తెలిపారు. స్వర్ణ గ్రామం పేరుతో ఉన్నతాధికారులు పల్లె నిద్ర చేయాలి అని సీఎం ఆదేశించారు. ఉన్నతాధికారులు 3 రోజులు, 2 రాత్రులు పల్లెనిద్ర చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి పల్లెనిద్ర, పల్లె వెలుగు, స్వర్ణ గ్రామం పేర్లు పరిశీలన చేయాలన్నారు. ఇరుగుపొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ ఇచ్చే సంక్షేమ పథకాలు నాలుగు రెట్లు అధికమని చెప్పుకొచ్చారు. ఇంత చేసి సరైన ప్రచారం చేసుకోలేక పోతున్నాం అని కేబినెట్ అనంతరం సీఎం అన్నట్లు-తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కర్మయోగి-ట్రైనింగ్ ప్రోగ్రామ్‌పై కేబినెట్‌లో చర్చించారు. విజన్ 2047పైన మంత్రులతో చర్చించారు. శాఖలకు స్వయంప్రతిపత్తి కల్పించే దిశగా ఆప్కాస్‌ను ఎలా వినియోగించాలి, ఆప్కాస్ పైన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసే యోచనపై క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించినట్లు-తెలుస్తోంది. ఋషికొండ ప్యాలెస్‌ను వినియోగంలోకి ఎలా తీసుకురావాలి అనే అంశంపై చర్చించాలని తెలిపారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఋషికొండ ప్యాలెస్‌ను సందర్శించి అభిప్రాయలు చెప్పాలని మంత్రులతో ముఖ్యమంత్రి అన్నారు.

# అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

• యోధుడు దొడ్డి కొమురయ్య అడుగుజాడల్లో నడవాలి
• సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు హితబోధ




**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 3(నినాదం):** నేటి సమాజంలో మనమంతా స్వేచ్ఛగా బ్రతుకుతున్నామంటే నాటి వీరుల త్యాగాల ఫలితమే అని,వారి త్యాగాలు వెలకట్టలేనివని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు తెలిపారు.గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, కొమరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతర జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికి తెలంగాణ ప్రాంతం నైజాం పాలను కింద ఉండేదని,నాడు ప్రజలు మహిళలు బయట తిరిగే పరిస్థితి లేదన్నారు.అట్టి సమయంలో ఎందరో మహానుభావులు నైజాం అరాచక పాలనకు అంతం పాడారని అన్నారు. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా భూమి కోసం,భుక్తి కోసం,విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. అట్టి తెలంగాణ సాయుధ పోరాటంలో ఉమ్మడి నల్గొండ నేటి జనగామ జిల్లా కడవేండి గ్రామంలో 19 సంవత్సరాలకే దొడ్డి కొమురయ్య పాలిత ప్రజలను వేధిస్తున్న భూస్వాములను, పెత్తందారులను ఎదురించి, బలహీన వర్గాల ప్రజల కోసం తొలి అమరుడయ్యాదని చెప్పారు. స్వాతంత్రం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడి స్వాతంత్రం సాధించారు.అలాంటి మహనీయుల చరిత్ర మనతో పాటు రాబోయే తరాలు తెలుసుకోవాలని,వారి అడుగు జాడల్లో నడవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమం లో డిఆర్డివ పిడి వివి.అప్పారావు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్,డిడబ్ల్యూఓ నరసింహారావు,సంక్షేమ అధికారులు లత,శంకర్, జగదీశ్వర్ రెడ్డి,ప్రజా సంఘాల నాయకులు వజ్జే వీరయ్య యాదవ్,డాక్టర్ రామ్మూర్తి యాదవ్,పోలేబోయిన నరసయ్య,పుల్లయ్య అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం



**సూర్యాపేట, ఏప్రిల్ 3 (నినాదం):** ప్రజా సౌకర్యార్థం ఎండాకాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మండల తహసిల్దార్ శ్రీ హరి కిషోర్ శర్మ అన్నారు.మేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేడి నరసమ్మ జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజల దహార్తిని తీర్చేందుకు తన తల్లి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగినదని,ఇట్టి చలివేంద్రాన్ని కార్యాలయానికి వచ్చే ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడి ముత్తయ్య, మేడి కృష్ణ,ఎంపీడీవో హాసీం, ఎస్సై శ్రీకాంత్ గౌడ్,రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత భూపతి రాములు, డిప్యూటీ తహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్,ఎంపీఓ రాజేష్ గౌడ్, వెంకటాచారి,తదితరులు ఉన్నారు.

# ఉచిత శిక్షణను ఉపయోగించుకోవాలి



**సూర్యాపేట,ఏప్రిల్ 3(నినాదం):** మహిళలు స్వయం ఉపాధి పొందుటకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని 45వ వార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ, సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ సంయుక్త సేవా ఆధ్వర్యంలో ఈ నెల 5 న సూ జిల్లా కేంద్రంలోని ఎంజి రోడ్డులో గల మనీ డెంటల్ హాస్పిటల్ ప్రక్కన గల శ్రీ భగవాన్ ఆయుర్వేదిక్ బిల్డింగ్ లో మహిళలకు టైలరింగ్, ఎంబ్రాయిడరీ,జర్దోసి,ఆరీ వర్క్(మగ్గం) లపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.అందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరింత సమాచార కోసం కల్యాణ్ సెల్: 9618062848, కుక్కడపు బిక్షం సెల్: 9032341944 లను సంప్రదించాలని కోరారు.

## రామానాయుడు స్టూడియోస్‌కు

# షోకాజ్ నోటీసులు

**అమరావతి, ఏప్రిల్3(నినాదం న్యూస్):** విశాఖ పట్నం రామా నాయుడు స్టూడియోలో నివాస స్థలాల అంశంపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నివాస స్థలాలుగా మార్పు చేయాలని తలపెట్టిన 15.17 ఎకరాల భూ కేటాయింపు రద్దు చేయాలని నిర్ణయించింది. నిర్దేశించిన ప్రయోజనం కోసం ఇచ్చిన భూమిని అప్రయోజనం కోసం వినియోగిస్తే రద్దు చేయాలన్న సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం.. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రామానాయుడు స్టూడియోకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆర్పీ సిసోడియా ఆదేశించారు. తగినంత సమయం ఇచ్చి చర్యలు చేపట్టాలన్నారు. విశాఖలోని రామానాయుడు స్టూడియోలో 2023లో నివాస లే ఔట్ కు కేటాయించిన 15.17 ఎకరాలను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.. కేవలం ఫిలిం స్టూడియో, అనుబంధ అవసరాలకు మాత్రమే వాడాలని 2010లో సురేష్ ప్రొడక్షన్స్ కు మధురవాడ గ్రామ సర్వే నెంబర్ 336లో మొత్తం 34.44 ఎకరాల భూమిని కేటాయించింది.. అయితే, 2023 మార్చ్ లో 15.17 ఎకరాలలో నివాస లే ఔట్ కు ప్లాన్ అనుమతి పొందింది సురేష్ ప్రొడక్షన్స్.. ఫిలిం స్టూడియో అవసరా లకు మాత్రమే వినియోగించాల్సిన భూమిని ఇతర అవసరాలకు వాడటంపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి.. విచారణ చేసి భూ వినియోగ మార్పు హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా నివేదిక అందజేశారు..దీంతో, నిబంధనలు ఉల్లఘించినందుకు ఆ 15.17 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది..

# తిరుపతి-పళని బస్‌సర్వీస్ ప్రారంభం

• పుణ్యక్షేత్రాల సందర్శనకు మంచి అవకాశం
• మంగళగిరిలో ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్



**అమరావతి, ఏప్రిల్3(నినాదం న్యూస్):** తిరుపతి- పళని బస్సు సర్వీసును డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభోత్సవం చేశారు. భక్తుల అవసరాలను అర్థం చేసుకున్నాను.. అందుకే తిరుపతి-పళని బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నాం అన్నారు.. మంగళగిరి జనసేన కార్యాలయంలో తిరుపతి - పళని బస్సు సర్వీస్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు.. ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరుకాగా.. ఈ కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎండీ ద్వారకా తిరుమలరావు పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వేద ఆశీర్వచనం చేశారు వేద పండితులు.. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. మురుగన్ ఆలయాల సందర్శనలో భాగంగా పళని ఆలయానికి వెళ్లినప్పుడు కొందరు భక్తులు తిరుపతి బస్సు కావాలని విజ్ఞప్తి చేశారు.. భక్తుల విజ్ఞప్తి మేరకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లగానే ఆమోదించారు.. తిరుపతి - పళని బస్సు సర్వీస్ ప్రారంభించటం ఆనందకరంగా ఉందన్నారు.. మురుగన్ భక్తుల కోరిక బలీయంగా ఉంది కాబట్టే అనుకున్న అర గంటలోనే శాంక్షన్ వచ్చింది.. ఇది భక్తులకు చాలా సౌకర్యంగా ఉంటుంది.. ఎంతో కాలంగా పళని వాసులు తిరుపతి బస్సు సర్వీస్ కోసం ఎదురు చూశారు.. ఫిబ్రవరిలో నేను వెళ్లిన సమయంలో భక్తుల అవసరాలను అర్థం చేసుకుని బస్సు ఏర్పాటు చేశాం అన్నారు.. కొత్త సర్వీస్ తో ప్రయాణ సమయం తగ్గుతుంది.. ఈ బస్సుతో సమీప ఆలయాలు కూడా సందర్శించవచ్చు.. ఈ బస్సు వల్ల రెండు ప్రాంతాల భక్తులకు ఉపయోగకరంగా ఉంటు-ంది.. బస్సు సర్వీస్ కు తోడ్పడిన సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్..ధన్యవాదాలు తెలిపారు.

# పవన్‌కల్యాణ్‌తో నాగబాబు భేటీ

• అన్నకు శుభాకాంక్షలు తెలిపిన తమ్ముడు



**అమరావతి, ఏప్రిల్3 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను గురువారం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలో వీరిద్దరూ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అయితే, ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత నాగబాబుకు డిప్యూటీ సీఎం పవన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, ఇటీవల ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన కొణిదెల నాగబాబు.. ఏప్రిల్ 2వ తేదీ నాడు ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం నాడు మధ్యాహ్నం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబుకు మెగాస్టార్ చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ విధాన పరిషత్ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన తమ్ముడు నాగబాబుకి అన్నయ్య, వదిన ఆత్మీయ అభినందనలు, ఆశీస్సులు తెలియజేస్తున్నామని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

# బెల్టుషాపులు, సారాపై ఉక్కుపాదం..

• అధికారులకు మంత్రి కీలక ఆదేశాలు

**అమరావతి, ఏప్రిల్3 (నినాదం న్యూస్):** ఏపీలో బెల్ట్ షాపులు, నాటు సారాపై ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. నాటు సారాను నియంత్రించాల్సిందేనని నిర్ణయించింది. ఇందుకోసం నూతన ట్రాక్ అండ్ ట్రేస్ వ్యవస్థను తీసుకురావాలనే యోచనలో ఉంది. బెల్ట్ షాపులు, సారా నియంత్రించేందుకు నీరా సొసైటీలు, తాటి ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని, ఇందుకోసం కమిటీని ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు ఎక్సైజ్ అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో కొత్త డిపోల ఏర్పాటుపై ప్రతిపాదనలు రెడీ చేయాలని సూచించారు. అలాగే డీ అడిక్షన్ కేంద్రాలతో పాటు కొత్త బ్రాండ్ల పరిచయం, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలు వంటి వాటిపైనా ఆదేశాలు జారీ చేశారు. వచ్చే నెల 1కల్లా కృష్ణా జిల్లాను నాటు సారా రహితంగా తీర్చిదిద్దాలన్నారు. టెక్కలి, గుడివాడ, రాయచోటిలో మద్యం డిపోలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నీరా ఏర్పాటుపై పొరుగు రాష్ట్రాల్లో అధికారులతో అధ్యయనం చేయిస్తామని తెలిపారు.

# కలెక్టర్ సాక్షిగా ప్రోటోకాల్ ఉల్లంఘన

- ప్రభుత్వ కార్యక్రమం వేదికపై కుర్చీలలో కాంగ్రెస్ నాయకులు
- సీట్లు లేక వేదిక ప్రక్కన నిలబడిన ఆఫీసర్లు
- అధికారుల తీరుపై విమర్శలు




**మంగపేట, ఏప్రిల్ 03 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతల చేష్టలు, అధికారుల తీరు పలు విమర్శలకు తావిచ్చింది. కొంతమంది కాంగ్రెస్ నాయకులు అత్యుత్సాహంతో కలెక్టర్ సాక్షిగా ప్రోటోకాల్ ను విస్మరించారు. ప్రభుత్వ కార్యక్రమం కూడా పార్టీ కార్యక్రమంలా ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో కొంతమంది స్థానిక కాంగ్రెస్ నేతల జోక్యం, అత్యుత్సాహం కారణంగా వేదికపై ఉండాల్సిన అధికారులు వేదిక ప్రక్కన నిలబడాల్సిన పరిస్థితి. ఇందుకు సంబంధించి వివరాలు. గురువారం మండలంలోని కమలాపురం అంబేద్కర్ కాలనీలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. రాష్ట్ర మంత్రి సీతక్క ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తహసీల్దార్ తోట రవీందర్ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, డిసిఎస్ఓ డిఎం రాంపతి, మంగపేట ఎంపీడీఓ భద్రు నాయక్ తదితరులను వేదిక పైకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులను తహసీల్దార్ తోట రవీందర్ వేదికపైకి ఆహ్వానించక పోయినప్పటికీ వారు వేదిక పైకి ఎక్కి అధికారులకు కేటాయించిన సీట్లలో వారే కూర్చుని ప్రోటోకాల్ ని ఉల్లంఘించారు. కాంగ్రెస్ నాయకులు వేదికపై కుర్చీలలో దర్జాగా బైటాయించడంతో గత్యంతరం లేని అధికారులు సామాన్య ప్రజల వలే వేదిక ప్రక్కన నిలబడాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల చొరవ, అతి, హడావిడి చూస్తుంటే అధికారులు కూడా ఆ పార్టీ నాయకులకు దాసోహం అయ్యారా లేక కక్కలేక మింగ లేక ఏం చేయలేని స్థితిలో అధికార పార్టీ నాయకుల విజ్ఞతకే వదిలేసి మౌనంగా ఉండిపోయారా అని విపక్షాలకు చెందిన వారు చర్చించుకోవడం వినిపిస్తోంది.

## దొడ్డి కొమురయ్య వారసత్వాన్ని కొనసాగించాలి...

- సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు సాంబయ్య

**ములుగు ప్రతినిధి, (నినాదం):** భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసి అమరుడైన దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి వారసత్వాన్ని కొనసాగించాలని సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏషబోయిన సాంబయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో జిల్లా అధ్యక్షులు. పోరిక శ్యామల్ నాయక్ అధ్యక్షతన జరిగిన సామాజిక న్యాయ వేదిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కడవెండి గ్రామంలో విశ్నూర్ రామచంద్రారెడ్డి అతని తల్లి జానకమ్మ అగడాలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమానికి చేయూత అందించిన దొడ్డి మల్లయ్య కొమురయ్య నల్ల నరసింహ రెడ్డి వారి నేతృత్వంలో బాంచన్ బతుకులు మాకొద్దు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం కోసం పోరాటంలో బాగంగా జరిగిన ర్యాలీపై జానకమ్మ గుండాలు జరిపిన కాల్పులలో మొదటి వరుసలో నిలిచిన దొడ్డి కొమురయ్య తుపాకి తూటాకు బలైన వీరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు అప్పటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎర్రజెండాలు ఎగురవేసిన గ్రామం కడవెండిలో మొదటి తొలి అమరుడు దొడ్డి కొమురయ్య నాయకత్వంలో ప్రజలు తిరుగబడి బానిస బతుకులు మాకొద్దు అంటూ విష్ణూర్ దొర రాంచంంద్రా రెడ్డి జానకమ్మలని తరిమి కొట్టినట్లుగా కుల సంఘాలన్ని కలిసి అగ్రకులాలకు వ్యతిరేకంగా దళిత బహుజన రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోర్ రాజన్న, జిల్లా ఉపాధ్యక్షులు దామే రూప్పుల మధు స్వామి, ఎల్హెచ్పీఎస్ బాలాజీ నాయక్ , తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కోరే రవి యాదవ్, జిల్లా అధ్యక్షులు మాదం సాగర్ యాదవ్, ఎల్హెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు పాల్తీయ శ్యామ్ నాయక్, పేరుక సంఘం నాయకులు పెట్టం మల్లికార్జున్, బాలుగు ఐలయ్య, మామిడి నటరాజ్, నాయకపోడు సంఘం బొల్లెం సారయ్య, మున్నూరు కాపు సంఘం నాయకులు సంజీవ రావు, బీట్ల కొమురయ్య తది తరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...

**ములుగు ప్రతినిధి, (నినాదం):** తాడ్వాయి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజు అందజేశారు. రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు గురువారం బాధితులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీరెల్లి మాజీ సర్పంచ్ బెజ్జూరి శ్రీనివాస్ , ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న, దాసరి శివ, తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, మండల నాయకులు బండారి చంద్రయ్య , కుర్రి పోశాలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సన్నబియ్యం పంపిణీ దేశానికి ఆదర్శం

- శాసనసభ్యులు కాలే యాదయ్య




**చేవెళ్ల, ఏప్రిల్ 03(నినాదం న్యూస్):** పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మునిసిపాలిటీ పరిధిలోని ఊరెళ్ళ గ్రామంలో చౌక ధరల దుకాణంలో తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీని చేసిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం షాబాద్ మండలం ఆస్పల్లిగూడ గ్రామం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ గ్రామం, శంకర్ పల్లి పట్టణంలో చౌక ధరల దుకాణంలో రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీని చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నిరు పేదల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ కొత్త పథకానికి శ్రీకారం చుట్టిందని, సన్న బువ్వతో పేదోడి కడుపు నింపాలనే సంకల్పంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ దేవర వెంకటరెడ్డి ముడుమ్యాల పిఎసిఎస్ గోనె ప్రతాపరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, జనార్ధన్ రెడ్డి ఆగి రెడ్డి మర్పల్లి కృష్ణారెడ్డి మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి పడాల రాములు టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ శ్రీనివాస్ గౌడ్ పడాల జనార్ధన్ మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు జడ్పీటీసీలు వార్డ్ మెంబర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భర్తను హత్య చేయించిన భార్య




- వీడిన ప్రభుత్వ ఉద్యోగి హత్య కేసు మిస్టరీ
- భార్య, ప్రియుడిని అరెస్టు చేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్ ):** మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బోరింగ్ తండా సమీపంలో జరిగిన ఉద్యోగి హత్య మిస్టరీ వీడింది. భర్తను ప్రియుడితో కలిసి భార్య హత్య చేయించినట్లు పోలీసులు నిర్ధారించారు. గురువారం సాయంత్రం జిల్లా ఎస్పీ నిందితుల అరెస్టు చూపి, మీడియాకు వివరాలు వెల్లడించారు. పార్థసారథి, తాటి స్వప్న భార్యాభర్తలు భద్రాచలంలో నివాసం ఉంటున్నారు. పార్థసారధి మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లిలోని గురుకుల పాఠశాలలో ఉద్యోగం చేస్తున్నాడు. అయితే, స్వప్నకు ప్రభుత్వ టీచర్ వెంకట విద్యాసాగర్ అనే వ్యక్తికి వివాహేతర సంబంధం ఉంది. పెద్ద మనుషుల సమక్షంలోనూ పలుమార్లు పంచాయితీలు నిర్వహించారు. దీంతో భార్యాభర్తల మధ్య గొడవలు జరుతున్నాయి. గవర్నమెంట్ ఉద్యోగం చేస్తున్న భర్త పార్థసారథి అస్తమానం భార్య స్వప్నను అనుమానిస్తూ వీడియో కాల్స్‌లో ఇబ్బంది పెడుతుండగా తనని అడ్డుతప్పించాలని నిర్ణయించుకుంది. స్వప్న వెంకటవిద్యాసాగర్, వినయ్ కుమార్, శివశంకర్, వంశీ సహాయంతో పార్థసారథిని హత్య చేయుటకు ఐదు లక్షల రూపాయలు సుపారిగా ఇచ్చుటకు ఒప్పుకున్నారు. సాగర్ ఉగాది సెలవులకు మార్చి 28వ తేదీన కొత్తగూడెం వచ్చి అక్కడ నుండి మరల మార్చి 31వ తేదీన తిరిగి డ్యూటీ జాయిన్ అవ్వడం కోసం దంతాలపల్లి బయలుదేరాడు. ఈ విషయమును పార్థసారథి భార్య స్వప్న, సాగర్ కు ఫోన్ ద్వారా తెలియపరచగా అదే విషయాన్ని సాగర్ ఒక కారు, కొంత సొమ్మును ఇచ్చి హత్య చేయుటకు పంపాడు. వారు వచ్చి మహబూబాబాద్ దాటిన తర్వాత బోరింగ్ తండా సమీపంలో పార్థసారధిని హత్య చేశారు. పార్థసారథి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు తాటి స్వప్న, వెంకట విద్యాసాగర్ ను అదుపులోకి విచారించగా నేరం ఒప్పుకున్నారని, వారిని అరెస్ట్ చేశామని ఎస్పీ తెలిపారు. మిగిలిన వారి కోసం పోలీస్ బృందాలు వెతుకుతున్నాయి. నిందితులు తాటి స్వప్న గృహిణి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం జగదీష్ కాలనీ, సొర్లాం వెంకట విద్యాసాగర్ (నెల్లిపాక గ్రామం, ఏటపాక మండలం, అల్లూరిసీతారామరాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్) అరెస్టు చేశారు. కాగా, మిగతా నిందితులు వినయ్ కుమార్, శివ శంకర్, వంశీ, కుసం లవరాజ్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను అరెస్టు చేయడంలో ప్రతిభచూపిన మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వాయ్య, బయ్యారం సిఐ రవికుమార్, గూడూర్ సిఐ సూర్యప్రకాష్, ఎస్బీ సిఐ చంద్రమౌళి, సీసీఎస్ సీఐ హాతీరాం, మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక, గూడూర్ ఎస్సై గిరిధర్ రెడ్డి, కేసముద్రం, బయ్యారం, కురవి ఎస్సైలను, ఐటీ కోర్ స్టాఫ్‌ను ఎస్పీ అభినందించినారు.

## పేలుడు పదార్థాలు, పేల్చే పద్ధతులపై అవగాహన

- రెండు రోజుల సాంకేతికత మార్పిడి కార్యక్రమంలో వక్తలుగా పరిశ్రమ-విద్యా నిపుణులు



**జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'గనులు-క్వారీ పరిశ్రమ కోసం మౌలిక సదుపాయాలు, పేలుడు పదార్థాలు, పేల్చే పద్ధతుల'పై మే 9-10 తేదీలలో రెండు రోజుల సాంకేతికత మార్పిడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పేలుడు సాంకేతికతలో పురోగతులు, ఉత్తమ పద్ధతులను అన్వేషించడానికి పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తలు, నిపుణులను ఒకచోట చేర్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ప్రాజెక్టు మేనేజర్లు, బ్లాస్టింగ్ ఇంజనీర్లు, నియంత్రణ సంస్థలు, అమలు చేసే ఏజెన్సీలు, తవ్వకం కాంట్రాక్టర్లు, పేలుడు పదార్థాల తయారీదారులు, ఇన్స్ట్రుమెంటేషన్ నిపుణులు, విద్యావేత్తలు, పరిశోధకులు తదితరులు జ్ఞానాన్ని మార్పిడి చేసుకోవడానికి, అనుభవాలను పంచుకోవడానికి, భారతీయ పరిశ్రమలో బ్లాస్టింగ్ టెక్నిక్ లను మెరుగుపరచడంపై వ్యూహరచన చేయడానికి ఒక ప్రత్యేక వేదికగా ఈ కార్యక్రమం తోడ్పడనుందన్నారు. బ్లాస్ట్ డిజైన్, ఫలితాలలో భూగర్భ శాస్త్రం పాత్రబీ పేలుడు పదార్థాలు, ప్రారంభ పరికరాలలో పురోగతిబీ ఉపరితరం-భూగర్భ తవ్వకాల కోసం బ్లాస్ట్ డిజైన్‌బీ బ్లాస్ట్ ఫలితాల అంచనాబీ బ్లాస్టింగ్-ఉపశమన వ్యూహాల యొక్క పర్యావరణ ప్రభావాలుబీ బ్లాస్ట్ నష్టం- ముందస్తు అంచనా-నియంత్రణ చర్యలుబీ నీటి కింద బ్లాస్టింగ్ టెక్నాలజీబీ పట్టణ వాతావరణంలో బ్లాస్టింగ్ పద్ధతులు అనే అంశాలపై ఈ నిపుణుల మార్గదర్శనం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత నిపుణులు రిసోర్స్ పర్సన్లుగా పాల్గొంటారని, వారిలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వేదాల రామ శాస్త్రిబీ బెంగళూరులోని జాతీయ రాక్ మెకానిక్స్ సంస్థ పూర్వ డైరెక్టర్ డాక్టర్ హెచ్.ఎస్. వెంకటేష్‌బీ ఎన్ఐటీ రూర్కెలా ప్రొఫెసర్ సింగం జయంతుబీ వారణాసిలోని ఐఐటీ-బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సంజయ్ శర్మబీ నాగపూర్ లోని సీఎస్ఐఆర్-మైనింగ్-ఇంధన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం. రాములుబీ నాగపూర్ విశ్వేశ్వరయ్య ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ ఎన్.ఆర్. థోటే తదితరులు పాల్గొంటారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గనులు, క్వారీ పరిశ్రమలలో అత్యాధునిక పరిణామాలపై లోతైన అవగాహన పొందడానికి, బ్లాస్టింగ్ టెక్నాలజీ ఆవిష్కరణల గురించి తెలుసుకోవడానికి ఒక విలువైన అవకాశంగా అభివర్ణించారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు, ఇతర వివరాల కోసం డాక్టర్ జి. జ్యోతికుమారిని 97019 28209ను సంప్రదించాలని, jganta@gitam.eduకు ఈ-మెయిల్ చేయాలని, లేదా వెబ్ లింక్ https://forms.gle/bcdoyFpJfNLLgj9G6. ను సందర్శించాలని సూచించారు.

## ఊరుకొండ ఘటనలో నిందితుల రిమాండ్

- ఫాస్ట్రాక్ కోర్టు ద్వారా విచారణ
- వివరాలు వెల్లడించిన ఎస్పీ వైభవ్ గైక్వాడ్

**మహేశ్వరం, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఊరుకొండ మండలంలోని ఊరుకొండపేటలో ఈనెల 29న వివాహితపై జరిగిన సామూహిక లైంగికదాడి ఘటనలో ఏడుగురు నిందితులను పోలీసులు రిమాండ్ కు తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ కల్వకుర్తి లో మీడియా సమావేశంలో వెల్లడించారు. 29న కుటుంబ సభ్యులతో కలిసి ఆంజనేయస్వామి దేవాలయానికి వచ్చిన బాధిత మహిళ.. ఆ తర్వాత కాలకృత్యాల కోసం సమీప ప్రాంతానికి వెళ్లిందన్నారు. అది గమనించిన నలుగురు దుండగులు ఆమెను లాక్కెళుతుండగా వెంట ఉన్న బంధువు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో అతన్ని చెట్టుకు కట్టేశారని తెలిపారు. తర్వాత ఆమెపై ఆ నలుగురితోపాటు మరో ముగ్గురు కలిసి లైంగికదాడి చేశారన్నారు. వివాహిత, బంధువు వద్ద ఉన్న రూ.6 వేల నగదు తీసుకున్నారని చెప్పారు. విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తామంటూ వారిని బెదిరించారన్నారు. దాంతో భయ పడిన బాధితులు మరుసటి రోజు కాకుండా సోమవారం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఎస్ఐ కృష్ణదేవరాయ, సిబ్బంది కేసు దర్యాప్తు చేశారన్నారు. సీసీ కెమెరాలో రికార్డు అయిన చిత్రాల ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్టు చేశామన్నారు. నిందితులందరూ 20 నుంచి 28 ఏండ్ల వయస్సు వారేనని, వారిలో ఇద్దరికి మాత్రమే వివాహం అయిందని తెలిపారు. నిందితులపై లైంగిక దాడి, దోపిడీ తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు ఎస్పీ వెల్లడించారు. నిందితులు ఏడుగురు ఊరుకొండపేట గ్రామానికి చెందిన వారేనని, మహేష్ గౌడ్, హరీష్ గౌడ్, అంజిగౌడ్, మట్ట ఆంజనేయులు గౌడ్, మణికంఠ గౌడ్, సాదిక్ బాబా, ఎల్లికట్ట కార్తీక్ గౌడ్ను రిమాండ్కు తరలించామని అన్నారు.

## మాత, శిశు సంరక్షణ కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలి

- ఐద్వా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని మాతా, శిశు సంరక్షణ కేంద్రంలో సౌకర్యాలను మెరుగుపరచాలని, టీచర్స్ కాలనీలో ఉన్న హాస్పిటల్ ను కొనసాగించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ని కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతా, శిశు సంరక్షణ కేంద్రంలో రేడియాలజిస్ట్ నియామకం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చిన్నపిల్లలకు అవసరమైన స్కానింగ్ యంత్రాలు అందుబాటులో ఉండాలని కోరారు. ఆసుపత్రిలో సిబ్బందిని నియమించి గర్భిణీ స్త్రీలు, శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు కోరారు. ఫిబ్రవరిలో రిలే నిరాహార దీక్షలు చేసిన ఫలితం లేదని, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా తక్షణమే రేడియాలజిస్టు ను నియమించి స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేయాలని, అవసరమైన సిబ్బందిని నిర్మించాలని వారు కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ అధ్యక్షు, కార్యదర్శులు గద్వాల సాయిలీల, ఎ.లక్ష్మి, కోశాధికారి కవిత, సహాయ కార్యదర్శి ఉమా తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మరువలేనిది

- తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు యంఏ.ఖాదర్ పాష



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 3(నినాదం న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మరవలేనిదని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు యంఏ.ఖాదర్ షాష కొనియాడారు. గురువారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమురయ్య ముఖ్య భూమిక పోషించాడని గుర్తు చేశారు. ఇటువంటి గొప్ప త్యాగధనులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కులను కాపాడడం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప వ్యక్తి దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతులు అధికారికంగా నిర్వహించడం గొప్ప అభినందనీయమని, పోరాట గాథలు భవిష్యత్తు తరాలు తెలుస్తుంటాయన్నారు. ప్రతి ఒక్కరూ దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డ్యాం నిర్మాణాల వల్ల కరువుకు చెక్ పెట్టవచ్చు

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** చెక్ డ్యాం ల నిర్మాణాల వల్ల కరువుకు చెక్ పెట్టవచ్చని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం గోడగర్ పల్లె గ్రామంలో వాటర్ షెడ్ కార్యక్రమంలో అధిక చెక్ డ్యాములను నిర్మించారు. గురువారం చెక్ డ్యాముల పనితీరును చిన్నారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ 2002, 2003 సంవత్సర కాలంలో ఈ ప్రాంతం తీవ్ర కరువుకు నిలయంగా ఉండేదని, ఈ ప్రాంత రైతన్నలు వేరే ప్రాంతాలకు వలసలు వెళ్లే వారని అన్నారు. నేను గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి గా ఉన్న సమయంలో ఈ ప్రాంతంలో ఎక్కువ బోర్లను వేయించామని కానీ వాటర్ సోర్స్ లేక పోవడంతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఈ ప్రాంతనాయకులు హనుమంతరావు, నేను ఈ ప్రాంతంలో వాటర్ షెడ్ కార్యక్రమం ద్వారా గ్రామంలో కురిసే ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టేందుకు ఎక్కువ చెక్ డ్యాములను నిర్మించామని అన్నారు. చెక్ డ్యామ్ లల్లో నీరు నిల్వ ఉండడం ద్వారా భూగర్భ జలం పెరిగి ఈ ప్రాంత రైతులు నేడు సంవత్సర కాలంలో మూడు పంటలు పండించుకుంటూ లాభాలు పొందుతున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో అల్లం, బంగాళదుంపలు, జొన్న, మొక్కజొన్న పంటలు ఎక్కువగా పండిస్తున్నారని అన్నారు. ఒకప్పుడు ఈ ప్రాంతాన్ని చూస్తే బాధ కలిగేదని కానీ ఇప్పుడు ఈ ప్రాంతాన్ని, ప్రజలను చూస్తే చాల సంతోషంగా ఉందని అన్నారు. ఆనాడు ఆ ప్రాంత అభివృద్ధికి సహకరించినందుకు గ్రామ ప్రజలు, రైతన్నలు చిన్నారెడ్డిని ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, తాహసిల్దార్ కృపాకర్ రెడ్డి, మాసిరెడ్డి, గ్రామ ప్రజలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

## ఆలయానికి ప్రసాద హారతి, గంటా బహూకరణ..



**మహాముత్తారం, ఏప్రిల్ 03(నినాదం):** మహాముత్తారం మండలం బోర్ల గూడెం గ్రామంలో ప్రసిద్ధ దేవాలయం శ్రీ శ్రీ శ్రీ బాలాజీ, హేమసాత్ మహారాజ్ దేవాలయానికి రూ.20వేల విలువ చేసే ప్రసాద హరతి, గంటను వితరణ చేశారు. బోర్ల గూడెం గ్రామానికి చెందిన మానియా తండా కుల పెద్ద లావుడియా లక్ష్మీరాంసింగ్ నాయక్ చేతుల మీదగా ఆయన కుమారుడు కోడలు లావుడియా దీపిక రాజన్న దేవాలయ పూజారి రామ్ మహారాజుకు అందజేశారు. గురువారం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, శ్రీశ్రీశ్రీ బాలాజీ హేమసాత్ మహారాజ్ జగదాంబ మాత రాము సాత్ మహారాజ్ భోగ బండారు జాతర అంగరంగావైభవంగా నిర్వహించి దేవతలకు ప్రసాదం సమర్పించారు. ఈ పూజా కార్యక్రమం సందర్భంగా ప్రసాద హరతి, గంటను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ బాలాజీ సమాసత్ మహారాజ్ ప్రధాన పూజారి శ్రీరామ్ మహారాజ్, పూజారి వెంకటేశ్వర చారి, గ్రామ పెద్దలు అజ్మీరా ఫుల్ సింగ్ నాయక్, రాజారామ్ నాయక్, ముకులోతు సీతునాయక్, భానోతురాజు నాయక్, భక్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మంగపేట, ఏప్రిల్ 03 ( నినాదం న్యూస్ ) :** గురువారం మండలంలోని పలు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో రబీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మండలంలోని రమణక్కపేట, తిమ్మంపేట, గంపోనిగూడెం, కమలాపురం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ధాన్యాలను కొనుగోలు చేసే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ బాలస్వామి, ఐకెపి ఏపిఎం అప్పారావు, సిసిలు జనార్ధన్, మల్లీశ్వరి, తార, కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధికి ధరఖాస్తుల ఆహ్వానం...

**ములుగు ప్రతినిధి, (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి రాజీవ్ యువ వికాసం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పొందేందుకు జిల్లాలోని దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలని మహిళా ,శిశు , దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి కే.శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో దరఖాస్తు చేసుకోను దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ అమలులో ఉందని, దివ్యాంగులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని లోన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మొత్తం కేటాయించిన యూనిట్లలో దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ అమలవుతుందని, ఈ అవకాశం ఏప్రిల్ 14 వరకు పొడగించడం జరిగిందన్నారు. ఆసక్తి గల ప్రతి ఒక్క దివ్యాంగులు రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

# సన్న బియ్యం పంపిణీలో డీలర్లు పారదర్శకత అవసరం

**ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోండి**

**మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్**





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఏప్రిల్03,(నినాదం న్యూస్):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పంపిణి పథకాన్ని లబిదారులందరు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు పేర్కొన్నారు. గురువారం శామీర్‌పేట మండల పరిధిలో గల రేషన్ దుకాణం షాప్ నెంబర్ 3312025 లో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను ఇంచార్జీ సివిల్ సప్లయ్ అధికారి డీఎస్ఓ సుగుణబాయ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. శామీర్‌పేట రేషన్ షాప్ పరిధిలో ఎంత మంది లబ్దిదారులు వున్నారు. రేషన్ సరుకులు సరఫరా ఎంత అవుతున్నాయి, క్రమం తప్పకుండా నెలవారిగా ఎంత మంది లబ్దిదారులు రేషన్ సరుకులు తీసుకుంటున్నారు, సరుకుల వివరాలను సంబంధిత రిజిష్టర్లలో నమోదు చేస్తున్నారా లేదా అని క్షుణ్ణంగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే బియ్యం పంపిణీ నిర్వహిస్తున్న ఫింగర్ ప్రింట్ స్కానర్‌ను, స్కానర్ రశీదులను , తూకాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్దిదారుడికి సన్న బియ్యాన్ని అందించాలన్న చారిత్రాత్మక పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి రేషన్ కార్డుదారు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోని లబ్దిపొందాలని సూచించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుండగా కార్డుదారులు రేషన్ దుకాణాల వద్దకు వచ్చి తీసువెళ్లాలన్నారు. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, సన్నబియ్యం పంపిణీలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని డీలర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూడి తహశీలార్లు సంయుక్త, సృతి, సంబంధిత అధికారులు, డీలర్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సి యు భూముల వేలం విరమించుకోవాలి.



**చేవెళ్ల ఏప్రిల్ 03 (నినాదం న్యూస్):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఖండిస్తూ, భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో నిరసన తెలిపి దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ క్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవేళ మహేందర్ పిలుపు మేరకు చేవెళ్ల బీజేవైఎం ఆధ్వర్యంలో చేవెళ్ల చౌరస్తాలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ భూములను, పర్యావరణాన్ని, విద్యార్థుల హక్కులను కాపాడే దిశగా ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేసింది. ప్రభుత్వ నిరంకుశ విధానాలను తిప్పికొట్టే వరకు నిరసనలు కొనసాగుతాయని మండిప డ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంకుశ విధానాలను తీవ్రంగా ఖండిస్తూ, ప్రభుత్వం విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని, పోలీసులు నిర్భందంగా వ్యవహరించకుండా చర్యలు తీసుకోవాలని బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుండె గణేష్ బిజెపి మండల అధ్యక్షులు అనంతరెడ్డి, మల్గారి డాక్టర్ వైభవ్ రెడ్డి బండారి చంద్రశేఖర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రాజ మల్లేష్, శివకుమార్, ప్రవీణ్, భాస్కర్, శ్రీకాంత్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, మల్గారి మధుకర్ రెడ్డి బిజెపి నాయకులు బర్ల కృష్ణ, కుంచం శ్రీనివాస్, శివ శంకర్ గౌడ్,నితీష్ రెడ్డి, శివ కుమార్ గౌడ్, రిషికేష్, రాజు, మైసూరా రెడ్డి, వెంకటేష్, చాకలి శ్రీనివాస్, మహేష్ ,సాయి శ్రీరాములు,శ్యామ్,కిరణ్ మరియు అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ సాధన కరపత్రాలు ఆవిష్కరణ

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 03(నినాదం న్యూస్):** సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ కరపత్రా లను సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యంరావు గురువారం ఆవిష్కరించారు.సుల్తానాబాద్ రైస్ మిల్ ఆపరేటర్ల సమావేశం నిర్వహించారు.ఈ కా ర్యక్రమానికి ముఖ్యఅ తిథిగా హాజరై ఆయన మా ట్లాడుతూ సమాజంలో అన్ని రకాల దోపిడీ, అణి చివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి, వీటి నుం డి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారీ స మాజానికి ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గ రాజ్యా న్ని స్థాపించాలనే లక్ష్యంతో సిఐటియు పనిచేస్తు న్నదని అని అన్నారు.అందులో భాగంగా ఏప్రిల్ 6న కార్మిక ఉద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదీవే వర్ధంతి నుండి ఏప్రిల్ 14 న భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక ఉద్యమ కారుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వర కు సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ చేయా లని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 10న శ్రామిక మహి ళా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన ఉద్యమ నేత విమల రణదీవే జయంతి, ఏప్రిల్ 11న భారతీయ సామాజిక సంఘసంస్కర్త జ్యోతి రావు పూలే జయంతి నిర్వహిం చాలని, ఈ క్యాం పెయిన్ సందర్భంగా సమకాలిన పరిస్థితుల్లో భారత రాజ్యాంగం- అంబేద్క ర్-కార్మిక వర్గ కర్తవ్యం" అనే అంశంపై సదస్సులు, సెమినార్లు జిల్లా,పట్టణ, మండల కేంద్రాల్లో నిర్వహిం చాలని, ఏప్రిల్ 8, 9, 10 తేదీల్లో సామాజిక ఉద్యమ సం ఘీభావ నిధిని కార్మికుల్లో, ఉద్యోగుల్లో విరివిగా సేకరించాలని అన్నారు. ఏప్రిల్ 13న జిల్లా కేంద్రా ల్లో సామా జిక న్యాయ సాధన బైక్ ర్యాలీలు నిర్వ హించాలని, ఏప్రిల్ 14న సిఐటియు అనుబంధ సంఘాలు అన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయం తిని ఘనంగా జరపాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమా వేశంలో రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ అధ్య క్ష, ప్రధాన కార్యదర్శులు తాండ్ర అంజయ్య, నౌండ్ల బ్రహ్మచారి, నాయకులు విలాస్,రాము, శీను, వీర గోని కిరణ్ గౌడ్,మొండయ్య, ప్రశాంత్,యాకూబ్, రాజు, సుధాకర్ రావు, మహేష్, రాజమౌళి, మల్లే ష్,సతీష్, కుమార్,యాకుబ్ ,శ్రీకాంత్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లు రద్దు చేయాలి

**మే 20న టోకెన్ సమ్మె విజయవంతం చేయాలి**

**ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య**



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)** కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన 4 లేబర్ కోడ్ లు వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య డిమాండ్ చేశారు. గురువారంసింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్కే-7 గనిలో జరిగిన గేట్ మీటింగ్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, 44 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కోడ్ లుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు మే 20న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సింగరేణిలో కూడా ఒక్కరోజు టోకెన్ సమ్మె జరుగుతుందని కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు. దేశంలో కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులు 44 కార్మిక చట్టాలను నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం వాటిని రద్దు చేసి నాలుగు కోడ్ లు గా మార్చి ఏప్రిల్ నుండి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక చట్టాలను రద్దు చేయెుద్దని డిమాండ్ చేస్తూ దేశంలో అన్ని కార్మిక సంఘాలు కలిసి మే 20 నా దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని పేర్కొన్నారు. అందులో భాగంగా సింగరేణిలో కూడా దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. దేశానికి ఆదాయం అనుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని దీనివలన దేశ ప్రజలకు కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. సింగరేణి సంస్థలో ఉన్న సమస్యల పరిష్కారం కొరకు ఓపెన్ కాస్ట్ లలో బొగ్గు తీసే పనిని కాంట్రాక్టర్లకు ఇవ్వద్దని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లందు, కోయగూడెం ఓసిపిని సత్తుపల్లి ఓసీలను ప్రైవేటు వారికి ఇచ్చిన వాటిని వెంటనే రద్దు చేయాలని సింగరేణికే ఇవ్వాలని తాడిచర్ల 2, భూపాలపల్లి, వెంకటాపూర్ 2 గనులను వేలం వేయకుండా సింగరేణి ఇవ్వాలని మణుగూరు ఓసి టు ను ఎక్స్టెన్షన్ చేయాలని గోలేటి 1, మాదారం వన్ గనులు ప్రారంభించాలని సింగరేణి యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశంలో అంగీకరించిన డిమాండ్లను వెంటనే అమలు చేయా లని తదితర హక్కుల కోసం గుర్తింపు సంఘం తో పాటు అన్ని కార్మిక సంఘాలను కలిసి కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ మే 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కె బాజీ సైదా బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, నాయకులు అఫ్రోజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# మా మొర ఆలకించని పాలకులు

**వర్షం పడితే మిర్జాలగూడ కాలనీల ప్రజల తప్పని అవస్థలు**

**రోడ్లు నాళాలు కబ్జా చేసి నిర్మాణాలు..**

**చిన్న వర్షం పడినా కాలనీలు చెరువును తలపిస్తుది**





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్03,(నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజక వర్గం గౌతమ్ నగర్ డివిజన్ మిర్జాలగూడ పరిధి కాలనీల ప్రజలకు వర్షం పడితే అవస్థలే.. నీరు బయటికి వెల్లే దారులు మూసుకుపోయి మ్యాన్ హోల్స్ పొంగి కాలనీలు ముంపుకు గురైతున్న దుస్థితిని ఎదుర్కొంటున్నారు స్థానిక ప్రజలు. పాలకులు మారుతున్నా ఇక్కడి పరిస్థితులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు, నాళాలు కబ్జాలు చేసి బహుళ అంతస్థుల భవనాలు యథేచ్ఛగా వెలుస్తున్నా పట్టించుకునే వారు కనిపించరు. అక్రమ సంపాదనకు మరిగిన అధికారులు ప్రజా నాయకులు ముడుపు పుచ్చుకొని కబ్జా కోర్టులకు అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారని కాలనీ సంఘాల నాయకుల ఆరోపణలు ఉన్నాయి. గురువారం కురిసిన వర్షానికి మిర్జాలగూడ చిన్మయ్ స్కూల్ రోడ్డు పై మోకాళ్ళ లోతు నీరు నిలిచిపోయింది. ఎప్పుడు రద్దీగా ఉండే రోడ్డు చినుకు పడితే క్షణాల్లో తమ రోడ్డు చెరువుగా మారుతుందని ఇక్కడి సమస్య పరిష్కారానికి ప్రజా నాయకులకు పట్టింపు లేదని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శ్రీరామ్ కాలనీ వాసులు పలు ఆరోపణలు చేశారు. మాస్టర్ ప్లాన్ లో చిన్మయ్ స్కూల్ రోడ్డు 60 ఫీట్లు.. కానీ అది ఇప్పుడు ఇరవై ఫీట్లు కూడ లేదనిఇక్కడి ప్రజా నాయకులు అధికారుల అండతో కబ్జాలు చేసి నిర్మాణాలు చేశారని చెప్పారు. పై ప్రాంతంగా ఉన్న మహేంద్రా హిల్స్ , వెస్ట్ మల్కాజిగిరి లో చినుకులు పడితే మా కాలనీలు ముంపు గురైతున్నాయి. వర్షపు నీరు బయటికి వెళ్లే పరిస్థితి లేదని స్థానికులు వాపోతున్నారు.ఇక్కడి పరిస్థులపై పాలకులకు మొర పెట్టుకున్నా కనికరం లేదన్నారు. తాము ఎదుర్కొంటున్న పరిస్థితి పై హైడ్రా కమిషనర్ రాంగనాథ్ దృష్టికి తీసుక పోగా ఆయన స్వయంగా వచ్చి పరిశీలించారనితాము ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరామని కాలనీ నాయకులు శ్రీరామ్ పేర్కొన్నారు. ఉన్నత అధికారులు ప్రజా నాయకులు ఇక్కడి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

## సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిదా...

**బిజెపి సీనియర్ నాయకుడుమట్ట పవన్ రెడ్డి**



**జమ్మికుంట, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)** ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కరోనా సమయం నుండి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచి తంగా 5 కిలోల బియ్యాన్ని ప్రతినెలా ఇవ్వడం జరుగుతుం దని, రాబోయే 5 సంవత్సరాల వరకు కూడా ఉచితంగా 5 కిలోల బియ్యాన్ని ఇస్తామని నరేంద్ర మోడి ప్రభుత్వం చెప్పడం జరిగిందని పవన్ రెడ్డి గుర్తు చేశారు. గురువారం ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామంలో రేషన్ షాపు ను మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణా రెడ్డి స్థానిక బీజేపీ నాయకులతో కలిసి సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా పవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ కేంద్రం ఇచ్చే 5 కిలోల బియ్యానికి 1కిలో బియ్యం కలిపి ఇచ్చి మొత్తం వాళ్ళే ఇచ్చినట్టు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని పవన్ రెడ్డి మండిపడ్డారు.ఎ న్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, చెప్పుకోవడానికి చేసింది ఏమిలేక రాష్ట్ర ప్రజల దృష్టిని మరల్చడం కోసం 6 కిలోల సన్న బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పి కాంగ్రెస్ నాయకులు రేషన్ షాపుల కాడికి పోయి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని పవన్ రెడ్డి ఆరోపించారు.దమ్ముంటే కాంగ్రెస్ నాయకులు ఉచిత బియ్యం పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంతో తెలుపాలని సవాలు విసిరారు. కాంగ్రెస్ నాయకుల వ్యవహారశైలి సొమ్మొక్కడిది, సోకొక్కడిది లాగా వుందని చురకంటించారు. ఇప్పటి కైన కాంగ్రెస్ నాయకు అబద్ధపు ప్రచారాలు ఆపి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కొరకు కృషి చేయాలని పవన్ రెడ్డి సూచించారు.లేనట్లయితే రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పవన్ రెడ్డి తోపాటు మండల బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి రమణా రెడ్డి,నాయకులు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,అబ్బిడి తిరుపతిరెడ్డి వట్టపల్లి సంజీవ్, రామంచ సంపత్ మట్ట నారాయణరెడ్డి కొక్కుల దేవేందర్ బుర్ర మల్లయ్య వట్టపల్లి శరత్ చంద్ర బ్రహ్మానందం కుమార్ తదితరులు పాల్గొన్నారు

## హనుమంత రెడ్డి ఆదేశాలతో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)** రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం నిజాంపేట్ మున్సి పల్ కార్పొరేషన్ లోని 10, 11,12 డివిజన్లలో లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాలతో స్థానిక పార్టీ శ్రేణులు నిర్వహించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరా టంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని వివరిస్తారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధానం అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నిం టిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించా లని ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నగేష్ చారి, మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, చిట్ల దివాకర్, రఫియా బేగం, కడియాల ఇందిర, శ్రీనివాస్ రెడ్డి, చౌదరి, ప్రవీణ్, కోలన్ జీవన్ రెడ్డి, కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, జగన్ యాదవ్, ఏలూరు సత్య(నాని), కృష్ణమ రాజు, శ్రీశైలం యాదవ్, మామిళ్ళపల్లి శ్రీనివాస్, విజయ్, వర్మ రాజు,రమేష్, శ్రీనివాస్ రాజు (మీసాలరాజు),లింగాల గంగాధర్, రాజి రెడ్డి, పంగా శ్రీనివాస రావు, ఫణి,ఏను గుల మధుసూ దన్ రెడ్డి,నవీన్, శ్రీనివాస్, విష్ణు, సాయి రాజ్, శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు వర్మ రాజు, చిరంజీవి, వీరబాబు, రాంచందర్ నాయక్,రఘు,వీరబాబు, పితాని శ్రీనివాసరావు,ఎం శ్రీను, మొరంపూడి శ్రీనివాస్,హరియా నాయక్, సాయి, లోకంద్, మురళి కృష్ణ, అరవింద్, తిరుపతి రెడ్డి, ప్రవీణ్ (లడ్డు), కోటేశ్వరి, మౌలేశ్వరరావు,మల్లికార్జున్, నవ్య, సురేందర్, మౌళీశ్వర్, తులసి దాస్, రవీందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, మురళి, హరీష్, ప్రశాంత్ రెడ్డి, అదీ రెడ్డి, లక్ష్మణ్, రాజేందర్, గిరీష్,జీతూ, శ్రీదేవి, యశోద, లక్ష్మి, గౌస్,గిరిజ కుమార్, సునీత, బిక్కన్ షా, కరుణ, నగిన, నాగరాజు యాదవ్, రామానా యుడు, గోలి శ్రీనివాస్, సత్తి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రామ, రాధా, అమరావతి, సరితా, బిక్కన్ షా,సత్య వతి, దేవి, శివ కుమార్, పవన్, సుబ్బు, మొహ్మద్, దినేష్,వెంకట్ రావు యాదవ్, నవీన్, రఘు, వీణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్‌ను అభినందించిన

## మాజీ మంత్రి హరీష్ రావు

**ట్రస్టు ద్వారా నిర్మించిన ఇంటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన హరీష్ రావు**

**ఆరు గ్యారెంటీలు కాదు అరగారంటీలు కూడా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం**

**దమ్ముంటే బందోబస్తు లేకుండా ప్రజల్లో తిరగాలని సవాల్**



**మహేశ్వరం, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)** పేదింటి కలను సహకారం చేసిన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలను మాజీమంత్రి, సిద్దిపేట్ శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తోటు మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి లు అభినందించారు. కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో గత ఏడాది రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఇంటిని గురువారం హరీష్ రావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్టు చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పేద ప్రజలకు తన ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలను కొని ఆడారు. ముున్ముందు తన ట్రస్ట్ పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని సూచించారు. అనంతరం సిరికొండ గ్రామ పంచాయతీ పరిధిలో బోయిన్ గుట్ట తండాలో సేవాలాల్ మహారాజ్, అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం సభలో పాల్గొన్న హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు జరిగారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నంతకాలం అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే హరిగోశలు పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో అరహామీ కూడా నెరవేర్చలేదని పండిపడ్డారు. తెలంగాణ ప్రజలను అనేక హరిగోశలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేస్తే ఇన్ని సమస్యలు ఎందుకు ఉంటాయని ఫైరయ్యారు. ప్రజా పాలనను గాలికి వదిలి తన కుటుంబ ఆదాయాన్ని పెంచుకుంటున్నాడని సూచించారు. దమ్ముం టే రేవంత్ రెడ్డి బందోబస్తు లేకుండా బోయిన గుట్ట తండకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సర్కార్ ది మాయ మాటలు తప్ప చేతలు ఒక్కటి లేదని అన్నారు. ప్రజలను మోసం చేసింది కాకుండా చివరికి దేవుళ్ళను కూడా ఒట్టేసి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీని వాసరెడ్డి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంపాల్ నాయక్ జడ్పిటీసిలు ఉప్పల వెంకటేష్, అనురాధపత్యా నాయక్, విజితా రెడ్డి, మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాల భూములను

## కాపాడుకుందాం

**వన్యప్రాణులను సంరక్షించుకుందాం**

**బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన దిష్టిబొమ్మ దహనం.**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం లాఠీ ఛార్జ్ చేయడాన్ని, మొన్న జరిగిన చలో హెచ్ సి యు కార్యక్రమంలో బీజేవైఎం నాయకుల పట్ల పోలీసుల అతి ఉత్సాహం, విద్యార్థుల పట్ల కర్కాశంగా ప్రవర్తించడం నిరసిస్తూ భారతీయ జనతా యువమోర్చా( బి జె వై ఎం నిరసన కార్యక్రమాలు దిష్టిబొమ్మల దహనం నిర్వహించారు. విశ్వవిద్యాలయం భూములను కాపాడుకో వాలి, పర్యావరణాన్ని, వన్యప్రాణులను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్న అమాయక విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం పట్ల బాధ్యత వహిస్తూ రేవంత్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ బి జె వై ఎం ఆధ్వర్యంలో సూరారం చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి జె వై ఎం అధికార ప్రతినిధి ఒక్కంటి దయాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వరాల మహేష్ కుమార్, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల విజయసాయి, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ కంది శ్రీరాములు, అసెంబ్లీ కో కన్వీనర్ శ్యామ్ కిరణ్, బీజేవైఎం 128 డివిజన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,విజయ్ కుమార్,మణి రాజేష్ రాహుల్ బబ్లు నర్సింగ్ యశ్వంత్ మనీష్ తేజ కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.2.60 లక్షల ఎల్ఓసిని

## అందచేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**జిన్నారం /పటాన్ చెరు ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ కి చెందిన సురేందర్ రావు కుమార్తె కీర్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రెండు లక్షల 60 వేల రూపాయల విలువైన ఎల్ఓసి నీ కీర్తి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాణిక్ ప్రభు, శ్రీ రాములు, రాజన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి ఎండిఆర్ ఫౌండేషన్ అంత్యక్రియలు



**జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్నటువంటి మహిళ పడి ఉండటం చూసి గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మరియు 108 సిబ్బంది వచ్చి పరిశీలించగా మహిళ చనిపోయిందని చెప్పడంతో ఎండిఆర్ ఫౌండేషన్ సభ్యుల సహకారంతో మహిళకు అంబులెన్స్ లో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి గురువారం మహిళకు సంబంధించి ఎవరు రాకపోవడంతో, ఎండిఆర్ ఫౌండేషన్ అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలకు ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజ్ ఆర్థిక సహకారాన్ని అందించారు.

# సత్తుపల్లిలో జై బాబు, జై భీమ్, జై సంవిధాన్



**సత్తుపల్లి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** అఖిలభారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ ప్రజలందరూ జాగ్రతతో ఉండాలని తెలియజేశారు. సత్తుపల్లి పట్టణంలో ప్రజలందరి మధ్య ఎంతో వైభవంగా జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మనం ఇంత స్వేచ్ఛ స్వాతంత్రాలతో ఉన్నామంటే అది రాజ్యాంగం పెట్టిన బిక్ష అని తెలిపారు. దళిత మహిళనైన నేను ఎమ్మెల్యే అయ్యాను. వివిధ పదవుల్లో ఉన్న వాళ్ళందరూ రిజర్వేషన్లని అను భవిస్తూ ఇవాళ రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందారు అంటే అవన్నీ మన రాజ్యాంగం పెట్టిన, రాజ్యాంగం నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తో సాధ్యమైందని తెలిపారు. ఆయన తన జీవితంలో ఎన్నో కష్టనష్టాలకి ఓర్చి, కుటుంబాన్ని త్యాగం చేసి, పట్టుదలతో కాంగ్రెస్ పార్టీ తన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాజ్యాంగాన్ని నిర్మించాలని కొనియాడారు. దేశంలో అధికారంలో ఉన్నటువంటి బి.జె.పి పార్టీ పార్లమెంటులో దేశ హెూం మంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కించపరిచే విధం గా అవమానపరిచే విధంగా మాట్లాడటాన్ని భారతదేశ ప్రజలంతా ఖండిచాలాన్నారు. ఆరోజు పార్లమెంటులో జరిగినటువంటి ఆ సన్నివేశానికి ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులందరూ ప్రధానమంత్రి మోడీకి చెప్పడం జరిగిందని, అమిత్ షా మాటలను ఉపసం హరించు కోవాలని, మంత్రివర్గం ఉండి బర్తరపు చేయాలి రాజ కీయాలలో నుంచి దూరం చేయాలని డిమాండ్లతో కూడిన విజ్ఞాపన పత్రాలు ఇచ్చినా కూడా ఆయనకి చీమకుట్టినట్టు కూడా లేకుండా ఉన్నారని ఏద్దేవా చేసారు. ఈ సంఘటనతోనే ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చినటువంటి పిలుపుమేరకు అన్ని జిల్లా, మండల గ్రామ కేంద్రా లలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియ జేయాలన్నారు. జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని తీసుకొని ప్రతి ఇంటికి చేరిన విధంగా క్షేత్రస్థాయికి తీసుకుపోవాలన్నారు. దేశం కోసం మహాత్మా గాంధీ ఉప్పు సత్యాగ్రహం అహింసా మా ర్గాన్ని ఎన్నుకున్నారని అలాంటి కార్యక్రమాన్ని తీసు కొని మనం కూడా అదే మార్గంలో ప్రేమించాలని తెలిపారు. శాంతియుతంగా పోరాటం చేసినటు వంటి బాబూజీకి నివాళులర్పించే దానికోసమే జై బాబు అనేటటువంటి నామకరణం చేయడం జరిగిం దని, అంబేద్కర్‌ని అవమానించడం ద్వారా జరిగిన టువంటి పరిణామాల్ని దృష్టిలో పెట్టుకొని జై భీమ్ కార్యక్రమం, బి.జె.పి తీసుకుంటున్నటువంటి విధానాలకు వ్యతిరేకంగానే రాజ్యాంగ స్ఫూర్తితో జై సంవిధాన్ అంటే రాజ్యాంగం ఈ మూడిటిని కలిపి దేశవ్యాప్తంగా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ దేశానికి స్వా తంత్రం వచ్చిన తర్వాత ఈ దేశంలో ఉన్న పౌరులు అందరు ఏ విధంగా జీవించాలో వాళ్ళ భవిష్యత్తు జీవన విధానాన్ని ఎలా ఉంచు కోవాలో రాజ్యాంగం ద్వారా తయారు చేసుకున్నామని, ఆనాటి స్వాతంత్ర పోరాటంలో ఒక్క ప్రాణాన్ని కూడా కోల్పోయినటు వంటి పార్టీ వాళ్ళు ఈ దేశాన్ని ఇప్పుడు పరిపాలన చేస్తూ రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయ కులు మట్టా దయానంద్ విజయకుమార్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, సత్తు పల్లి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ఆనంద్ బాబు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహా రావు, మండల అధ్యక్షులు శివ వేణు, పట్టణ అధ్య క్షులు గాదె చెన్నా రావు, సందీప్ గౌడ్, కమల్ పాషా, మండల స్థాయి, గ్రామ కాంగ్రెస్‌కార్యకర్తలుఅభిమానులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలు



**మహేశ్వరం, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** మైసిగండి గ్రామంలోని కోట్లాది భారతీయులకు స్ఫూర్తిదాయకుడు, మరాఠా యోధుడు, భరతమాత ముద్దుబిడ్డ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా ఆ పోరాట వీరుడికి మాయొక్క ఘన నివాళులు.. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ ఛైర్మన్ గీత యాట నరసింహ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిచ్య నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, డి సి సి అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి హిరాసింగ్ శేఖర్ గౌడ్ చేగురి వెంకటేష్ మిట్టలయ్య గౌడ్ తులసిరామ్ ,రాందాస్ భగత్, చత్రు నాయక్, అమర్ సింగ్. బాబూలాల్, దేవా నాయక్, ఎండి సుబుద్దిన్, బోని శంకర్ స్థానికులు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు

**మంథని ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన తీర్తాల సురేష్ అనే వ్యక్తి పై అదే గ్రామానికి చెందిన తీర్తాల కొమురెల్లి అనే వ్యక్తి దాడి చేశాడనే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై నరేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం సురేష్ అనే వ్యక్తి కి ఖమ్మంపల్లి గ్రామంలో ఓ ప్లాట్ ఉంది. ఈ ప్లాట్ పై అదే గ్రామానికి చెందిన తీర్తాల కొమురెల్లి అనే వ్యక్తితో భూ వివాదం కొనసాగుతోంది. ఈ నెల ఒకటవ తేదీన ఆ స్థలాన్ని ఆక్రమించాలని ఉద్దేశించి తీర్తాల కొమురెల్లి ఫిర్యాదిదారుడితో గొడవ పడ్డాడు. ఇట్టి సం ఘటన అంత సిసి కెమెరా లో రికార్డు కావడంతో కొమురయ్య పై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.

## మహనీయుల జ్ఞాన దీక్ష



**మహేశ్వరం ,ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** కడ్తాల్ పట్టణ కేంద్రంలో మహనీయుల జ్ఞాన దీక్ష తీసుకున్న తెలంగాణ యువజన సంఘాల నాయకులు అనంతరం దొడ్డి కొమురయ్య గారి జయంతి మరియు ఛత్రపతి శివాజీ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించారు. తెలం గాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ మాట్లాడుతూ.. మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడతమని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పఠన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సిలివేరు, కావలి కుమార్, క్యమ మహేష్, బాలరాజు, కంబాల నరసింహ, సిద్దిగరిగారి మహేష్, దుద్దు నాగరాజు,కనుగుల గణేష్, కాలే భాస్కర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి అపర భద్రాద్రిలో బ్రహ్మోత్సవాలు షురూ



**జమ్మికుంట, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్) :** అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లంద కుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్స వాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ఇల్లంత కుంట సీతారామచం ద్రస్వామి కళ్యాణ మహో త్సవాన్ని తిలకించేందుకు అన్ని రకాల ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల సుధాకర్ తెలిపారు.

**ఆలయ విశిష్టత..**

త్రేతా యుగంలో రాముడు అరణ్యవాసం చేస్తున్న సమయంలో దశరథ మహారాజు మర ణించాడు అన్న వార్త విని ఆ సందర్భంలో ఇల్లం దకుంటలో ఉన్న శ్రీ సీతారామ చంద్రుడు ఇక్కడి ఇల్లందు ఉత్సములచే తన తండ్రికి శార్థ కర్మలు చేశాడని అందుచేతనే ఈ క్షేత్రానికి ఇల్లందకుంట అని పేరు వచ్చిందని ఇక్కడి పురాణ ఇతిహాసాలు చెబుతున్నాయి. అంతేకాకుండా ఇక్కడ ఉత్సవ మూర్తులకు రామునికిఎక్కడైతే పుట్టుమచ్చలు ఉం టాయో అదేవిధంగా ఉంటాయి. అందుచేత భక్తు లు అత్యంత ప్రగాఢ విశ్వాసంతో ఇల్లంద కుంట సీతారామచంద్రస్వామిని దర్శించుకుంటారు.

## వరంగల్ విమానాశ్రయానికి, జనగామ జిల్లాకు దొడ్డికొమురయ్య పేరు పెట్టాలి

- ట్యాంక్ బండ్ పై దొడ్డికొమురయ్య విగ్రహం పెట్టాలి
- దొడ్డికొమురయ్య జయంతి సందర్భంగా కురుమ సంఘం నాయకులు



**కొడంగల్, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** వరంగల్‌లో ఏర్పాటు చేసే విమానాశ్రయానికి దొడ్డికొమురయ్య పేరు పెట్టా లని కురుమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. దొడ్డికొమురయ్య 98 వ జయంతి సందర్భంగా ఆ సంఘం నాయకులు గురువారం కొడంగల్ పట్టణకేంద్రంలో దొడ్డికొమురయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, అతిచిన్న వయస్సులో నాటి నిజాం నిరంకుశత్వ పాలను ధిక్కరించిన పోరాట యోధుడని గుర్తుచేసుకున్నారు.నిజాం సర్కారు తుపాకీ తూటాలకు భయపడకుండా, సాయుధ రైతాంగ పోరాటం చేసి,పోరులో అతిచిన్న వయస్సులో ప్రాణాలు కోల్పోయిన అమరుడు దొడ్డికొమురయ్య జన్మించిన జనగామ జిల్లా కు ఆయన పేరు పెట్టాలని, జనగామ జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య స్మారక భవనం కట్టిం చాలనీ, హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ పై దొడ్డి కొమురయ్య విగ్రహం నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నేటి యువత దొడ్డికొమురయ్య జీవితాన్ని ఆద ర్శంగా తీసుకుని, పోరాట పటిమను, తిరుగుబాటు తత్వాన్ని పెంపొందిం చుకోవా లని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్వ నాగప్ప, కురుమ సంఘం నాయకులు బండ్రశ్రీనివాస్, నర్మద కిష్టప్ప, మధు, దస్తప్ప, పరమేశ్వర్, ఒగ్గుబీరు, మహేం దర్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు యు.రమేష్ బాబు, బిసి సేన జిల్లా నాయకులు డా"వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సు కోసం కృత్రిమ మేధ



**గీతం అంతర్జాతీయ గ్రీన్ ఏఐ-2025 సదస్సులో పిలుపునిచ్చిన వక్తలు**

**జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** సామాజిక శ్రేయస్సు కోసం కృత్రిమ మేధ (ఏఐ)ని ఉపయోగించుకోవడానికి ప్రభుత్వాలు, పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య అంతర్జాతీయ సహకారం అవసరమని విద్యావేత్తలు, నిపుణులు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'గ్రీన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇండస్ట్రియల్ అప్లికేషన్స్' (గ్రీన్ ఏఐ-2025) అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభమైంది. హైదరాబాదులోని మహీంద్రా విశ్వవిద్యాలయ ఎమెరిటస్ ప్రొఫెసర్ అరుణ్ కుమార్ పూజారి, ఒడిశాలోని ఫకీర్ మోహన్ విశ్వ విద్యాలయ ప్రొఫెసర్ సచ్చిదానంద దేహూరి వంటి విద్యావేత్తలు ఈ సదస్సుకు శ్రీకారం చుట్టారు.సదస్సు సావనీర్‌ను ఆవిష్కరించారు.

ప్రొఫెసర్ అరుణ్ 'ఇంటర్ ప్రెటబుల్ క్లస్టరింగ్'పై లోతైన అవగాహన కల్పించేలా కీలకోపన్యాసం చేశారు. గ్రీన్ ఏఐ అభివృద్ధి చెందుతున్న రంగమని, ఇటువంటి ట్రెడింగ్ రంగంపై గీతం అంతర్జాతీయ సదస్సును ఏర్పాటు చేయడం ముదావహమన్నారు. స్థిరమైన కృత్రిమ మేధస్సు యొక్క ఔచిత్యాన్ని వివరిస్తూ, ఈ అభివృద్ధి చెందుతున్న రంగంలో అన్వేషించమని పరిశోధకులను ఆయన ప్రోత్సహించారు. ఈ సదస్సు ఏఐ, అధిక-పనితీరు గల కంప్యూటింగ్ లో కొత్త పరిశోధనా మార్గాలు, వినూత్న అంశాలతో స్ఫూర్తిస్తుందని ప్రొఫెసర్ అరుణ్ ఆశాభావం వ్యక్తపరిచారు.దక్షిణ కొరియాలోని యోన్సే విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సంగ్-బే చో వర్చువల్‌గా 'డీప్ లెర్నింగ్‌పై ఇటీవలి వినూత్న రచనలు: సాఫ్ట్ కంప్యూటింగ్ ల్యాబ్ యొక్క దృక్పథాల'పై కీలకోపన్యాసం చేశారు. స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తూనే ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో ఏఐ యొక్క అపారమైన సామర్థ్యాన్ని, నైతిక ఏఐ విస్తరణ అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఏఐని ఉపయోగించుకోడంలో భారతదేశం, కొరియా మధ్య సహకారం ఎందుకు ఉండకూడదని ప్రొఫెసర్ సంగ్-బే ప్రశ్నించారు.

ప్రొఫెసర్ సచ్చిదానంద దేహూరి 'మెషిన్ లెర్నింగ్‌లో పరేటో ఫ్రంట్ ను వెలికితీయడం'పై ఉపన్యసిస్తూ, ఏఐ-ఆధారిత పరిష్కారాలలో ఆప్టిమైజేషన్ పద్ధతులపై విలువైన అంతర్దృష్టులను అందించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య అధ్యక్షత వహించారు. సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా అతిథులను స్వాగతించి, సత్కరించారు. ప్రపంచ వ్యాప్తంగా 262 పరిశోధనా పత్రాలు ఈ సదస్సులో సమర్పించారని, వాటిలో 40 పత్రాలు స్ప్రింగర్ ప్రచురణకు ఎంపికైనట్టు సదస్సు నిర్వాహకుడు డాక్టర్ శరత్ చంద్ర నాయక్ వెల్లడించారు. మరో రెండు పోస్టర్లను కూడా ఎంపిక చేశామన్నారు.

## పేదల ఆకలి తీర్చింది నాడు ఎన్టీఆర్ .. నేడు రేవంత్ రెడ్డి

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 03 (నినాదం న్యూస్):** పేదల ఆకలి తీర్చింది నాడు ఎన్టీఆర్ .. నేడు సీ ఎం రేవంత్ రెడ్డి అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుం ట విజయ రమణా రావు స్పష్టం చేశారు. గురువా రం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి, సుల్తానాబా ద్ మున్సిపల్ పరిధి లోని శాస్త్రి నగర్,పూసల, శి వాలయం వీధి, పాత జెండా రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,నాడు దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అ ధికారంలోకి వచ్చినప్పు డు రూ.2కే కిలో బియ్యా న్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చాడని, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యాన్ని అందిస్తూ మరో చరిత్ర సృష్టించాడని అన్నారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారి త్రాత్మక నిర్ణయంఅని కొనియాడారు.సన్న బియ్యం వల్ల రాష్ట్రంలో ప్రభుత్వానికి అదనంగా 3 వేల కోట్ల రూపాయలభారంపడినప్పటికీ పేదల సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతతో ప్రభుత్వం బరిస్తోందన్నారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా త్వరలోనే అర్హులైన అం దరికీ తెల్ల రేషన్ కార్డుల ను అందించనున్నట్టు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిం దని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, కొత్త పింఛన్లు ఇవ్వకుండా ప్రజల ను దగా చేసిందని అన్నారు. సన్న వడ్ల పంటలను ప్రోత్సహిం చేందుకు క్వింటాలకు రైతులకు 5వందల రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోనే పెద్దపల్లి నియోజకవర్గం లో అత్యధికంగా సన్న వడ్లను పండిస్తున్నారని తె లిపారు. దశలవారీగా ప్రజలకు ఇచ్చిన అన్ని హా మీలను నెర వేర్చుతామనిఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు, రూ. 5వందలకే గ్యాస్, సన్న బియ్యం పంపిణీ, రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ, సన్న వడ్లకు స్కీం అమలు చేస్తున్నామని చెప్పారు. గర్రెపల్లి గ్రామంలో రూ. 10 కోట్లతో అభివృద్ధి పనులు చే పడతామని చెప్పారు. శాస్త్రి నగర్ అభివృద్ధికి కట్టు బడి ఉన్నామని తెలిపారు. స్థానిక ప్రజల కోరిక మేరకు వారి కాలనీకి వెళ్లేందుకు ఉన్న రహదారి అసౌకర్యాన్ని తొల గించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్య క్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ జానీ, మాజీ ఎంపీటీసీ పులి వెంకటే శం, కాంగ్రెస్ శ్రేణులు చిలుక సతీష్, అబ్బయ్య గౌడ్, దుగ్యాల సంతోష్ రావు, వేగోళం శం కరయ్య గౌడ్, గ రిగే శ్రీనివాస్, టికే ప్రభాకర్, అధికారులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ పరిధిలో పెయింటర్ అదృశ్యం



**జవహర్ నగర్ ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** ఇంటి నుండి బయటకు వెళ్లిన పెయింటర్ అదృష్టమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి బాలాజీ నగర్‌లో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన కదనం ప్రకారం జవహర్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ బాలాజీ నగర్ చంద్రపురి కాలనీలో అలుకార్ కిరణ్ భార్య సుధారాణి కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నారు. కిరణ్ (32) స్థానికంగా పెయింటింగ్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. గత నెల మార్చి 31న కిరణ్ ఇంటి నుండి బయటకు వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు.

దీంతో అతని ఆచూకీ కోసం చుట్టు పక్కల వెతికినా బంధువుల వద్ద వెతి కినా సమాచారం లభించలేదు.ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదుచేసు కున్న పోలీ సులు దర్యాప్తు చేస్తున్నారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్) :** తెలుగు రాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు. తెలుగు నూతన విశ్వవసు నామ సంవత్సరం(ఉగాది)సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన వెంకటేశ్వరుడిని వేడుకున్నారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం అద్భుతంగా జరిగిందని, తిరుమలలో పరిశుభ్రత, సిబ్బంది సేవలు బాగున్నాయని అన్నారు. నిరంజన్ రెడ్డి వెంట ఆయన వియ్యంకుడు శ్రీధర్ రెడ్డి, వ్యక్తిగత సిబ్బంది యాదగిరి, శ్రీను, రమేష్ తదితరులు ఉన్నారు.

## భవిష్యత్ తరాలకు నాణ్యమైన జీవనాన్ని అందించడంలో ప్రశ్నార్థకం : ఎమ్మెల్యే మాధవరం



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో భవిష్యత్ తరాలకు నాణ్యమైన జీవనాన్ని అందించడంలో ప్రశ్నార్థకంగా మారిందని, బీఆర్ఎస్ పాలనలో శేర్లింగంపల్లి నియోజకవర్గం కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందని కూకట్పల్లి ఎమ్మెల్యే, శేరిలింపల్లి బీఆర్ఎస్ ఇంచార్జ్ మాధవరం కృష్ణరావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో కూకట్పల్లి ఎమ్మెల్యే, శేరిలింపల్లి బీఆర్ఎస్ ఇంచార్జ్ మాధవరం కృష్ణరావు ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగే విధ్వంసం గురించి ప్రజలకు వివరించాలని, ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తున్న కార్యక్రమాలను ప్రజలు ఇప్పటికే గమనిస్తున్నారని అన్నారు. ఏప్రిల్ 27న వరంగల్లో బిఆర్ఎస్ పార్టీ 25వ వార్షికోత్సవం అందరూ భారీ ఎత్తున పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ బిఎస్ఎన్ కిరన్ యాదవ్, కలదిండి రోజా అక్క, శ్రీశైలం, చిన్న గోప్రా శ్రీనివాసరావు, మెద ప్లస్ శ్రీను, గోల్కొండ రవి, బిఆర్ఎస్వి శేర్లిలింగంపల్లి రాజు, వేములవలస రాజు, వడ్డే రాజ్ అన్ని డివిజన్ల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్ర ప్రారంభించిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 3(నినాదం న్యూస్):** జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ రాజ్యాంగ పరి రక్షణ పాదయాత్ర సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి మెయిన్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమై 17,18,19,20,39 డివిజన్ల మీదుగా కొనసాగించి విద్యానగర్ వాటర్ ట్యాంక్ వద్ద ముగిసింది.ఈ సందర్భంగా పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గాంధీ మహాత్ముడి ప్రాధాన్యత తగ్గించే విధంగా బిజెపి ప్రవర్తిస్తుందని అదే విధంగా పార్లమెంట్ లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్న వారికి వ్యతిరేకంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజల్లోకి పాదయాత్ర ద్వారా వెళ్తున్నామని అన్నారు.ఈ పాదయాత్రలో కరీంనగర్ నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,ఎస్టీ సెల్ శ్రవణ్ నాయక్, ఎస్సి సెల్ కొరివి అరుణ్ కుమార్,బాలబాద్రి శంకర్, జక్కుల మల్లేశం, బోనాల శ్రీనివాస్, ఎండి చాంద్,బబ్లు వర్మ, నర్సగౌడ్, వరాల నర్సయ్య, అస్తపురం రమేష్, గన్ను మహేందర్ రెడ్డి, అస్తపురం తిరుమల, వెన్నం రజిత రెడ్డి, జూపాక సుదర్శన్,కాంపెల్లి కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ ఆధారిత ఇన్సెంటివ్‌లో లోపాలను సంవరించండి: సీఐటీయు

**8ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్ 03, నినాదం న్యూస్:** మాస్టర్ ఆధారిత ఇన్సెంటివ్ ఎన్నడూ లేని విధంగా డిస్పాచ్ (రవాణా)తో ముడి పెట్టడం వలన చాలామంది కార్మికులకు ఇట్టి స్పెషల్ ఇన్సెంటివ్ రాలేదని, డిస్పాచ్‌కు కార్మికులకు ఎటువంటి సంబంధం లేదని గతంలో ఉన్న విధంగా నిర్దేశించిన లక్ష్యాలు మరియు మాస్టర్ లతో మాత్రమే మాస్టర్ ఆధారిత ఇన్సెంటివ్ కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మికులందరూ మేనేజర్ కి అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఓసిపి-త్రీ ప్రాజెక్టులో కూడా ఫిబ్రవరి నెలలో నిర్దేశించిన లక్ష్యం 8,12,000 టన్నుల కు గాను 8,25,063 టన్నులు సాధించినందుకు స్పెషల్ ఇన్సెంటివ్ 1500 రూపాయలు 22 మాస్టర్లు చేసిన కార్మికులందరికీ ఓసిపి-త్రీ యజమాన్యం ప్రకటించిన విధంగా అర్హులైన వారందరికీ ఇన్సెంటివ్ ఇవ్వాలని కోరుతూ ఓసిపి త్రీ మేనేజర్ భరత్ కుమార్ కి సిఐటియు తరుపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమానికి బ్రాంచ్ కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్, పిట్ సెక్రటరీ సారంగం, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ పర్స వినేష్, షిఫ్ట్ ఇంచార్జ్ ఎరుకల శివకుమార్, అజ్మీర కిషోర్, సంతోష్, తదితర కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అరాచకాల నుంచి ప్రజలను విముక్తి చేసిన వీరుడు దొడ్డి కొమురయ్య

**కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** భూస్వాములు, దొరల అరాచకాల నుంచి ప్రజలను విముక్తి చేసేందుకు విరోచితమైన పోరాటం చేసిన వీరుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. గురువారం వనపర్తి కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు జి.వెంకటేశ్వర్లు, యాదయ్య లు హాజరై దొడ్డి కొము రయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయిన దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్‌కు సోలార్ విద్యుత్తు ఏర్పాటు

- సోలార్ విద్యుత్తును ప్రారంభించిన కిట్స్ ఈ డి వొడితల ఇంద్రనీల్
- "ఉన్నత్ భారత్ అభియాన్" పథకం కింద ఏర్పాటు



**జమ్మికుంట, ఏప్రిల్ 2 (నినాదం న్యూస్):** హుజురాబాద్ మండలం సింగాపురం గ్రామంలోని బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్లో ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్ కనెక్షన్ ను కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వొడితల ఇంద్రనీల్.. కిట్స్ డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం, ఐఐటి ఢిల్లీ సంయుక్తంగా నిర్వహిస్తున్న "ఉన్నత్ భారత్ అభియాన్" కార్యక్రమం కింద సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయడానికి కిట్స్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగం పంపిన ప్రతిపాదనల మేరకు రూ. లక్ష మంజూరయ్యాయి. సోలార్ విద్యుత్ ప్రారంభం అనంతరం కిట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంద్రనీల్ మాట్లాడుతూ.. సింగాపురం గ్రామంలో ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్న మినరల్ వాటర్ ప్లాంట్ కు సోలార్ విద్యుత్‌ను అందించడం సంతోషంగా ఉందని అన్నారు. గ్రామంలోని సింగాపురం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఎన్ఎస్ఎస్, ఎన్సిసి యూనిట్ల ద్వారా శ్రమదానం, అక్షరాస్యత, సామాజిక సమస్యలపై గ్రామస్తులకు అవగాహన పంటి కార్యక్రమాలు నిర్వహిస్తోందని వివరించారు. సింగాపురం గ్రామ అభివృద్ధిలో తమ కళాశాల ఎప్పుడు ముందుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసేందుకు ఆర్థిక సహాయం అందించడం మంచి పరిణామమని అన్నారు. ఇందుకు కృషి చేసిన కిట్స్ ఎలక్ట్రికల్ విభాగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సోలార్ ప్లాంటు ఏర్పాటు ద్వారా వాటర్ ప్లాంట్ కు విద్యుత్ భారం తగ్గుతుందని అన్నారు. భవిష్యత్తులో సోలార్ ద్వారా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతుందని, ఈ విషయమై ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయని, ప్రస్తుత కాలంలో సోలార్ విద్యుత్ వినియోగం కూడా పెరిగిందని అన్నారు. గ్రామాల్లోనూ నివాస గృహాలపై సోలార్ పలకలు ఏర్పాటు చేసుకుంటున్నారని అన్నారు. ఇటీవలి కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం గణనీయంగా పెరిగిందని అన్నారు. చిన్న కుటీర పరిశ్రమలు కూడా సోలార్ విద్యుత్తు వినియోగించుకోవాలని అన్నారు. హైడల్, థర్మల్ విద్యుత్‌కు సోలార్ విద్యుత్ ప్రత్యామ్నాయం అవుతోందని, ప్రభుత్వాలు కూడా సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్, ఎలక్ట్రికల్ విభాగ అధిపతి యోగేష్ పుండలిక్, ప్రాజెక్ట్ ఇంజనీర్ మనోజ్, డా. ఏ కొమురయ్య, ఎం రాకేష్, విద్యార్థులు అభినాష్, సైనికి, వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ప్రభాకర్, రాజ్ కుమార్, ప్రశాంత్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్



**కరీంనగర్, ఏప్రిల్ 3(నినాదం న్యూస్):** నగరంలోని నలభై అయిదవ డివిజన్ సాయినగర్‌లో సుడా నిధులు పది లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరంతో పాటు గ్రామాలలో అవసరమైన చోట సుడా నిధులు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ పిట్టల వినోద శ్రీనివాస్, డిఈ రాజేంద్ర ప్రసాద్,ఏఈ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



**కరీంనగర్, ఏప్రిల్ 3(నినాదం న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను కరీంనగర్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అమరుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసి అమరుడైన దొడ్డి కొమురయ్య భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయ కమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శస్త్ర చికిత్సలు



**కరీంనగర్, ఏప్రిల్ 3(నినాదం న్యూస్):** డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ ఆధ్వర్యంలో గురువారం రోజున హౌసింగ్ బోర్డ్‌కు చెందిన కాంట్రారెడ్డి సుశీల, బెజ్జంకి చెందిన గుడిపాటి లక్ష్మి, రంగసాయిపల్లి కి చెందిన మార్గం అమృతమ్మ, గ్రామం కాట్నపల్లి చెందిన గన్ను సంజీవ రెడ్డి, ఉచిత కంటి శాస్త్రచికిత్సలు నిర్వహించడం జరిగినది. నేటి రోజు వరకు158 మెంబర్స్‌కి ఉచితంగా కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగినది పండ్లు బ్రెడ్ ఇవ్వడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 జి జోన్ చైర్ పర్సన్ లయన్ చింతల కిషన్ పటేల్ ఎంజెఫ్, వారి కుటుంబ సభ్యులు గన్ను నరసింహారెడ్డి, గన్ను రామచంద్ర రెడ్డి కాంటాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సామ్రాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ మహారాజ్

**కరీంనగర్, ఏప్రిల్ 3(నినాదం న్యూస్):** హిందూ సామ్రాజ్య స్థాపకుడు, హైందవ వీరత్వానికి ప్రతీక , ఓటమీ ఎరుగని ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర కొనియాడారు. చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి ని పురస్క రించుకొని గురువారం రోజున కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో




గల జెండా ప్రాంగణం వద్ద చిత్రపతి శివాజీ మహా రాజ్ చిత్రపటానికి కళ్యాణ్ చంద్ర ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. కొండలపై సాంకేతిక విలువలతో శత్రు దుర్భేద్యమైన కోటలను నిర్మించడంలో చత్రపతి శివాజీ మహారాజ్ ప్రపంచ ఖ్యాతిని సొంతం చేసుకున్నారన్నారు.

# సివిల్ రైట్స్ డే ద్వారా అవగాహన కల్పించాలి

- సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తే చర్యలు
- తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**కరీంనగర్, ఏప్రిల్ 3(నినాదం న్యూస్):** వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను ఈ నెల 30 లోగా పరిష్కరించాలని, ఉద్యోగ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరిగా పాటించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.

కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, జిల్లా అధికారులతో ల్యాండ్, ప్రభుత్వ సేవలు, అట్రాసిటీ తదితర అంశాలపై కమిషన్ చైర్మన్, సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను ఈ నెల 30 లోగా పరిష్కరించాలని అన్నారు. అట్రాసిటీ కేసులు కోర్టులో నిలబడే విధంగా బలమైన సాక్ష్యాలను పోలీసులు సమర్పించి నిందితులకు శిక్షపడేలా చూడాలని కోరారు. కోర్టు స్థాయిలో పెండింగ్లో ఉన్న కేసులపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమీక్షించి త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా చూడాలని అన్నారు. అట్రాసిటీ కేసుల్లో వైద్య ఆరోగ్య శాఖ నుండి పెండింగ్ లో ఉన్న అవసరమైన వైద్య నివేదికలు వెంటనే పంపాలని ఆదేశించారు. కులం సర్టిఫికెట్ సమర్పించని కారణంగా పెండింగ్లో ఉన్న కేసులకు సంబంధించి వెంటనే సంబంధిత సర్టిఫికెట్ జారీ చేయాలని తహసిల్దార్లకు సూచించారు. రెవెన్యూ శాఖ పరిధిలో పెండింగ్లో ఉన్న భూమి సంబంధిత కేసులను ఈ నెల 30లోగా పరిష్కరించాలని ఆర్డీవోలను ఆదేశించారు. అంబేద్కర్ విద్యా నిధి పథకం కోసం ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో కులాంతర వివాహ ప్రోత్సాహకాలకు కావలసిన బడ్జెట్ వివరాలు సమర్పిస్తే ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీ లోను ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించినా, ఇతర కార్యక్రమాలకు మళ్లించినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉద్యోగాల భర్తీలో, ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరిగా పాటించాలని, రిజర్వేషన్ రిజిస్టర్ ను తనిఖీ చేస్తామని తెలిపారు. ప్రతి నెలా గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించి గ్రామస్తులందరిని చైతన్య పరచాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాస్థాయి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని, ఈ సమావేశానికి జిల్లాస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ఎజెండా తమకు పంపించాలని అధికారులను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఏవైనా వసతులు, సౌకర్యాలు అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం అవలంబించాలని, ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలని పోలీసు శాఖకు సూచించారు. కరీంనగర్ బాలసదనంలో పెరిగిన అనాథ ఎస్సీ యువతికి వివాహం జరిపించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని, జిల్లా సంక్షేమ అధికారి సబితను ప్రత్యేకంగా అభినందించారు. వివిధ శాఖల వారీగా ఎస్సీ, ఎస్టీ నిధుల కేటాయింపు, ఉద్యోగాల భర్తీ తదితర అంశాలను సమీక్షించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్లప్రవీణ్,రాంబాబునాయక్, ఆర్డీవోలు జిల్లా స్థాయి అధికారులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు, వివిధ ప్రజాసంఘాలనాయకులు పాల్గొన్నారు.

# పేదవాడి కడుపు నింపడానికే సన్నబియ్యం పథకం




- సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ మొదటి స్థానం
- యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు

**జమ్మికుంట, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. అనంతరం యువజన కాం గ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్న బియ్యం పథకాన్ని రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని, ప్రతి రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారుడికి సన్నబియ్యాన్ని అందజేస్తామని అన్నారు. పేదల కోసం ఏ ప్రభుత్వం చేయని మంచి పనిని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రమే చేశామని అన్నారు.మన దగ్గర పండిన పంటను ఇతర దేశాలకు సైతం ఎగుమతి చేయడం శుభసూచకమని ,భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. బీజేపీ ఎంపీలు ప్రభుత్వం పైన, సన్న బియ్యం పంపిణీ గురించి తప్పుడు మాటలు మానుకుని దమ్ముంటే బీజేపీ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాచనపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల ప్రశాంత్, ఓరుగంటి రవీందర్ రావు, గుడిపాటి సత్యనారాయణ రెడ్డి, ఉమ్మడి సందీప్,కావటి తిరుపతి, జంగం నాగరాజు, బోలవేనా సంపత్, బోలవేనా సారయ్య, పర్లపల్లి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని పరిరక్షించడమే నిజమైన అభివృద్ధి

**ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు**



**జమ్మికుంట, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)** : హైద్రాబాదు సెంట్రల్ యూనివర్సిటీ లోని 400 ఎకరాలలో ఉన్న ఆహ్లాదకరం కలిగించే అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి పేరుతో చెట్లను నరికి వెయాలనే ప్రయత్నాన్ని పాలకులు వెంటనే విరమించుకోవాలని రైతు ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. అభివృద్ధి కోసం అడవులను నరకొద్దని, వృక్ష సంపద నాశనమైతే భవిష్యత్ తరాలకు జీవనం ప్రమాదంలో పడుతుందని, సెంట్రల్ యూనివర్సిటీ భూములలోని చెట్లను నరకవద్దని, వృక్ష సంపద కాపాడాలనే న్యాయమైన డిమాండ్ తో ప్రజాస్వామికంగా విద్యార్థులు ఆందోళన చేస్తుంటే అరెస్టులు చేయడం సరికాదని , అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేసి ప్రభుత్వం హుందాగా వ్యవహరించాలని పోలాడి రామా రావు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములను, విశ్వవిద్యాలయాల భూములను పరిరక్షిం చాల్సిన ప్రభుత్వమే వాటిని తెగనమ్మాలని చూడటం చూస్తే కంచే చేను మేసిన చందంగా ఉందని రామారావు ఆవేదన వ్యక్తం చేశారు.

వృక్ష సంపద నాషనమైతే భవిష్యత్ తరాల మనుగడకే ప్రమాదమని, అభివృద్ధి పేరుతో ఊహించని స్థాయిలో వృక్షాలను నరికి వేయడం హేయమైన చర్య అని, అర్థవంతమైన అభివృద్ధి చేయాలంటే ప్రకృతిని రక్షించడం తప్పని సరన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి భవిష్యత్ విద్యా ర్థుల ప్రయోజనాలకు, యూని వర్సిటీలో పరిశోధనల అభివృ ద్ధికి, నాణ్య మైన ప్రయోగ శాలల నిర్మాణానికి ఉపయోగ పడే భూములను వేలం వేసే పద్ధ తులను విడనా డాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. జీవరాశులను నాశనం చేసే కుట్రలను తిప్పికొట్టాలని ప్రభుత్వ దమన కాండనపై ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని గురువారం మీడియా ద్వారా పోలాడి రామారావు పిలుపునిచ్చారు.

# దాతల సహకారం అభినందనీయం

- రాష్ట్ర కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు
- వ్యాపారస్తులను సన్మానించిన ప్రొ. యాదగిరి, ప్రొ. రాజేందర్ సింగ్, బాలభాస్కర్



**జమ్మికుంట, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్)** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేసిన దాతల సహకారం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు ప్రొ. జి. యాదగిరి, ప్రొ. రాజేందర్ సింగ్ అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. బాల భాస్కర్ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం దాతలైన కళాశాల పూర్వ విద్యార్థులు, కాటన్ మిల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు భాస్కర్, కాటన్ మిల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దొనకొండ మల్లారెడ్డిల సహకారంతో కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని అంతర్జాల వేదిక ద్వారా వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసిన దాతలను, కళాశాల ప్రిన్సిపాల్ ను, అధ్యాపకులను వారు అభినందించారు. కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పించడం వల్ల మరింత మెరుగైన ఫలితాలను సాధించవచ్చునన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకొని కేంద్రీయ, రాష్ట్రీయ విశ్వవిద్యాలయాలలో పీజీ సీట్లను సాధించాలని సూచించారు. సమయం వృథా చేయకుండా ఉద్యోగ పోటీ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధమవ్వాలన్నారు. అనంతరం దాతలైన బచ్చు భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందు ముందు కళాశాలకు మరింత తన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు దాతయైనా బచ్చు భాస్కర్ ను శాలువా, పుష్ప గుచ్ఛంతో ఘణంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్-ప్రిన్సిపాల్ డా. ఎస్. ఓదెలు కుమార్ డా. రాజేంద్రం, డా. గణేష్, డా. శ్యామల, డా. మాధవి, వి.కిరణ్ కుమార్, సి. రాజకుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసేడులో కౌలు రైతు ఆత్మహత్య



**జమ్మికుంట, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** సిరిసేడు గ్రామానికి చెందిన వంగ మధు అనే కౌలు రైతు పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇల్లంత కుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన వంగ మధు( 28) సంవత్సరాలనే యువరైతు పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద నుండి మూడెకరాల భూమిని కౌలుకు తీసుకొని మూడు లక్షల అప్పు చేసి సీడ్ మొక్కజొన్న పెట్టి నష్టపోయాడని ఈ అప్పు ఎలా తీర్చాలో తెలియక మనస్థాపనతో గత నెల 30వ తారీఖున పురుగుల మందు సేవించాడు ఇది గమనించిన చుట్టుపక్కల వారు హుటాహుటిన హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు మూడు రోజులు చికిత్స అనంతరం బుధవారం చనిపోయినట్లు తెలిపారు. ఆత్మహత్య చేసుకున్న వ్యక్తికి తల్లిదండ్రులు లేకపోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సైదాబాద్ అంగన్వాడి సెంటర్‌లో ప్రీ స్కూల్ మేళా



**జమ్మికుంట, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలము సైదాబాద్ గ్రామంలో గల అంగన్వాడి సెంటర్ లో బుధవారం ప్రీ స్కూల్ మేళ కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ.. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు , బాలింతలకు, అంగన్వాడి ప్రీ స్కూల్ పిల్లల (3 నుండి 6 సంవత్సరాలు )అభివృద్ధికై అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పుట్టిన బిడ్డ నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఉచిత పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని, అలాగే గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పోషకాహార లోపం లేకుండా గుడ్లు, పాలు, బాలామృతం, పోషక విలువలు కలిగిన భోజనం,కురుకురేలు అందిస్తూ, ఆరోగ్యవంతులుగా మారుస్తున్నామని, ప్రీస్కూల్ పిల్లలకు స్కూల్ యూనిఫామ్ ఇవ్వడం జరిగిందని, ప్రత్యేకించి ప్రీస్కూల్ పిల్లలకు అసెస్మెంట్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలందరూ చురుకుగా తయారయ్యారని, పిల్లల్లో పోషకాహార నివారణకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, అనారోగ్య సమస్యలకు కూడా ఆర్ బి ఎస్ కే వారి సహకారంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అంగన్వాడి కేంద్రాలు గర్భిణీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు వరంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు సువర్ణ సుజాత కార్యదర్శి రంజిత్ స్కూల్ టీచర్ అనూష పిల్లల తల్లులు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీం, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ విధానం



**జమ్మికుంట, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** ఏఐసిసి పిలుపు మేరకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు గురువారం జమ్మికుంట మండల పరిధిలోని నాగారం,నగురం గ్రామాలలో జై బాపు,జై భీం,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమంలో కార్యకర్తలతో వాడ,వాడలా పాదయాత్ర జమ్మికుంట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమనేని పరుశురామరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు రాజ్యాంగ ఫలాలు అందించే పార్టీ కాంగ్రెస్ అని,బీజేపి ఒంటెద్దు పోకడలతో రాజ్యాంగాన్ని అవమానిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని భారత దేశ సౌభ్రాతృత్వాన్ని కాపాడే శక్తి కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ తాళ్లపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు పుల్లూరి సదానందం,గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర కుమార్ గౌడ్, మహిళ నాయకురాలు భాగ్యక్క, నాయకులు దొగ్గల భాస్కర్, అశోక్, వీర గోపాల్,సతీష్, బొమ్మ శ్రీను, సతీష్ రెడ్డి, సదానందం, సంతోష్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి పల్లెలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు

**సిఐ నాగేశ్వరరావు**



**జమ్మికుంట, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో గురు వారం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు నిర్వహించి 10 లీటర్ల నాటు సారా స్వాధీనం, 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు టాస్క్ ఫోర్స్ సిఐ కె నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ ఎక్సైజ్ సూప రింటెండెంట్ పి.శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు కె. నాగేశ్వర రావు, టాస్క్ ఫోర్స్ ,సి.ఐ ఆధ్వర్యంలో వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో దాడులు నిర్వహించగా లోకిని పో చయ్య అనే వ్యక్తి వద్ద 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని, నాటుసారా తయారీ కొరకు ఉపయోగించే (200)లీటర్ల బెల్లం పానకం, తయారీ సామాగ్రి ధ్వంసం చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సిఐ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, నాటు సాదా తయారుచేసిన విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు ఎవరైనా నాటు సారా తయారుచేసిన విక్రయించిన మాకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని వారు పేర్కొన్నారు. ఇట్టి దాడులలో హెడ్ కానిస్టేబుల్ మోసిన్, కానిస్టేబుళ్లు కుమార్ యాదవ్, కమలాకర్,సంతోష్ సాయి, కాసింబి పాల్గొన్నారు.

## ఒలంపియాడ్‌లో అల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు




**కరీంనగర్, ఏప్రిల్ 3(నినాదం న్యూస్):** పోటీ ప్రపంచంలో కృతిమ మేధస్సు మెషిన్ లర్నింగ్కు చాలా క్రేజ్ ఉందని ఈ విషయాలను నేర్చుకునే వారికి చాలా ఉద్యోగాల అవకాశాలు ఉంటాయని సమాజంలో ఉన్నత స్థానంలో ఉండేందుకు ఉపకరిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులు జోనల్ స్థాయి ఇన్ఫర్మేటిక్స్ ఒలంపియాడ్ లో బంగారు రజత పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు, చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇన్ఫర్మేటిక్స్ అంశానికి చాలా ప్రాముఖ్యత ఉన్నదని ఈ ప్రక్రియ ద్వారా విషయాలను చాలా సృజనాత్మకంగా, ఆమోదయోగ్యంగా విశ్లేషించవచ్చని నిర్ణయాలు చాలా ఉత్తమంగా తీసుకునే వారికి చాలా ఉపయోగపడుతుందని వారు చెప్పారు. నేడు చాలా మంది ఈ అంశాన్ని నేర్చుకోవడానికి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారని, ఈ అంశం ద్వారా అనేక విప్లవాత్మక మార్పులు సమాజంలో చోటు చేసుకుంటాయని సమాచారం ద్వారా నిర్ణయాలను త్వరతగతిన తీసుకోవడమే కాకుండా సకాలంలో అమలుపర్చవచ్చని చెప్పారు. విద్యార్థులకు ప్రాథమిక దశనుండే కృతిమ మేధస్సు గురించి తెలియపర్చడమే కాకుండా దృశ్య మాలికల ద్వారా మరింత చక్కగా వర్ణిస్తు ప్రతి విద్యార్థి కూడా ఈ విషయం పట్ల ప్రత్యేక దృష్టి సాధించి ముందంజలో నిలవాలని కోరారు. ఇప్పుడు చోటు చేసుకున్నటువంటి పరిణామాలు సమాజ హితానికి దోహద పడుతుందని చెప్పారు. ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మీ గుండె సురక్షితంగా ఉండాలంటే..
# ఈ ఆహారాలను తినాలి

**మన శరీరంలో అన్ని అవయవాలు ఆరోగ్యంగా ఉండాలంటే మనం ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. రోజూ వ్యాయామం చేయడంతోపాటు వేళకు నిద్రించడం, తగినన్ని నీళ్లను తాగడం కూడా చేయాలి. అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే చాలా మంది రోజూ ఎంత వ్యాయామం చేసినా, వేళకు నిద్రించినా కూడా ఆహారం విషయంలో పొరపాట్లు చేస్తుంటారు. సరైన ఆహారాన్ని తీసుకోరు.**

ఇది అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ముఖ్యంగా సరైన ఆహారాన్ని తినకపోతే శరీరంలో కొలెస్ట్రాల్ చేరుతుంది. ఇది వచ్చినట్లు కూడా తెలియదు. పైకి ఆరోగ్యంగానే కనిపిస్తారు. కానీ కొలెస్ట్రాల్ చాప కింద నీరులా ఎక్కువవుతుంది. ఇది చివరకు గుండె పోటును కలగజేస్తుంది. అయితే ఇలా జరగకుండా ఉండాలంటే మనం తినే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి.

**వెల్లుల్లి..**
రోజువారి ఆహారంలో వెల్లుల్లిని తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రోజూ ఉదయం పరగడుపునే 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను దంచి తినాలి. వెల్లుల్లి ఘాటు ఎక్కువగా ఉంటుంది అనుకుంటే కాస్త తేనె కలిపి తినవచ్చు. వెల్లుల్లిని రోజూ తినడం వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ముఖ్యంగా కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీని వల్ల గుండె పోటు రాకుండా నివారించవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే రోజూ రాత్రి పూట భోజనం చేసిన అరంతరం ఒక లవంగాన్ని నోట్లో వేసుకుని నమిలి తినాలి. లవంగంలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రానీయకుండా చూస్తాయి.



**పచ్చి ఉల్లిపాయలు..**



ఆలివ్ నూనె ఖరీదు ఎక్కువగా ఉంటుంది. కానీ ఇది గుండెకు ఎంతో మేలు చేస్తుంది. ఆలివ్ నూనెలో మన ఆరోగ్యానికి మేలు చేసే ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెను సంరక్షిస్తాయి. గుండె పోటు రానీయకుండా చూస్తాయి. తరచూ ఆలివ్ ఆయిల్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే మంచిది. అలాగే రోజూ ఆహారంలో పచ్చి ఉల్లిపాయలను తినాలి. ఇవి కూడా కొలెస్ట్రాల్‌ను నియంత్రించేందుకు ఎంతో ఉపయోగపడతాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా తరచూ ఓట్స్‌ను తినాలి. వీటి వల్ల గుండె సురక్షితంగా ఉంటుంది. అలాగే ఏ సీజన్‌లో లభించే పండ్లను ఆ సీజన్ లో తింటుండాలి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచడమే కాకుండా గుండె ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. ఈ విధంగా మీ ఆహారంలో పలు చిన్న చిన్న మార్పులు చేసుకుంటే మీ గుండె ఎల్లకాలం సురక్షితంగా ఉంటుంది.

**వాల్ నట్స్..**



గుండె ఆరోగ్యానికి వాల్ నట్స్ ఎంతో దోహదం చేస్తాయి. గుప్పెడు వాల్ నట్స్‌ను రాత్రి పూట నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినాలి. ఇలా రోజూ వాల్ నట్స్‌ను తింటే కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. వాల్ నట్స్ వల్ల మెదడు యాక్టివ్‌గా కూడా మారుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. నాడీ మండల వ్యవస్థ చురుగ్గా, ఆరోగ్యంగా ఉంటుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో దానిమ్మ పండ్లు ఉపయోగపడతాయి. ఇవి రక్త నాళాల్లో ఉండే అడ్డంకులను తొలగించి రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో రక్త ప్రసరణ మెరుగు పడుతుంది. హార్ట్ బ్లాక్స్ ఏర్పడవు. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు.

నినాదం అవని 10

## బేకింగ్ సోడాతో ఇంటి చిట్కాలు

ఆరోగ్యానికే కాదు, ఈ అవసరాలకూ పనిచేస్తుంది..
బేకింగ్ సోడా.. వంట చేసే అందరికీ దీని గురించి తెలుసు. కొందరు బేకింగ్ పౌడర్‌ను బేకింగ్ సోడా అనుకుంటారు. కానీ బేకింగ్ పౌడర్ వేరే. బేకింగ్ సోడా వేరే. బేకింగ్ పౌడర్‌ను ఎక్కువగా కేకులు, బిస్కెట్లు, సలాడ్స్ తయారీలో ఉపయోగిస్తారు. ఇక ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే బేకింగ్ సోడాతో పలు అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు. పలు ఇంటి చిట్కాల్లోనూ బేకింగ్ సోడాను ఉపయోగించవచ్చు.



బేకింగ్ సోడానే సోడియం బైకార్బొనేట్ అని కూడా అంటారు. దీన్నే తినే సోడా అని కూడా పిలుస్తారు. బేకింగ్ సోడా క్షార గుణాన్ని కలిగి ఉంటుంది. కనుక పొట్టలో ఆమ్లత్వం అధికమైనప్పుడు బేకింగ్ సోడా కలిపిన నీళ్లను తాగితే ఉపశమనం లభిస్తుంది.

**జీర్ణ సమస్యలకు..**
పొట్టలో పలు సందర్భాల్లో ఆమ్లాలు అధికంగా ఉత్పత్తి అయి గ్యాస్, అసిడిటీ వస్తాయి. ఈ సమస్యలు వచ్చినప్పుడు ఒక గ్లాస్ నీటిలో ఒక టీస్పూన్ బేకింగ్ సోడాను కలిపి తాగితే పొట్టలో ఉండే ఆమ్లాలు తటస్థీకరించబడతాయి. దీంతో అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. మాంసాహారం తిన్నప్పుడు కొందరికి సరిగ్గా ఆహారం జీర్ణం కాదు. దీంతో అజీర్తి ఏర్పడి కడుపు ఉబ్బరంగా ఉంటుంది. అలాంటప్పుడు కూడా బేకింగ్ సోడాను నీటిలో కలిపి తాగితే ఉపశమనం లభిస్తుంది. ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడంలో బేకింగ్ సోడా ఎంతగానో పనిచేస్తుంది. ఇది మాంసాన్ని జీర్ణం చేయడంలో దోహదం చేస్తుంది. బేకింగ్ సోడాను వంటల్లో ఉపయోగిస్తారు. మటన్ వంటి ఆహారాలు త్వరగా ఉడకాలంటే అందులో కాస్త బేకింగ్ సోడాను వేయాలి.

**ఫర్నిచర్ తుడిచేందుకు..**
బేకింగ్ సోడాతో ఫర్నిచర్ మీద ఉండే మరకలను తొలగించవచ్చు. పెన్సిల్ లేదా క్రేయాన్ గీతలు, ఇంకు మరకలు ఉంటే బేకింగ్ సోడా పోగొడుతుంది. తడిపిన స్పాంజ్ మీద కాస్త బేకింగ్ సోడా చల్లి దాంతో మరకల మీద రుద్దాలి. దీంతో మరకలు పోతాయి. ఒక లీటర్ నీళ్ళలో కొస్త బేకింగ్ సోడా వేసి ఆ నీటితో ఫ్లాస్క్ ను శుభ్రం చేయాలి. దీంతో ఫ్లాస్క్‌లో వచ్చే దుర్వాసన మాయం అవుతుంది. కూరగాయలు లేక పండ్ల మీద ఉన్న పురుగుల మందుల అవశేషాలు పోయి శుభ్రపడాలంటే కొంచెం బేకింగ్ సోడా వేసిన నీళ్ళతో కడిగితే చాలు. మాంసం వండటానికి ముందు దానికి బేకింగ్ సోడా పట్టించి రెండు లేక మూడు గంటలు ఫ్రిజ్ లో ఉంచి తీయండి. తరువాత దానిని శుభ్రంగా కడిగి వండితే మృదువైన, రుచికరమైన మాంసం తయారవుతంది.

**చెమటను తగ్గిస్తుంది..**
తడిపిన స్పాంజ్ మీద కాస్త బేకింగ్ సోడా చల్లి దాంతో ఫ్రిజ్ ను తుడిస్తే ఫ్రిజ్ శుభ్రంగా మారుతుంది. దీంతో ఫ్రిజ్ లోపల కూడా శుభ్రం చేయవచ్చు. దీని వల్ల ఫ్రిజ్ నుంచి వచ్చే దుర్వాసన పోతుంది. ఒక చిన్న బాక్స్ తీసుకుని అందులో కాస్త బేకింగ్ సోడాను వేసి దాన్ని ఫ్రిజ్ లో పెట్టినా చాలు, ఫ్రిజ్ నుంచి వాసనలు రాకుండా ఉంటాయి. చెమట ఎక్కువగా పట్టే ప్రదేశాల్లో బేకింగ్ సోడాను రాసి 30 నిమిషాలు అయ్యాక స్నానం చేయాలి.

## అన్నాన్ని పదే పదే వేడి చేసి తింటున్నారా.. అయితే జాగ్రత్త..!



ప్రస్తుత తరుణంలో చాలా మంది ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయి. అందరూ జంక్ ఫుడ్ తినేందుకు అలవాటు పడ్డారు. ఇండ్లలో వంట చేసుకుని తినే సమయమే చాలా మందికి లభించడం లేదు. ఇక కొందరు ఇంట్లో కేవలం అన్నం మాత్రమే వండుకుని బయట కూరలను కొని తెచ్చి తింటున్నారు. అందుకనే కర్రీ పాయింట్లు కూడా బోలెడన్ని వెలుస్తున్నాయి. ఇక చాలా మంది ఆహారాన్ని ఒకసారి వండిన తరువాత దాన్ని మళ్లీ మళ్లీ వేడి చేసి తింటుంటారు. తాజాగా వండిన ఆహారాన్ని చాలా మంది తినరు. ఉదయం చేసింది మిగిలిపోయిందని మధ్యాహ్నం తింటారు. మధ్యాహ్నం వండింది మిగులుతుందని రాత్రి తింటారు. మళ్లీ రాత్రి వండింది ఉదయం తింటారు. ఇలా ఈ చక్రం కొనసాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో కొందరు ఎప్పటికప్పుడు వండిన ఆహారాన్ని అసలు తినరు. అయితే ఇది మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**మారిన జీవనశైలి..**
ప్రస్తుతం చాలా మంది జీవన విధానం మారిపోయింది. తాజాగా వండుకుని తినే సమయం లభించడం లేదు. దీంతో ఒకసారి వండిన ఆహారాలనే మరోమారు వేడి చేసి తింటున్నారు. అలాగే వేపుళ్లకు వాడిన నూనెను ఇతర పదార్థాల తయారీకి కూడా ఉపయోగిస్తున్నారు. కూరలు, మాంసాహారం వంటివి మిగిలిపోతే ఫ్రిజ్‌లో పెట్టి వాటిని మరుసటి రోజు వేడి చేసుకుని తింటున్నారు. ఇలా చాలా మంది జీవనశైలి మారిపోయింది. ఇవన్నీ ఆరోగ్యానికి ఎంతో కీడు చేస్తాయి. ముఖ్యంగా గుండెకు చాలా ప్రమాదమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పండుగలు లేదా ఇంట్లో ఇతర సమయాల్లో కొన్ని సార్లు పిండి వంటలు చేస్తుంటారు. ఇందుకు గాను పెద్ద కడాయిని కూడా పెడతారు. దాని నిండా నూనెను పోసి దాంతో రకరకాల పిండి వంటలను తయారు చేస్తారు.

**ఆయిల్‌ను పదే పదే వేడి చేయకూడదు..**
అయితే అలా మిగిలిపోయిన నూనెను వేడి చేస్తే అందులో విష పదార్థాలు తయారవుతాయి. ఈ నూనెతో తయారు చేసే పదార్థాలను తింటే గుండె జబ్బులు వస్తాయి. నాడీ మండల వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుంది. ముఖ్యంగా చాలా వరకు రహదారుల పక్కన బండ్లపై లేదా రెస్టారెంట్లు, హెూటల్స్‌లో అమ్మే ఆహారం పట్ల జాగ్రత్తగా ఉండాలి.

నినాదం మార్కెట్
NINADAM
MARKET

## దేశంలోనే తొలి పాడ్ హోటల్ ఎక్కడ..
## దాని ప్రత్యేకతలేంటో తెలుసా

న్యూఢిల్లీ రైల్వే మెట్రో స్టేషన్‌లో పాడ్ హెూటల్ సౌకర్యం ప్రారంభమైంది. ఇక్కడ కొంత సమయం పాటు లేదంటే రోజంతా విశ్రాంతి తీసుకోవచ్చు అతి తక్కువ ఛార్జీలతో అత్యాధునిక వసతులతో అందుబాటులోకి తీసుకువచ్చారు. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్, మెట్రో స్టేషన్‌కు వచ్చే ప్రయాణీకులకు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ నుండి ఇది ఒక ప్రత్యేక బహుమతి. దేశంలోనే తొలి పాడ్ హెూటల్ ఢిల్లీలో ప్రారంభమైంది. గంటల తరబడి ప్రయాణం రైలులో మాత్రమే చేయవచ్చు. కానీ చాలాసార్లు రైలు ఆలస్యం కావడం వల్ల, రైల్వే స్టేషన్‌లో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. అటువంటి పరిస్థితిలో, న్యూఢిల్లీ రైల్వే స్టేషన్, మెట్రో స్టేషన్‌కు వచ్చే ప్రయాణీకులకు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ నుండి ఇది ఒక ప్రత్యేక బహుమతి. ఇప్పుడు అలాంటి వ్యక్తులు విశ్రాంతి కోసం పాడ్ స్టేషన్‌కు వచ్చి కొన్ని గంటలు లేదా కొన్ని రోజులు కూడా విశ్రాంతి తీసుకోవచ్చు. దీని కోసం వారు చాలా తక్కువ ధర చెల్లించాల్సి ఉంటుంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌కు వచ్చి 4-6 గంటలు విశ్రాంతి తీసుకోవాల్సిన, రైలు కోసం వేచి ఉండాల్సిన లేదంటే రాత్రి సమయం గడపాల్సిన వారికి, ఇది అత్యంత చౌకైన, ఉత్తమమైన వసతి సౌకర్యం.

**పాడ్ హెూటల్ అంటే ఏమిటి?**
ఇది ఒక రకమైన హెూటల్. ఇందులో చిన్న గదులు ఉంటాయి. సాధారణంగా ఒక వ్యక్తి బస చేయడానికి రూపొందించారు. ఈ గదులను పరిమిత స్థలంలో నిర్మించారు. ఇవి నిద్రించడానికి, విశ్రాంతి తీసుకోవడానికి మాత్రమే తయారు చేశారు. ఒక మంచం, చిన్న వార్డ్‌రోబ్ వంటి వస్తువులు అందుబాటులో ఉన్నాయి. తక్కువ బడ్జెట్‌తో ప్రయాణించే వారికి, ఒక రోజు, కొంత సమయం విశ్రాంతి తీసుకోవడానికి ఒక స్థలం అవసరమయ్యే వారికి ఇది సరైనది.

**దేశంలోనే తొలి పాడ్ హెూటల్**
దేశంలోని ఏ మెట్రో స్టేషన్‌లోనైనా ఇలాంటి సౌకర్యం ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి. న్యూఢిల్లీ రైల్వే మెట్రో స్టేషన్ పైన ఉన్న మొదటి అంతస్తులో



నిర్మించారు. ఈ పాడ్ హెూటల్ చాలా విలాసవంతమైన రీతిలో నిర్మించడం జరిగింది. ఒక గదిలో 6 నుండి 12 డార్మిటరీ పడకలు ఉంటాయి. వాటిపై సౌకర్యవంతమైన మందపాటి పరుపులు ఉంటాయి. ఇది కాకుండా, క్లీన్ షీట్లు, దుప్పట్లు, దిండ్లు అందిస్తారు. దీనితో పాటు, గోప్యతను కాపాడుకోవడానికి అన్ని పడకల వెలుపల అందమైన కర్టెన్లు కూడా ఏర్పాటు చేశారు. గదిలో లైట్, ఫ్యాన్‌తో పాటు ఏసీ సౌకర్యం కల్పించారు. ఇంటర్నెట్ కోసం వైఫై సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు.

**అత్యాధునిక సదుపాయాలు**
పురుషులు, మహిళలకు వేర్వేరు వసతి గృహాలు నిర్మించారు. అంతేకాకుండా, శుభ్రమైన మరుగుదొడ్ల కోసం ఏర్పాట్లు కూడా జరిగాయి. ఇక్కడ బస చేసిన తర్వాత ప్రయాణీకులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. వినోదం కోసం వివిధ ఆటలు ఆడటానికి ఏర్పాట్లు చేశారు. క్రికెట్ మ్యాచ్‌లు లేదా సినిమాలు చూడటానికి ప్రొజెక్టర్ కూడా అందించారు. ప్రజలు లాంజ్ ప్రాంతంలో మినీ థియేటర్, పూల్ టేబుల్, ఫుట్‌బాల్ టేబుల్, వివిధ బోర్డ్ గేమ్‌ల సౌకర్యాన్ని కూడా పొందుతారు.

**ఛార్జీలు ఎలాగంటే..?**
ఇక్కడి ఛార్జీల విషయానికి వస్తే, ప్రయాణీకులు రూ.400 చెల్లిస్తే ఆరు గంటలు, రూ.600కి రోజంతా పాడ్ హెూటల్‌లో బస చేయవచ్చు. ఈ సౌకర్యం దేశవ్యాప్తంగా ఢిల్లీకి వచ్చే ప్రజలకు, ముఖ్యంగా కొంత పని కోసం ఇక్కడికి వచ్చి కొంతకాలం తర్వాత తిరిగి వెళ్లాల్సిన వారికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. కొంతకాలం ఇక్కడే ఉండగలరు. ఇక్కడ ఆగి న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో రైలు కోసం వేచి ఉండవచ్చు. విమానాశ్రయానికి వెళ్లాల్సి వస్తే, న్యూఢిల్లీ మెట్రో స్టేషన్ నుండి విమానాశ్రయ లైన్‌ను తీసుకోవచ్చు.

**బుక్ చేసుకోండి ఇలా..!**
ఈ సౌకర్యం న్యూఢిల్లీ మెట్రో స్టేషన్‌లో ఇప్పుడే ప్రారంభించారు. ప్రస్తుతం, ఇది 180 మందికి వసతి కల్పిస్తుంది. మిగిలిన గదులు జూన్ నాటికి సిద్ధం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. అప్పుడు ఇందులో 400 మందికి వసతి ఉంటుంది.

## గోల్డ్ ఈటీఎఫ్‌లకు పెట్టుబడుల వరద..

**- ఏడాదిలో ఎంత పెరిగాయో తెలుసా..?**




ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరూ బంగారం కొనడానికి ఎంతో ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం నెలకొన్న భౌగోళిక, రాజకీయ ఆందోళనల నేపథ్యంలో ఇదే సురక్షితమైన పెట్టుబడి మార్గంగా భావిస్తున్నారు. దీంతో బంగారం ధర రోజు రోజుకూ విపరీతంగా పెరిగిపోతోంది. ఇక భారతీయులకు బంగారం అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పండగలు, శుభకార్యాలు జరిగినప్పుడు బంగారు ఆభరణాలకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది.

అందం కోసమే కాదు భవిష్యత్తు అవసరాల కోసం బంగారం కొనుగోలు చేసేవారు ఇటీవల ఎక్కువయ్యారు. ఈ నేపథ్యంలో గోల్డ్ ఈటీఎఫ్ లలో పెట్టుబడులు విపరీతంగా పెరిగాయి. 2024 ఫిబ్రవరిలో రూ.28,529.88 కోట్లుగా ఉన్న గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్స్ నికర ఆస్తుల ఈ ఏడాది ఫిబ్రవరికి దాదాపు రెట్టింపు అయ్యి రూ.55,677.24 కోట్లకు చేరుకున్నాయి. సాధారణంగా బంగారాన్ని రెండు రకాల పద్ధతుల్లో కొనుగోలు చేస్తారు. సమీపంలోని బంగారు దుకాణానికి వెళ్లి, నచ్చిన ఆభరణాన్నిఎంపిక చేసుకుని, ఆ రోజు ధర ప్రకారం డబ్బులు చెల్లిస్తారు. ఈ విధానంలో మీ దగ్గర భౌతికంగా బంగారం ఉంటుంది. రెండో పద్ధతిలో గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్స్ లో పెట్టుబడి పెట్టవచ్చు. అంటే ఎలక్ట్రానిక్ విధానంలో బంగారం కొనుగోలు చేయడం. డీమ్యాట్ ఖాతా ద్వారా యూనిట్ల రూపంలో బంగారం కొనవచ్చు. ఈ విధానంలో మీవద్ద భౌతికంగా బంగారం ఉండదు. మీరు మొబైల్ ఫోన్ ను ఉపయోగించి కొనుగోలు, అమ్మకాలు చేయవచ్చు. ప్రస్తుతం వీటిలో పెట్టుబడులు విపరీతంగా పెరుగుతున్నాయి. భౌతిక బంగారం, గోల్డ్ ఈటీఎఫ్ లలో పెట్టుబడుల మధ్య కొన్ని తేడాలు ఉంటాయి. భౌతికంగా మన చేతిలో బంగారం లేకపోవడం మినహా గోల్డ్ ఈటీఎఫ్ లలో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. భౌతికంగా బంగారం ఉంటే దాన్ని ఇంటిలో సురక్షితంగా దాచుకోవాలి. లేకపోతే బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలి. కానీ గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్స్ లో బంగారం యూనిట్ల రూపంలో ఉంటుంది. దాన్ని ఎవరైనా దొంగిలిస్తారనే భయం ఉండదు. భౌతికంగా బంగారం కొనడానికి దుకాణానికి వెళ్లాలి. కానీ గోల్డ్ ఈటీఎఫ్ లావాదేవీలను ఫోన్ ద్వారా చేసుకోవచ్చు. దుకాణాల్లో బంగారు ఆభరణాలను కొనుగోలు చేసేటప్పుడు వాటికి తరుగు, మజూరు చార్జీలు వసూలు చేస్తారు. బంగారం ధరకు ఇవి అదనంగా ఉంటాయి. గోల్డ్ ఈటీఎఫ్ లలో మీరు పెట్టుబడికి సరిపడే బంగారం యూనిట్లు మీ ఖాతాలో జమఅవుతాయి. దుకాణాల్లో బంగారు వస్తువు కొనుగోలు చేయాలంటే కనీసం రూ.20 వేలు కావాలి. అయితే గోల్డ్ ఈటీఎఫ్ లలో రూ.75 నుంచి పెట్టుబడి పెట్టవచ్చు. భౌతిక బంగారాన్ని విక్రయించడం కొంచెం కష్టంగా ఉంటుంది. అదే ఈటీఎఫ్ లను ఎప్పుడైనా విక్రయించుకోవచ్చు. ప్రజలకు అత్యధిక రాబడిని ఇచ్చే గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్స్ లో క్వాంటం గోల్డ్ ఫండ్, కోటక్ గోల్డ్ ఈటీఎఫ్, ఐసీఐసీఐ ప్రెడెన్షియల్ గోల్డ్ ఈటీఎఫ్, యాక్సిస్ గోల్డ్ ఈటీఎఫ్, ఇన్వెస్కో ఇండియా గోల్డ్ ఈటీఎఫ్ ప్రముఖంగా ఉన్నాయి.

# డ్రైవర్లకు గుడ్‌న్యూస్..

## ప్రభుత్వం నుంచి ఓలా-ఉబర్ లాంటి ట్యాక్సీ సర్వీసులు!

భారత ప్రభుత్వం క్యాబ్ డ్రైవర్లకు ప్రత్యక్ష ప్రయోజనం కల్పించే ఉద్దేశంతో 'సహకార్ టాక్సీ' అనే సహకార ఆధారిత రైడ్-హెయిలింగ్ సేవను ప్రారంభించనుంది. ఈ విషయాన్ని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రకటించారు. ఓలా, ఉబర్ వంటి ప్రస్తుత రైడ్-హెయిలింగ్ సేవల మాదిరిగా కాకుండా, సహకార్ టాక్సీని సహకార సంఘాలు నిర్వహిస్తాయి.. భారతదేశంలో క్యాబ్ సేవల మార్కెట్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఓలా-ఉబర్ వంటి టాక్సీ సర్వీస్ కంపెనీలు ఈ రంగంలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. కానీ ఇప్పుడు ప్రభుత్వం కూడా ఈ రంగంలోకి అడుగు పెట్టబోతోంది. ప్రస్తుతం క్యాబ్ అగ్రిగేటర్లు డ్రైవర్ల నుండి భారీ కమీషన్లు వసూలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 'సహకార్ టాక్సీ' అనే సహకార ఆధారిత రైడ్-హెయిలింగ్ సేవను ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించారు. ఈ ప్రభుత్వ క్యాబ్ సర్వీస్ లక్ష్యం డ్రైవర్లకు ఎక్కువ లాభాలను అందించడం, వినియోగదారులకు సరసమైన సేవలను అందించడం.

**ప్రభుత్వ టాక్సీ సర్వీస్ ఎలా ఉంటుంది?**
ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ సహకార-నిర్వహణ టాక్సీ సేవ ఓలా, ఉబర్ వంటి ప్రైవేట్ సంస్థలకు గట్టి పోటీనిచ్చేలా రూపొందించారు. ఈ సేవ ప్రధాన లక్ష్యం డ్రైవర్లకు మరిన్ని ప్రయోజనాలు, సాధికారత అందించడం. ప్రస్తుతం క్యాబ్ అగ్రిగేటర్లు డ్రైవర్ల నుండి భారీ కమీషన్లు వసూలు చేస్తున్నారు. ఇది వారి ఆదాయాన్ని పరిమితం చేస్తుంది. కానీ ఈ కొత్త మోడల్‌లో డ్రైవర్లు ప్రత్యక్ష లాభాలను పొందుతారు. ఏ ప్రైవేట్ కంపెనీకి పెద్ద మొత్తంలో కమీషన్ చెల్లించాల్సిన అవసరం లేదు. డ్రైవర్లు ప్రయోజనం పొందుతారు. ఎక్కువ సంపాదించే అవకాశం ఉంటుందని, ఈ క్యాబ్ సేవ వల్ల అతిపెద్ద లబ్ధిదారుడు టాక్సీ డ్రైవర్లేనని అమిత్ షా అన్నారు. అలాగే ఓలా, ఉబర్ వంటి ప్లాట్‌ఫామ్‌లు డ్రైవర్ల నుండి 20-30 వరకు కమీషన్ వసూలు చేస్తాయి. డ్రైవర్లు ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, పెన్షన్ వంటి మరిన్ని సామాజిక భద్రతా ప్రయోజనాలను పొందుతారు. అలాగే ప్రభుత్వ సహకార్ ట్యాక్సీలో భాగంగా లాభాలలో కొంత భాగం డ్రైవర్లకు వెళుతుంది. వారి ఆదాయం పెరుగుతుంది. ఓలా, ఉబర్ వంటి కంపెనీలు భారత



మార్కెట్లో బలమైన పట్టును కలిగి ఉన్నాయి. కానీ అవి తరచుగా అనేక వివాదాలను ఎదుర్కొన్నాయి. పెరిగిన అద్దెలు, పెరిగిన ధరల వల్ల వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు.ప్రస్తుతం క్యాబ్ అగ్రిగేటర్లు డ్రైవర్ల నుండి భారీ కమీషన్లు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం కొత్త క్యాబ్ సర్వీస్ రాక ఈ కంపెనీలకు పెద్ద సవాలుగా మారుతుంది. ఎందుకంటే ఈ సేవ చౌక ఛార్జీలు, ఎక్కువ పారదర్శకత, మెరుగైన ఆర్థిక అవకాశాలను అందిస్తుంది.

# స్తంభించిన పారిశుద్ధ్య సేవలు..
# వీధుల్లో చెత్తకుప్పలు




- **కలెక్టర్ సార్ మమ్మల్ని విధుల్లోకి తీసుకోండి**

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** పట్టణ సుందరీకరణలో వారంతా భాగస్వాములే తెల్లవారుజాము నుంచే పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమై పట్టణం స్వచ్ఛంగా ఉండేందుకు భాగస్వాములవుతున్నారు. అలాంటి కార్మికులను మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో నస్పూర్ వార్డులో ఏప్రిల్ 1 నుంచి పలువురు ఉద్యోగులను విధులకు రాకుండా నిలిపివేశారు. నస్పూర్ వార్డులో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు 130, తాత్కాలిక పద్ధతిలో సుమారు 120 మంది విధులు నిర్వహిస్తున్నారు. తాత్కాలిక ఉద్యోగులను 3 రోజులుగా విధులకు రాకుండా నిలిపివేయడంతో నస్పూర్ వార్డు పరిధిలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా మారింది. చెత్తా చెదారం ఇతర వ్యర్థాలు ఎక్కడికక్కడే దర్శనమిస్తున్నాయి అధికారులు సైతం చూసీ చూడనట్లు వ్యవహరించడంతో చెత్త కుప్పలతో పలు ప్రాంతాలలో దుర్వాసన వెదజల్లుతున్నాయి. ఇదే పరిస్థితి కొన్ని రోజులు ఉంటే వ్యాధులకు నిలయంగా తయారవుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆపరిశుభ్రత, దుర్వాసన కారణంగా ప్రజలకు సమస్యలు తప్పడం లేదు. అధికారులు పరిష్కార చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

స్వచ్ఛత జాడేది. ప్రజలందరు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు దిశా నిర్దేశం చేస్తారు వ్యక్తగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే కలిగే ప్రయోజనాలను చివరిస్తారు యంత్రాంగం



నిర్లక్ష్యంతో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉంది. కాలువల వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా మారింది నస్పూర్ వార్డు పరిదిలో ఎక్కడ చూసిన చెత్తా, చెదారం దర్శనమిస్తోంది. లి ప్రశ్నార్థకంగా ఉద్యోగుల భవితవ్యం.. నస్పూర్ పురపాలిక సంఘంలో కాంట్రాక్టు ఉద్యోగుల ఎంపికలో అధికార యంత్రాంగం నిబంధనలకు నీళ్లు వదిలిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపాలిటీ అవసరాల దృష్ట్యా పాలకవర్గం ఇష్టారీతిన తాత్కాలిక పద్దతిలో ఉద్యోగులను విధుల్లోకి తీసుకున్నారు. మొదటగా 3 నెలల కోసం తీసుకున్న వారిని ఇంకా అలాగే కొనసాగిస్తున్నారు. పాలక వర్గం తీర్మాణాలతో తాత్కాలికంగా సిబ్బందిని నియమించుకోవడం జరిగింది. ప్రస్తుతం సమారుగా 120 పైగా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది పాలక వర్గం తీర్మాణంతో రెన్యువల్ చేస్తూ ఉన్నారు. వేతనాల ఇవ్వడం కోసం నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మంచిర్యాల కార్పొరేషన్ లో నస్పూర్ మున్సిపాలిటీ కలవడంతో అందులోని సిబ్బందిని విధుల్లోకి తీసుకోవడంపై సందిగ్ధం నెలకొంది. ఏప్రిల్ 1 నుంచి వారిని విధుల్లోకి తీసుకోకుండా నిలిపివేయడంతో ఆందోళన చెందుతున్నారు.

**కలెక్టర్ సార్ ప్రత్యేక చొరవ చూపాలి.**

ఉద్యోగుల విషయంలో కలెక్టర్ కుమార్ దీపక్ ప్రత్యేక చొరవ చూపాలని ఉద్యోగులు కోరుతున్నారు. చాలీచాలని వేతనాలతో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న అకస్మత్తుగా నిలిపివేయడంతో కుటుంబ పోషణ భారంగా మారుతుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎల్ఆర్ఎస్ గడువు పెంచడం హర్షనీయం

- **సామన్యులకు ఊరట కల్పించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు**
- **రియల్ ఎస్టేట్ ఎజెంట్‌ల సంఘం జిలా అధ్యక్షుడు ఎరుకల రమేష్**



**పెద్దపల్లి, ఏప్రిల్3 (నినాదం) :** కాంగ్రెస్ ప్రభుత్వం అంటెనే పేదల పక్షపాతి అని మరో మారు రుజువు అయిందని పెద్దపల్లి జిల్లా రియల్ ఎస్టేట్ ఎజెంట్ ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల రమేష్ అన్నారు. ఎల్ ఆర్ ఎస్ సర్వర్ ఇబ్బందుల వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎల్ ఆర్ ఎస్ గడువు పెంచాలని తాము చేసిన విజ్ఞప్తి కి స్పందించి మరో నెల రోజుల పాటు గడువు ను పెంచడం హర్షనీయమని ఇందుకు గానూ ప్రభుత్వానికి తమ సంఘం మరియు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.రియల్ ఎస్టేట్ రంగానికి సంబందించి ఎజెంట్ల పాత్ర కీలకంగా పనిచేస్తుందని కోనుగోలుదారులకు మరియు అమ్మకము దారులకు సంబందించిన విషయంలో ఎజెంట్ ల వ్యవస్థ కీలకమని అయితే కొందరు ఎజెంట్ల వ్యవస్థ పై తప్పుడు కథనాలు రాసి ఎజెంట్ల వ్యవస్థ ను అవమాన పరచడం జరుగుతుందని ప్రజలకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మధ్య మంచి చెడు వివరించి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కీలక భూమిక పోషిస్తున్న ఎజెంట్ల వ్యవస్థ పై బుర దచల్లడం ఇప్పటి కైనా మానుకోవాలని ఆయన హెచ్చరించారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి




**చెన్నూర్ ఏప్రిల్ 3 ( నినాదం న్యూస్) :** చెన్నూరు మండలం అక్క పెల్లి గ్రామంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మూలా రాజిరెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తుందని తెలియజేశారు పేద ప్రజల కొరకు తెల్ల రేషన్ కార్డు, అంత్యోదయ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబం కు సన్నబియ్యం అందేటట్టు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పేద ప్రజలందరూ బియ్యం తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చల్లారామి రెడ్డి, మోహన్ రెడ్డి, సుశీల్ కుమార్, చింతల శ్రీనివాస్, భద్రాచరి, రమేష్, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పెద్దపల్లి డీసీపీ




**8ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్3 (నినాదం న్యూస్) :** పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసులలో సిజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సిఐ ని అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు. డిసిపి పెద్దపల్లి తో ఏసీపి గోదావరిఖని మడత రమేష్ ఉన్నారు.

## రోబోటిక్ ఏఐ వర్క్ షాప్‌లో గాయత్రి విద్యార్థుల ప్రతిభ

- **విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం**
- **అభినందించిన విద్యా సంస్థల అధినేత శ్రీనివాస్**



**పెద్దపల్లి, ఏప్రిల్3(నినాదం) :** రోబోటిక్,ఏ.ఐ వర్క్ షాప్ లో గాయత్రి విద్యార్థులు ప్రతిభ చాటారు.ప్రతిభ కనబరిచిన గాయత్రి విద్యార్థు లకు సర్టిఫికెట్ల ప్రదానం చేశారు.అనంతరం విద్యార్థులను గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ అభినందించారు.పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న రోబోటిక్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి బాట్ లైవ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్క్ షాప్ లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు గురువారం గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ చేతుల మీదుగా బాట్ లైవ్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ కుమార్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన వర్క్ షాప్ కి అద్భుతంగా స్పందించి వర్క్ షాప్ ని విజయవంతం చేసిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.అలాగే ఏ ఐ సాఫ్ట్ వేర్ పట్ల అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహిం చినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వకీల్‌పల్లి గనిలో వెంటిలేషన్ మెరుగుపరచాలి

- **మేనేజర్‌కు వినతిపత్రం సమర్పణ**
- **ప్రమోషన్ పొందిన వారికి లెటర్స్ ఇవ్వాలి**
- **ఉత్పత్తికి 100శాతం సహకరించాం**
- **కార్మికుల సమస్యలపై దృష్టి పెట్టాలని సూచన**
- **ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్**



**8ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్3 (నినాదం న్యూస్):** ఆర్జీ టు ఏరియాలోని వఖిల్ పల్లి గనిలో గల కంటిన్యూస్ మైనర్ ప్యానల్ నందు వెంటిలేషన్ సరిగా లేక కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, కనుక తక్షణమే యుద్ధ ప్రాతిపదికన వెంటిలేషన్ సమస్యను పరిష్కరించాలని ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్, తెలంగాణ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం ఏరియాలోని వకీల్ పల్లి గనిని సందర్శించి ఫిట్ సెక్రెటరీ జగదీష్ అధ్యక్షతన అక్కడి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది, అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మేనేజర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్పత్తికి 100శాతం ఐఎన్టియుసి పక్షాన మేము సహకరించాం కనుక మా యొక్క కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కూడా యాజమాన్యం చొరవ చూపాలని ఆయన కోరారు. ప్రమోషన్ పొందిన కార్మికులకు ఎలాంటి కొర్రీలు పెట్టకుండా వెంటనే ప్రమోషన్ లెటర్స్ ను అందజేయాలని ఆయన కోరారు. కార్మికులందరికీ ఎల్ఈడీ లైట్లు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల సంక్షేమ అవసరాల నిమిత్తం ఫ్రీ షిఫ్ట్ కార్మికులకు వెల్ఫేర్ సెక్షన్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఫ్రీ షిఫ్ట్ కార్మికులు అండర్ గ్రౌండ్ లోకి దిగేటప్పుడు చైర్ లిఫ్ట్ పూర్తిస్థాయిలో నడిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన డిన్నర్ షెడ్ పనులను పూర్తి చేసి, వినియోగంలోకి తేవాలన్నారు. కార్మికుల సంఖ్య ఎక్కువగా ఉండటం వలన లాకర్లను సరిపడా ఉండేట్టు చూసి, అట్టి ప్రదేశంలో లైటింగ్ ను ఏర్పాటు చేయాలన్నారు. కార్మికుల రక్షణను దృష్టిలో పెట్టుకొని బూట్లను,హ్యాండ్ గ్లౌజులను సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. కొత్తగా వచ్చిన కార్మికు లకు యూనిఫామ్ తో పాటు తదితర వస్తువులను స్టోర్ లోఅందు బాటులో ఉంచాలన్నారు. టెక్నీషియన్లకు సరిపడా గదుల, బాత్రూం ల, నాణ్య మైన టూల్స్ సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్మికుల వినియోగిస్తున్న బాత్రూములు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తోకల సమ్మయ్య,బర్ల రవీందర్, ఓసిపి త్రీ ఫిట్ సెక్రెటరీ కొంగర రవీందర్ పాల్గొన్నారు.

## ఇంటిని కూల్చివేతతో సొంతపార్టీ నేతలపై విమర్శలు

- **సారయ్యగౌడును పార్టీ నుండి సస్పెండ్ చేయాలి**
- **బాధితులను పరామర్శించిన మాజీ చైర్మన్ రాజయ్య**
- **టీపీసీసీ ప్రచార కార్యదర్శి భూషణవేన రమేష్ గౌడ్**



**పెద్దపల్లి, ఏప్రిల్3 (నినాదం):** పెద్దపల్లి పట్టణం భూతం,నగర్ లోని పేదవాడి ఇంటి కూల్చివేతో కాంగ్రెస్ పార్టీలో కుల కుంపటి చెలరేగింది.ఇంటిని కూల్చివేయడంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కాల్వ శ్రీరాంపూర్ మాజీ జడ్పిటీసీ గోపగాని సారయ్య గౌడ్ హస్తం ఉందని సొంత పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.అనంతరం గురువారం బాధితుడు దేవరకొండ సత్యనారాయణ కుటుంబాన్ని,పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య,టి.పి.సి.సి. ప్రచార కార్యదర్శి భూషణవేన రమేష్ గౌడ్ పరామర్శించారు.ఈ మేరకు విలేకరులతో మాట్లాడుతూ,కాంగ్రెస్ నేత సారయ్య గౌడ్ పై కాటుక విమర్శలు చేశారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పక్కనే ఉంటూ ఆయనకు చెడ్డపేరు తీసుకురావడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ ఘటనకు ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని రాజయ్య పేర్కొన్నారు.మాజీ ప్రజాప్రతినిధిగా బాధితుల పక్షాన న్యాయం చేయాల్సింది పోయి,పోలీసులను అడ్డం పెట్టుకొని ఇంటిని ఎలా కూలుస్తారని ప్రశ్నించారు.కోర్టు ఆదేశాల్లో ఎక్కడా పోలీసులు ప్రొటెక్షన్ చేయాలని లేదని,అలాంటప్పుడు పోలీసులకు ఎందుకంతంత అత్యుత్సాహమని ప్రశ్నించారు.ఇందులో న్యాయవాదుల ప్రమేయం ఉందని అనుమానాలు వ్యక్తపరిచారు. పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తించిన కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పిటీసీ గోపగాని సారయ్య గౌడును పార్టీ నుండి సస్పెండ్ చేసేలా రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేస్తామని సీనియర్ కాంగ్రెస్ నేత భూషణవేని రమేష్ గౌడ్ తెలిపారు.బాధితుల పక్షాణ చివరివరకు నిలుస్తామని, కులం పేరుతో రాజకీయాలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. వారివెంట కాంగ్రెస్ నాయకులు దోమల శ్రీనివాస్,అక్కపాక నరేష్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు విజయగిరి శ్రీనివాస్,కట్ట సదానందం,బసవపాత్రుని వెంకటనర్సయ్య,శ్రీరామోజు రాజు, విజయగిరి వెంకటేష్,కట్ట మనోహర్,బెజ్జంకి శ్రీనివాస్,కటుకోజ్వల రమేష్, ముత్తోజు రాజు,బస్వపాత్రుని శంకర్,జక్కోజు రమేష్, ఉన్నారు.

## బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**పెద్దపల్లి, ఏప్రిల్3 (నినాదం) :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామ గ్రామాన నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,జిల్లాలో పార్టీని విస్తరించేందుకోసం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఈనెల 4న గోదావరిఖనిలోని సరస్వతి శిశుమందిరంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఇట్టి సమావేశానికి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే,జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి,రాష్ట్ర ప్రధా న కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్,కార్యక్రమాల రాష్ట్ర కమిటీ సభ్యులు ఎరబెల్లి రఘునాథరావు హాజరుకానున్నట్లు ఆయన వివరించారు. ముఖ్యకార్యకర్తల సమా వేశానికి నాయకులు తరలిరావాలని సంజీవరెడ్డి పిలుపునిచ్చారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

- అదనపు కలెక్టర్ డీ.వేణు



**పెద్దపల్లి, ఏప్రిల్3 (నినాదం):** దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో దొడ్డి కొమురయ్య 98 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి రక్తపు చుక్క అని,నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మగౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడని,ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం కాకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి,సంఘ అధ్యక్షులు మల్లేశం,జిల్లా అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ భూములు అమ్మొద్దు

- **బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి**
- **ఆరు హామీల కోసం 600 అబద్ధాలు చెబుతున్న ప్రభుత్వం**




**సుల్తానాబాద్, ఏప్రిల్ 03 (నినాదం న్యూస్) :** హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని, బియ్యం పథకానికి ప్రధాన మంత్రి మోడీ ఫోటో ముద్రించాలని పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో వి లేకరులతో సమావేశంలోఆయన మాట్లాడుతూ, తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూము లను అమ్ము కోవడం ఎంతవరకు సమాంజసమని ప్రశ్నించారు.400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభు త్వము విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఆ రు గ్యారంటీలు అనే మోసపూరితమైన హామీల తో ప్రభుత్వం ఏర్పడి, 6వందల అబద్ధాలు చెబు తూ ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తా రు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలను ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమ ర్శించారు. 16 నెలలకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల చేత విమర్శలు ఎదుర్కొంటుందని అన్నారు. పేద ప్రజలకు పంపిణీ చేసే బియ్యం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని, దీని కోసం పదివేల కోట్ల రూ పాయలు చెల్లించిందని అన్నారు. జిల్లాలోని 4 11 మంది రేషన్ డీలర్లు సన్న బియ్యం పథకం పైప్రధాన మం త్రి మోడీ ఫోటో ముద్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి కడారి అశోక్ రావు,జిల్లా కార్యదర్శి చౌదరి మహేందర్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు, బిజెపి శ్రేణులు నాగుల మల్యాల తిరుపతి, కోట నాగేశ్వర్, కామని రాజేంద్రప్రసాద్, శంకరయ్య, ఎల్లంకి రాజు, ఎనగందుల సతీష్, కందునూరి కు మార్, గుడ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాట్లు కబ్జా : బాధితుల ఆందోళన



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 3(నినాదం న్యూస్):** తమ ప్లాట్లు కబ్జా చేశారని న్యాయం చేయాలని బాధితులు ఫ్ల కార్డులతో వెంచర్ ముందు గురువారం ఆందోళన చేపట్టారు. మంచిర్యాల పట్టణంలోని గర్మిళ్ల శివారు 290 సర్వే నెంబర్ లో ని వెంచర్ లో యజమానులు సుమారు 137 ప్లాట్లు ఏర్పాటు చేశారు. 2004 సంవత్సరంలో వెంచర్ యజమానులు ప్లాట్లను విక్రయించారు. ముదాం శ్రీనివాస్ అనే వ్యక్తి నాకు 1.25 గుంటల భూమి ఇక్కడ ఉందని గుర్తుతెలియని వ్యక్తులతో కలిసి మా యొక్క హద్దురాళ్ళను తొలగించారు. 21 ప్లాట్లను కబ్జా చేసి కంచవేసి సిమెంట్ పోల్స్ వేసి దౌర్జన్యంగా ఆక్రమించుకున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని ధర్నా చేస్తున్న వారి వద్దకు పోలీసులు చేరుకొని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని పేర్కొన్నారు. దీంతో వారు ఆందోళన విరమించారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకుందాం




**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 3(నినాదం న్యూస్):** దేశంలో రాజ్యాంగాన్ని కాపాడు కోవాలని నస్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సుర్మిల్ల వేణు పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు, డిసిసి అధ్యక్షురాలు సురేఖ పిలుపు మేరకు శ్రీరాంపూర్ లో గురువారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నూకల రమేష్, కోఆర్డినేటర్ అంకతి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు వార్డు అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయడం జరిగింది

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి : రూరల్ సీఐ సుధాకర్

**చెన్నూర్, ఏప్రిల్ 3 (నినాదం న్యూస్) :** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగా లని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్ హెచ్చరించారు కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో చెన్నూర్ రూరల్ సర్కిల్ లో పరిది లో గల కోటపల్లి నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిది లోని రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు అనంతరం రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెదిలి మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొన కూడదని సూచించారు. గ్రామాల్లో జరిగే ప్రతి సమాచారాన్ని పోలీస్ లకు తెలియజేయాలని పేర్కొన్నారు చట్టవ్యతిరేక మైన కార్యక్రమాలలో పాల్గొన కూడదని ఎటువంటి కేసుల్లోనైనా పాల్గొంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోటపల్లి నీల్వాయి ఎస్సై లు రాజేందర్, శ్యామ్ పటేల్, పాల్గొన్నారు



# ప్రతిఒక్కరూ సన్న బియ్యం తీసుకోవాలి

- రాష్ట్ర మంత్రి సీతక్క





**మంగపేట, ఏప్రిల్ 03 ( నినాదం న్యూస్) :** ధనికుడు పేదవాడు ఒకే రకమైన బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ) అన్నారు. గురువారం మండలంలోని కమలాపురం, మంగపేట గ్రామాలలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన పేదలు అనేక ఇబ్బందులు గురయ్యా రని, పేదల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు సరిపడా సన్న వదలను రైతులుపండించారని, రైతులు పండించిన సన్న వడ్లను ప్రభుత్వమే కొను గోలు చేసి రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లించి తిరిగి పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 2013 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆహార భద్రత చట్టం తెచ్చి ప్రతి ఒక్కరికి ఉచితంగా బియ్యం ఇవ్వాలని నిర్ణయించడంతో రాష్ట్రంలో కేంద్రం లో ఏ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అదే తరహాలో పనికి ఆహార పథకం ప్రవేశపెట్టిం దని అన్నా రు. భూమిలేని నిరుపేద కూలీలకు సంవత్స రానికి 12 వేల రూపా యలను అందించాలని నిర్ణయం చేసి మొదటి దఫాగా 6 వేలు ఇప్పటికే ఒదించడం జరిగిందని రానున్న రోజులలో మరో ఆరువేల రూపాయలు అందిస్తామని అన్నారు. కూలి పనికి వెళ్తున్న కూలీలు తమ పేర్లను తప్పక నమోదు చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాలలోని మహిళలు పలు వ్యాపారాలు చేసుకోవడానికి ఇప్పటికే జిల్లాలో 251 కోట్ల రూపాయలను అందించామని, 9 కోట్ల వడ్డీ రూపాలను వారి ఖాతాలో జమ చేశామని అన్నారు. రేషన్ కార్డు లేని నిరుపేదలకు రానున్న రోజులలో నూతన రేషన్ కార్డులను అందిస్తామని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడమే కాకుండా గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సైతం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన ప్రజలు తిండి తినలేకపోయారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి ఒక్కరు వాడకం చేసుకోవాలని, వాటిని అమ్ముకోకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ధనవంతుడు ఎలాంటి ఆహారం తీసుకుంటున్నారో అలాంటి ఆహారమే పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, ప్రభుత్వం అందిస్తున్న బియ్యంతో ఆహారం తీసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసివిఎస్ఓ డిఎం రాంపతి, తహసీల్దార్ తోట రవీందర్, ఎంపీడీఓ భద్రు నాయక్, డిప్యూటీ తహసీల్దార్ జే.మల్లేశ్వర రావు, ఎంపీఓ ఎం.మమత, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ బి.శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు కే.కిషోర్ కుమార్, బి.సురేష్ పాల్గొన్నారు.

## ఆర్కే-6 గనిలో.. ఘనంగా చండీయాగం



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 3(నినాదం న్యూస్):** సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని సంస్థ డైరెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. గురువారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-6 గని వద్ద నిర్వహించిన చండీయాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చండీయాగం ద్వారా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు శుభం కలగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్, గని మేనేజర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన



**మంథని టౌన్, ఏప్రిల్3 (నినాదం న్యూస్) :** మంథని నియోజకవర్గం లో ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శుక్రవారం పర్యటించ నున్నారు.మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 5 మండలాలకు(కాటారం, మహాముత్తారం, మలహర్ రావు,మహాదేవ్ పూర్, పలిమెలకు) సంబంధించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాటారంలోని బీఎల్ఎం గార్డెన్స్ లో మంత్రి చేతుల మీదుగా ప్రారంభించ నున్నారు.సాయంత్రం 6 గంటలకు నాలుగు మండలాలు (మంథని,రామగిరి,ముత్తారం, కమాన్పూర్,పాలకుర్తి 4 గ్రామాలకు) సంబంధించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంథని పట్టణం లోని శివ కిరణ్ గార్డెన్స్ లో మంత్రి చేతుల మీదుగా ప్రారంభించ నున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 3(నినాదం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి జిల్లా అధికారులతో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంతో పాటు రాష్ట్రస్థాయిలో జిల్లాకు సంబంధించి వస్తున్న దరఖాస్తులపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ప్రజావాణిలో త్రాగునీరు, పోడు భూములు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పింఛన్లు, రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాకు సంబంధించి అందిన దరఖాస్తులను ఆయా ప్రాంతాల పరిధిలోని అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసం మండల, సబ్ డివిజన్, జిల్లా స్థాయిలలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాల్లో అందుతున్న దరఖాస్తులలో పొందుపరిచిన విషయాన్ని పరిశీలించి రెవెన్యూ రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో సందర్శించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలు పెంచడం లక్ష్యం : కలెక్టర్ కుమార్ దీపక్




**చెన్నూర్, ఏప్రిల్3 (నినాదం న్యూస్) :** భూగర్భ జలాలు పెంచడం వాటర్ షెడ్ పథకం ముఖ్య లక్ష్యం అని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. గురువారం జైపూర్ మండలంలో మిట్టపల్లి గ్రామంలో వాటర్ షెడ్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రాంగ ణంలో మొక్కలు నాటడం, విద్యార్థులకు పచ్చదనాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడం జరిగిందని పేర్కొన్నారు. వాతావరణ సమతుల్యత నీటి సంరక్షణ మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా ఎంతో కీలకమని, మొక్కలు నాటడం ద్వారా వాతావరణ సమతుల్యత సాధించవచ్చని తెలిపారు. భూసారం పెంపొందించి వ్యవసాయాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో వాటర్ షెడ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.. మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించవచ్చని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.

NINADAM CINEMA

## సిద్ధార్థ్.. భాస్కర్ మధ్య గ్యాప్



**అదంతా సినిమాలో మామూలే అని వివరణ**

సిద్ధార్థ్ జొన్నలగడ్డ హీరోగా నటిస్తూ, బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో 'జాక్' అనే సినిమా రూపొందింది. ఈ నెల 10న విడుదల కానున్న ఈ చిత్రం చిత్రీకరణ సమయంలో వీరిద్దరి మధ్య గ్యాప్ పెరిగిందని, సిద్ధార్థ్, దర్శకత్వంలోనూ ఆసక్తి చూపిస్తూ సృజనాత్మక పనుల్లో ఎక్కువగా పాల్గొంటున్నాడని, ఇది భాస్కర్‌కు అసంతృప్తి కలిగించిందని, ఒక పాటను భాస్కర్ లేకుండా చిత్రీకరించారని సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వ్యాపించాయి. ట్రైలర్ విడుదల కార్యక్రమంలో సిద్ధార్థ్ భాస్కర్ ఈ అంశంపై స్పష్టత ఇచ్చేందుకు ప్రయత్నించారు. సినిమా అనేది టీం వర్క్ తో కూడిన ప్రక్రియ, అందరూ చిత్రం కోసం శ్రమిస్తారు, తమ డిస్కషన్ గదిలోకి వెళ్తే అది ఒక యుద్ధ రంగంలా అనిపిస్తుందని, సినిమా కోసం తాము వాదించుకుంటాం, తిట్టుకుంటాం కొట్టుకునేదాకా వెళ్తాము, కానీ ఆ గది నుంచి బయటకు వచ్చిన తర్వాత అన్నీ మర్చిపోతామని భాస్కర్ అన్నారు. సిద్ధార్థ్‌కు అన్ని విషయాలపై లోతైన అవగాహన ఉందని, అది సినిమాకు ఒక బలంగా మారుతుందని, ఒక సన్నివేశాన్ని అతనికి అప్పగించి నిశ్చింతగా ఉండవచ్చని, కెమెరా వద్ద 'రోలింగ్..కట్' అని చెప్పడమే సరిపోతుందని భాస్కర్ అభిప్రాయపడ్డారు. సిద్ధార్థ్ కూడా గండిపేట వద్ద ఒక పాటను దర్శకుడు లేకుండా తీశామని, అయితే ఆ సమయంలో భాస్కర్ ఎడిటింగ్ పనుల్లో నిమగ్నమై ఉన్నారని అన్నారు, 'మీరు ఏసీ గదిలో పని చేయండి, మేము ఎండలో కష్టపడతాం' అని ఇద్దరూ సరదాగా మాట్లాడుకున్నామని, భాస్కర్‌కు తెలియకుండా లేదా ఆయన అనుమతి లేకుండా సాంగ్ షూట్ ఎలా సాధ్యమవుతుందని సిద్ధూ జొన్నలగడ్డ మీడియాను ప్రశ్నించారు.

## స్పిరిట్‌లో రామ్‌గోపాల్ వర్మ



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో 'స్పిరిట్' అనే భారీ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా ? అని ఎదురుచూస్తు న్నారు ఫ్యాన్స్. అయితే రీసెంట్ గా ఉగాది పండుగా వేడుకలలో పాల్గొన్న సందీప్ మాట్లాడుతూ.. ప్రభాస్ స్పిరిట్ సినిమా షూటింగ్‌ను మెక్సికోలో జరుపబోతున్నట్లు- ప్రకటించాడు. ఇంతకంటే ఏం అప్‌డేట్ ఇవ్వలేమని తెలిపాడు. ఇదిలా ఉంటే ఈ మూవీలో స్పెషల్ క్యారెక్టర్ చేయబోతున్నారనే వార్తలపై తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ స్పందించాడు. వర్మ ఇంతకు ముందు ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో స్పెషల్ క్యామియో చేసిన సంగతి తెలిసిందే. చీఫ్ చింటు అనే స్ట్రీట్ ఫుడ్ వ్యాపారిగా ఆయన ఈ మూవీలో కనిపించాడు. ఆయన కనిపించిన సీన్స్ కొద్ది సేపే అయిన థియటర్లో ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో సందీప్ రెడ్డి తీస్తున్న 'స్పిరిట్' సినిమాలోనూ ఆర్జీవీ నటిస్తారని టాక్ నడిచింది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వర్మ.. ప్రభాస్ తో మరోసారి కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం పై క్లారిటీ- ఇచ్చాడు.. ' 'స్పిరిట్' సినిమాలో నేను ఓ క్యారెక్టర్ ప్లే చేస్తున్నాననే వార్త చాలా రోజులుగా వింటు-న్నాను. కానీ ఇందులో ఏమాత్రం నిజం లేదు. ఎందుకంటే అసలు నేను సందీప్ వంగాని ఎప్పుడూ అడగలేదు. దాని గురించి నాకు ఏమీ తెలియదు. నాకు అశ్వినీ దత్, ప్రభాస్ తెలుసు. సరదాగా 'కల్కి' లో చేయమని అడిగారు.. చేశాను అంతే.

## నా దృష్టిలో వయస్సు ఓ నెంబర్ మాత్రమే



వ్యక్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేయడంపై కరీనా సెన్సేషనల్ కామెంట్స్ వ్యక్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేయడంపై కరీనా కపూర్ సెన్సేషనల్ కామెంట్స్ చేసింది. ఓ ఈవెంట్‌కు హాజరైన ఈ బాలీవుడ్ బ్యూటీ మనం ఎప్పుడు యాక్టివ్‌గా ఉంటేనే సినీ పరిశ్రమలో చాన్సులు వస్తాయని వెల్లడించింది. నా దృష్టిలో ఏజ్ నెంబర్ మాత్రమేనని తెలిపింది. ముసలితనంలో వచ్చే ఏ సమస్య అయినా.. ఫేస్ చేయడానికి ఫిట్‌గా ఉండాలని భావిస్తున్నానని పేర్కొంది. అంటే డెబ్బై ఐదు ఏళ్లు వచ్చాక కూడా ఒకవేళ సెట్స్‌కు వెళ్లాల్సి వస్తే మరేఆలోచనా లేకుండా వెళ్లగలగాలని కరీనా చెప్పుకొచ్చింది. మనవరాళ్లను ఎత్తుకుని వంగగలగడమే కాకుండా.. లైఫ్ లాంగ్ వర్క్ చేయాలంటూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. కాగా ఫిట్‌గా, అందంగా ఉండాలంటే ట్రీట్మెంట్లకు బదులుగా హెల్తీ ఫుడ్ తీసుకోవాలని సూచించింది. అలాగే తను టీనేజ్‌లో డైట్ ఫాలో కాలేదని తెలిపింది. అలాగే కిచిడి తినకుండా ఉండలేనని.. దానికి తగ్గట్లుగా వ్యాయామం కూడా తప్పకుండా చేస్తానని వెల్లడించింది. అలాగే ప్రతి ఒక మహిళ..వారికి నచ్చినట్లుగా బతకాలని.. ఆత్మవిశ్వాసంతో ఉండాలని పేర్కొంది. ప్రస్తుతం బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## రాహుకేతు పూజలో పూజాహెగ్డే



శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సినీ నటి పూజా హెగ్డే దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి ఆమె రాహుకేతు సర్ప దోష నివారణ పూజలు చేశారు. అనంతరం శ్రీ వాయు లింగేశ్వర స్వామి సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక దేవిని దర్శించుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే అనతి కాలంలోనే దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించిన ఈ అమ్మడుకి ఇప్పుడు తెలుగు సినిమాలలో అవకాశాలు తగ్గాయి. ఎంత త్వరగా తెలుగులో మార్కెట్ వచ్చిందో అంతే త్వరగా తన ఫేమ్ కూడా పోగొట్టుకుందని చెప్పాలి. హెగ్డే దాదాపు రెండున్నరేళ్ల నుంచి తెలుగు సినిమాలో కనిపించలేదు. ఇక ఇలా తెలుగు సహా సౌత్ సినిమాల్లో కనుమరుగు అయిపోయింది అనుకున్న పూజా హెగ్డే, మళ్ళీ ఇపుడు వరుస సినిమాలు లైన్ లో పెట్టింది. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న 'రెట్రో' లో హీరోయిన్ గా కనిపిస్తుంది. అలాగే, రజినీకాంత్ 'కూలీ' సినిమాలో పూజా స్పెషల్ సాంగ్ చేయనుంది. రాఘవ లారెన్స్ 'కాంచన 4' మూవీలో కూడా నటించనున్నట్లు సమాచారం. అలాగే హిందీలో కూడా ఓ మూవీ చేస్తోంది. అయితే అవకాశాలు వచ్చాయి కానీ అవి ఎంతవరకు హిట్ అనేది విడుదల అయిన తర్వాత తెలుస్తుంది.




## హిట్-3లో కార్తీ ఎంట్రెన్స్




అగ్ర కథానాయకుడు నాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమాలో తమిళ నటుడు కార్తీ అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. కొందరు ఏమో కార్తీ నానితో కలిసి కనిపిస్తాడని ప్రచారం చేస్తుండగా.. మరికొందరు కార్తీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించవచ్చని అంటున్నారు. 'హిట్ 3' క్లైమాక్స్ లో కొత్త హీరో ఎంట్రీ ఇస్తాడని ఆ హీరో పాత్రలోనే కార్తీ రాబోతున్నాడని.. ఇది 'హిట్ 4' కి లీడ్ ఇస్తుందని కూడా టాక్ నడుస్తుంది. కాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక హిట్ 3 విషయానికి వస్తే.. -క్రై-మ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌తో రానున్న ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు. కన్నడ బ్యూటీ- శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఆ మధ్య రిలీజ్ చేసిన హిట్ 3 -ట్రైలర్ విశేషంగా ఆకట్టు-కుంది. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంట్లంల్గ÷నర్ గా వచ్చిన హిట్ 3 -ట్రైలర్ అందరిని ఆశ్చర్యపరిచింది. నేచురల్ స్టార్ కాస్త మోస్ట్ వైలెంట్ స్టార్ గా మారాడనే కామెంట్స్ వినిపించాయి. ఈ సినిమాలో నాని తో పాటి మరొక స్టార్ హీరో కూడా నటిస్తున్నాడట. కోలీవుడ్ స్టార్ హీరో అయిన కార్తీకి టాలీవుడ్ లో మంచి మార్కెట్ ఉంది. ఈ స్టార్ హీరో సినిమాలు తమిళ్ తో పాటు తెలుగులోను మంచి కలెక్షన్స్ రాబడతాయి. కాగా సర్దార్, వా వాతియార్ వంటి సినిమాలో పోలీస్ రోల్ లో అదరగొట్టిన కార్తీ ఇప్పుడు హిట్ 3 లో ఓ ముఖ్య పాత్రలో కనిపించబోతున్నాడని సమాచారం. త్వరాలోనే అందుకు సంబంధించి త్వరలోనే అధికారకే ప్రకటన రానుంది. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ సినిమాను వరల్డ్ వైడ్ గా మే 9 న రిలీజ్.కానుంది

## ఆహాలో హోంటౌన్ వెబ్ సీరిస్

**పాతరోజులు గుర్తుకు వచ్చాయన్న రాజీవ్ కనకాల**




రాజీవ్ కనకాల, ఝాన్సీ ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'హోం టౌన్' మనసుని హత్తుకునే కుటుంబ కథతో రూపొందింది. ఈ సిరీస్‌కు శ్రీకాంత్ దర్శకత్వం వహించారు. ఆహా వేదికగా శుక్రవారం నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం మీడియా వాళ్ల కోసం ప్రత్యేకంగా సిరీస్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాజీవ్ కనకాల మాట్లాడారు. ఇది తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సిరీస్ చూసిన తర్వాత ప్రేక్షకులకు చిన్ననాటి రోజులు గుర్తుకు వస్తాయన్నారు.మేము కూడా ఇప్పుడే ఈ సిరీస్‌ను పూర్తిగా చూశాం. కొన్ని ఎపిసోడ్స్ చూస్తుంటే 35 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయాను. నా చిన్ననాటి లవ్‌స్టోరీలు, స్నేహితులతో చేసిన అల్లరి అన్నీ గుర్తుకువస్తున్నాయి. నటీనటులందరూ చక్కగా యాక్ట్ చేశారు. శ్రీకాంత్ దీనిని ఎంతో హృద్యంగా రూపొందించారు. మాతోపాటు- సిరీస్ చూసిన వారి రియాక్షన్స్ చూసి ఆనందంగా అనిపించింది. సిరీస్‌ను రూపొందించడంలో నిర్మాత మాకెంతో సపోర్ట్‌గా నిలిచారని రాజీవ్ తెలిపారు. అనంతరం నిర్మాత నవీన్ మాట్లాడుతూ.. తర్వాత సంస్థ నుంచి వస్తోన్న వెబ్ సిరీస్ ఇది. అందులో యాక్ట్ చేసిన ముగ్గురు పిల్లలు ఓవర్ నైట్‌లో స్టార్స్ అయ్యారు. అదే ఇప్పుడు రిపీట్ కావాలని కోరుకుంటు-న్నా. ఈ సిరీస్‌లో రాజీవ్ గారి పాత్ర.. మొదటి నుంచి లాస్ట్ వరకూ ఉంటుంది. ఆ సిరీస్‌కు ఎంతటి పాపులారిటీ వచ్చిందో ఈ సిరీస్‌కూ వస్తుందని భావిస్తున్నా అని అన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741